సామాజిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 19 పేజీలు: 10+4 వెల: 6.50

అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్స్కీకి 57 % రేటింగ్
'సంగమం' నీరు తాగేందుకు సరైనదే: యుపి సిఎం 5



## మార్చి మొదటి వారంలో
# ప్రత్యేక అసెంబ్లీ

### బిసి రిజర్వేషన్లు.. ఎస్సీ వర్గీకరణపై బిల్లుల ఆమోదం

### మార్చి మూడో వారంలో బడ్జెట్ సమావేశాలు

### విద్య, ఉద్యోగాల్లో కూడా బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించే యోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** బీసీ రిజర్వేషన్లు.. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకోనుంది. వచ్చే (మార్చి)నెల 1 నుంచి 5వ తేదీలోపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే యోచన చేస్తోంది. బీసీ రిజర్వేషన్లు.. ఎస్సీ వర్గీకరణపై చట్ట బద్ధత కల్పిస్తామని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అందు కోసం ఈ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో మూడు వేర్వేరు బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం బిల్లు పెట్టనుంది. అసెంబ్లీ చర్చ, ఆమోదం తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లుచట్ట రూపం దాల్చనుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిల్లు. విద్యా, ఉద్యోగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనుంది. ఈ మేరకుఈ రెండు చట్టాలను అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించనుంది. మొత్తం మూడు బిల్లుల ముసాయిదా రూప కల్పనలో అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు బిల్లులపై త్వరలోనే కేబినెట్ భేటీ ఏర్పాటు చేసి ముసాయిదాకు తుది రూపు ఇవ్వనున్నారు. బీసీ రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణపై తదుపరి రోడ్ మాప్ ఖరారు కానుంది. అసెంబ్లీ ఆమోదం తర్వాత మూడు చట్టాలను కేంద్ర ఆమోదం కోసం ప్రభుత్వం పంపనుంది. ఆ తర్వాత మార్చి 10వ తేదీన ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వెళ్లనుంది. ముఖ్యమంత్రి తన వెంట ప్రతిపక్షాలను కూడా తీసుకెళ్లనున్నారని సమాచారం. ఇలా ఉండగా, మార్చి మూడో వారంలో బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. ఇది లా ఉండగా, బీసీ రిజర్వేషన్లను, ఎస్సీ వర్గీకరణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దానికి చట్టబద్ధత కల్పించి, ఆ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని భావిస్తున్నది. ఇందుకోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి,బిల్లులను ప్రవేశపెట్టి అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఆమోదం పొంది చట్టం తీసుకురానుంది. >>2



## ఢిల్లీ సిఎం
# రేఖాగుప్తా

### బిజెపి ఎల్పీ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

### డి.సిఎంగా పర్వేష్ సింగ్ వర్మ

### అసెంబ్లీ స్పీకర్‌గా విజేంద్ర గుప్తా

### మంత్రులుగా ఆరుగురు ఎంపిక

### నేడు రామ్‌లీలా మైదాన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశరాజధాని కేంద్రపాలితప్రాంత ఢిల్లీ ముఖ్యమంత్రిగా బిజెపి మహిళానేతనే ఎంపికచేసింది. విద్యార్థిదశనుంచే బిజెపి రాజకీయాల్లో కొనసాగిన రేఖాగుప్తాను ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిజెపిశాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత ఢిల్లీమళ్లీ బిజెపి పాలనలోకి వచ్చింది బిజెపి పరంగా రెండోమహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా కాగా ఢిల్లీని పాలించిన మహిళాముఖ్యమంత్రుల్లో నాలుగో మహిళా ముఖ్యమంత్రిగారేఖా గుప్తా నిలిచారు. 15ఏళ్లపాటు కాంగ్రెస్ నాయకురాలు షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత సుష్మస్వరాజ్ బిజెపినుంచి సీఎంగా పాలనచేస్తే ఆతర్వాత అదికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీపార్టీ చివరిరోజుల్లో ముఖ్యమంత్రిగా అతిశిమర్లేనా కొనసాగారు. ఇపుడు నాలుగోమహిళా సీఎంగా రేఖాగుప్తా ఎన్నికయ్యారు. షాలిమార్‌బాగ్‌నుంచి ఎన్నికల్లో గెలిచి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తా ఢిల్లీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా, >>2

## మార్చి 31 దాకా ఎల్ఆర్ఎస్
# 25% రాయితీ

### రిజిస్ట్రేషన్ కాని ప్లాట్‌లు కొన్నవారికి వెసులుబాటు

### నిషేధిత జాబితాలోని భూములకు వర్తించని క్రమబద్ధీకరణ

### డి.సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో



బుధవారం హైదరాబాద్‌లో ఎల్ఆర్ఎస్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, సిఎస్

భాగంగా 25శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోనివారికి, లేఅవుట్లో పెద్దసంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90శాతం ప్లాట్‌లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్‌కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం >>2



### డబ్బున్న దేశానికి 21 మిలియన్ డాలర్లు ఎందుకివ్వాలి?

#### భారత్‌పై ట్రంప్ వ్యాఖ్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృధా వ్యయం కట్టడి కోసం రూపొందించిన డోజ్ విభాగం నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. భారత్‌లోజరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల ఫండ్‌ను ఇటీవల ఈ విభాగంరద్దుచేసింది. ఈ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సమర్థించారు. అమెరికా పన్నుచెల్లింపు దారుల సొమ్ము ఎందుకుఇవ్వాలంటూ ప్రశ్నించారు. ఫ్లోరిడాలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ భారత్‌కు మేం ఎందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలి వారివద్ద చాలా డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలుచేస్తున్న దేశాల్లో అది ఒకటి. వారువిధించే సుంకాలు కూడా చాలా ఎక్కువ. ఆవిషయంలో అమెరికా ఎప్పుడూ భారత్‌ను చేరుకోలేదు. నాకు ఆదేశంపట్ల చాలా గౌరవం ఉంది కానీ వారి >>2


## మళ్లీ 100 శాతం
# 'పవర్'లోకి

### ఉప ఎన్నికలు రావడం ఖాయం

### కాంగ్రెస్‌కు మరోసారి గెలిచే ఛాన్స్‌లేదు

### ఏప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ సిఎం కెసిఆర్



తెలంగాణభవన్‌లో బుధవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్. చిత్రంలో మాజీ మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. మాజీ సిఎం కెసిఆర్ 7 నెలల విరామం తరువాత పార్టీ కార్యాలయానికి బుధవారం వచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొన్నారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25వ ఏట అడుగుపెడుతుంది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు ఆయన గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమని కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుత ఈ ముఖ్యమంత్రిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇంత త్వరగా ఆయనపై వ్యతిరేకత వస్తుందని ఊహించలేదని వ్యాఖ్యానించారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని వెల్లడించారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తామని తెలిపారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు ప్రారంభించాలని, సభ్యత్వ నమోదు తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని, పరిస్థితులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ బీఆర్ఎస్ కాదని, >>2

గుండెపోటుతో బ్యాంకులో మృతి చెందిన న్యాయవాది 2



## పాత వాటాలే..

### కృష్ణా జలాల్లో ఎపికి 66%, తెలంగాణకు 34%

### ఉభయ రాష్ట్రాల అంగీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి19:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనుమతులున్న ప్రాజెక్టుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 2015లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలో జరిపిన కృష్ణా జలాల తాత్కాలిక పంపకాలు కొనసాగుతాయని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)స్పష్టం చేసింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) లేదా అపెక్స్ కౌన్సిల్ ఎలాంటి అనుమతులివ్వనందున ఈ తాత్కాలిక సర్దుబాటులో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాలు గతంలో అంగీకరించిన 66:34 నిష్పత్తిలోనే ప్రస్తుత సంవత్సరంలో సైతం కృష్ణా జలాల కేటాయింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అయితే >>2

# నల్లబడిన 'ఎర్ర బంగారం'!

### దయనీయంగా మారిన మిర్చి రైతుల పరిస్థితి

### ఎగుమతులు స్తంభించడంతో పడిపోయిన ధరలు

### క్వింటా మిరప గ్రామాల్లో పదివేల లోపే..

### దిక్కుతోచని కౌలు రైతులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నచందంగా మిర్చి రైతుల పరిస్థితి మారింది. విదేశాలతో పాటు దేశీయంగానూ ఎగుమతులు నిలిచిపోవడంతో ఆ ప్రభావం మిర్చి ధరలపై పడింది. ఆటుపోట్లు ఎదుర్కొంటూ సాగు చేపట్టిన రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో బహిరంగ మార్కెట్లో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట రానంత వరకు ఊరించిన మద్దతు ధర మిర్చి రాకతో అమాంతం పడిపోయాయి. ప్రస్తుతం ఎర్ర బంగారం ధరలు నేల చూపులు చూస్తుండటంతో రైతన్నలు దిగులు పడుతున్నారు. క్వింటా మిరప ప్రస్తుతం జెండా పాటగా ధర రూ. 14వేలు ఉన్నప్పటికీ గ్రామాల్లో మాత్రం క్వింటాకు రూ.9 నుండి 10 వేలకు మించి కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు. దీంతో పెట్టుబడి కూడా రాని పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి ఈ ఏడాది మరీ అధ్వానంగా మారిందని పేర్కొంటున్నారు. అరుకాలం కష్టించిన పంటకల్లాలకు చేరింది తాలుకాయ నాసిరకంను గ్రేడింగ్ చేసి నాణ్యమైన మిర్చిని సిద్ధం చేసి కల్లాలో పట్టాలు కప్పి వచ్చిన కొద్దిపాటి దిగుబడిని రైతులు అమ్మకానికి సిద్ధం చేశారు. రైతుల చేతికి పంట రాగానే ఒకసారిగా మిర్చి ధర పతనం ప్రారంభమైంది. దీంతో మిర్చిని అమ్మేందుకు రైతులు సాహసించడం లేదు. అలా అని మిర్చిని ఎలానిల్వ ఉంచాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. గతేడాది మిర్చికి డిమాండ్ ఉండడంతో రైతులు ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెంచారు. మంచి ధర వస్తే నాలుగు రూపాయలు మిగులుతాయని ఆశించి పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేశారు. ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని పంటలను సాగు చేస్తే చివరికి నష్టాల ఘాటు మిగులుతోంది. గత ఏడాదితో పోల్చితే క్వింటాకు రూ.5 వేల నుండి రూ.6 వేలు వరకూ తేడా వస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా వరకు రైతులు తమ మిర్చిని అమ్మకుండా శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకున్నారు. దీంతో అన్ని కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి నిల్వలతో నిండుకున్నాయి. తర్వాత అధిక ధరలు రావడంతో పాటు, వ్యవసాయ సీజన్ ప్రారంభ సమయంలో పంటను విక్రయించుకుంటే తిరిగి పెట్టుబడికి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆశించారు. అయితే ప్రస్తుతం ధరలు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగుమతులు తగ్గడంతో పాటు మిర్చి నిల్వలు కూడా అధికంగా ఉండటం ధరలు తగ్గడానికి కారణమంటున్నారు. బంగ్లాదేశ్, చైనా దేశాలకు ఎగుమతులు తగ్గడంతో మార్కెట్లో స్తబ్ధత నెలకొనడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. మొత్తంగా రోజురోజుకు దిగజారుతున్న ధరలతో చిత్తవుతున్న రైతులు, ఎగుమతులు పుంజుకున్న తర్వాత అమ్మితే పెట్టుబడైన మిగులుతుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. దీనికి తగినట్లుగా గత ఐదు నెలల క్రితం సాగుచేసిన మిర్చి మొదటి కోతకు వచ్చాయి. గత ఏడాది జూలై నెలకు ఆగస్టు మొదటి వారంలో సాగుచేసిన మిర్చి >>2

## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ అందాల పోటీలు

### మే 7 నుంచి మొదలు

### పాల్గొననున్న 120 దేశాల సుందరీమణులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి19:** ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూసే ప్రపంచ అందాల పోటీలకు తెలంగాణ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప వేదిక. ఈ అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకున్నారు. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేకు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకుబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తెలుస్తుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. >>2

### రాష్ట్రాలకు రూ.1,554.99 కోట్ల
# విపత్తు సాయం

### తెలంగాణకు రూ. 231.75 కోట్లు

### ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** గత ఏడాది సంభవించిన తుఫాను, వరదలతో నష్టపోయిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటించింది. ఈ వరద సాయం కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్ల రూపాయలను విడుదల చేయనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ బుధవారం నాడు 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి >>2



బుధవారం న్యూఢిల్లీలో సిఇసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జ్ఞానేశ్వర్‌కుమార్

## సిఇసి జ్ఞానేశ్ కుమార్ బాధ్యతల స్వీకారం

### కమిషనర్‌గా విధుల్లో చేరిన వివేక్‌జోషి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా ఎంపికచేసిన జ్ఞానేష్ కుమార్ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు కొత్త కమిషనర్‌గా నియమితులయిన వివేక్‌జోషికూడా ఎన్నికల కమిషనర్‌గా విధుల్లోచేరారు. 2024 మార్చినెలనుంచి ఎన్నికలసంఘంలో కమిషనర్‌గాపనిచేస్తున్న జ్ఞానేష్‌కుమార్‌ను చీఫ్‌కమిషనర్‌గా పదోన్నతి కల్పించారు. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ కూడా జారిచేసారు. ఇప్పటివరకూ పనిచేసిన రాజీవ్‌కుమార్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన మంగళవారమే పదవినుంచి దిగిపోయారు. ఇక రెండో ఎన్నికల సంఘం కమిషనర్‌గా ఉత్తరాఖండ్‌కేడర్‌కు చెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతున్నారు. జోషి హర్యానాకేడర్ మాజీ ఐఎఎస్ అధికారి. ఆయన్ను కమిషనర్‌గా జ్ఞానేశ్వర్‌పనిచేసిన పోస్టులో నియమించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడమే ముందు ప్రధాన లక్ష్యమని, అంతేకాకుండా 18 ఏళ్లనిండిన ప్రతిపౌరుడు కూడా ఓటరుగా నమోదుచేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకుని తమకు నచ్చిననేతలను చట్టసభలకు ఎన్నుకునేవిధంగా అవగాహన పెంచాల్సిన కర్తవ్యం ఎన్నికల సంఘానిదేనని అన్నారు. ఎన్నికలసంఘం నిరంతరం ఓటర్లతో మమేకమై పనిచేస్తుందని ఆయన అన్నారు.

## 100 శాతం 'పవర్'లోకి

>> కేసీఆర్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్, తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని అని వెల్లడించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోందని, ఇక లేవదని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో ఆయన చర్చించారు. ఆవిర్భావ వేడుకలు, సభ్యత్వ నమోదు, భారీ బహిరంగ సభ, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ వివిధ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చేపట్టాల్సిన కార్యాచరణపై ఆ పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బిఆర్ఎస్ అన్నారు. తెలంగాణ సమాజం లోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాలనుండి కోలుకున్న తెలంగాణాను తిరిగి అవే కష్టాలపాలు కాకుండా, గత దోపిడీ వలసవాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలని కేసీఆర్ తెలిపారు.

## మార్చి 31 దాకా ఎల్ఆర్ఎస్25% రాయితీ

>> చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిషేధిత జాబితా లో ఉన్న భూములకు క్రమబద్ధీకరణ వర్తించదని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,554.99 కోట్ల విపత్తు సాయం

>> ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై ప్రకటన చేసింది.

కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వరదలు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు గతంలోనే ఎస్‌డిఆర్ఎఫ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 27 రాష్ట్రాలకు గానూ మొత్తం రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా ఎన్‌డిఆర్ఎఫ్ నుంచి 18 రాష్ట్రాలకు రూ.4,808.30 కోట్లు కేంద్రం అందించింది. రాష్ట్ర విపత్తు నిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ.2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి (విదీలీనీ) నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ.719.72 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇక ఎన్డీఏ మిత్రపక్షాలలో ఏపీ, బిహార్ లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని విమర్శలు చోటు చేసుకున్నాయి.

## హాస్టళ్ల మెనూపై నివేదిక ఇవ్వండి

### -ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను రెండు వారాల్లో నివేదించాలని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలు, పాఠశాలల భవనాల నిర్వహణ, వసతుల పై న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు ధర్మాసనం బుధవారం విచారించింది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను సూచించింది.

రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో వసతులపై నిపుణులతో కమిటీని నియమిస్తామని వెల్లడించింది. తొమ్మిది వేలకు పైగా వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు లేవని, ప్రభుత్వం వసతులు కల్పించడం లేదని తన వాదనలలో చిక్కుడు ప్రభాకర్ తెలిపారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# ఎపి అదనపు నీటి వినియోగంపై జోక్యం చేసుకోండి

### మేడిగడ్డపై నెలాఖరులోపే ఎన్‌డిఎస్‌ఎ నివేదిక ఇవ్వండి

### కేంద్ర జలవనరుల మంత్రి సిఆర్ పాటిల్‌తో ఉత్తమ్ భేటీ



రాజస్థాన్‌లో బుధవారం నీటిపారుదల మంత్రుల సమావేశంలో ఒడిశా మోహన్ చరణ్‌తో సిఎంతో మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణ,ఏపీ రాష్ట్రాల నీటి వివాదాలు పరిష్కరించాలని,కీలకమైన ప్రాజెక్టుకు నిధులు సమకూర్చాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరారు. తెలంగాణకు తగిన నీటి వాటా హక్కును సాధించేందుకు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 (కెడబ్ల్యూడీటీ2) విచారణను వేగవంతం చేయాలని, ఇందులో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు.రాజస్థాన్‌లో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో ఆయన పాల్గొన్నారు.రెండో రోజు సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్,ఆ శాఖా కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీతో భేటి అయ్యారుఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖా ఎదుర్కొంటున్న అంతర్ రాష్ట్ర వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. తెలంగాణా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లన్నింటికీ క్లియరెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు.అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్‌లకు 0 వడ్డీతో 50 సంవత్సరాల వెసులుబాటుతో రుణాలు అందించే అంశాన్ని కేంద్రం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. అంతే గాకుండా మేడిగడ్డపై ఎన్‌డిఎస్‌ఏ నివేదికను నెలాఖరులోగా అందించి తదుపరి చర్యలకు సిఫారసు చేసేందుకు కేంద్రం సన్నద్ధమవుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రబీ సీజన్‌లో అధిక నీటిని అక్రమంగా వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పూర్వ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను కాపాడేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన పేర్కొన్నారు.దీనికి ప్రతిస్పందనగా, కేంద్ర మంత్రి పాటిల్, నీటి పంపిణీ సమానంగా ఉండేలా, అనధికారిక నీటి వాడకాన్ని నిరోధించే చర్యలు తక్షణమే తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి శ్రీశైలం నాగార్జునసాగర్ ఆనకట్టల్లో, అలాగే కృష్ణానదిపై మొత్తం 35 ప్రాంతాల్లో టెలిమెట్రీ వ్యవస్థలను అమలు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని రియల్‌టైమ్‌లో గమనించేందుకు,కేటాయించిన వాటాను పాటించేలా చేయడంలో ఉపయోగపడతాయన్నారు.దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నీటి మానిటరింగ్ మెరుగుపర్చే వ్యవస్థల ప్రాముఖ్యతను అంగీకరించారు. అనుమతులు త్వరగా మంజూరు చేయడం, నిధులు అందుబాటులో ఉండేలా చేయడం అవసరమని పేర్కొంటూ.. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ఐఎస్), సీతారామసాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.పిఆర్ఎల్ఐఎస్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కార్యదర్శి ముఖర్జీ, తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి సున్నా శాతం వడ్డీతో 50 ఏళ్ల రుణ విరామంతో నిధుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌కు కావాల్సిన అనుమతులను ఒక నెలలోగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టుకు నెల రోజుల్లో అనుమతులు క్లియర్ కానున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు

**మూసీ నది పునరుద్ధరణకు కేంద్ర సహాయం కోరిన ఉత్తమ్**

మూసీ నది శుద్ధి, పునరుద్ధరణ, అలాగే గోదావరి మూసీ లింక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## పాత వాటాలే..

>> 66:34 నిష్ప త్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఏమైనా అవసరాలు ఏర్పడి నిర్దిష్ట కేటాయింపులు కోరితే ఆ మేరకు నీటి విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని త్రిసభ్య కమిటీకి సూచించింది. గత నెల 21న జరిగిన కృష్ణా బోర్డు సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయానికి రెండు రాష్ట్రాలు సమ్మతి తెలిపాయి. తాజాగా రెండు రాష్ట్రాలకు పంపిన సమావేశం మినిట్స్‌లో వీటిని బోర్డు పొందుపరిచింది.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నీటి వినియోగాన్ని కచ్చితంగా లెక్కించేందుకు మొత్తం 27 టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా, తొలి విడత కింద 18 స్టేషన్లను ఏర్పాటు చేశారు. రెండో దశ కింద 9 కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. మూడో దశ కింద మరో 11 టెలిమెట్రీ కేంద్రాలను తెలంగాణ ప్రతిపాదించింది. తెలుగుగంగ, గాలేరీ-నగరి, బనకచర్ల హెడ్‌రెగ్యు లేటరీ, క్రాస్ డిస్ట్రిబ్యూటరీ, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి నుంచి నీళ్లను తరలించుకుంటున్నందున అక్కడ ఏర్పాటు చేయాలని కోరగా ఏపీ అంగీకరించలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాల మోహరింపును ఉపసంహరించాలని రెండు రాష్ట్రాలు కోరగా, శాంతియుత పరిస్థితులు నెలకొనే వరకు కొనసాగించాలని బోర్డు నిర్ణయించింది.

## ముడా స్కాంలో కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు లోకాయుక్త క్లీన్‌చిట్

**బెంగళూరు, ఫిబ్రవరి 19:** మైసూరు పట్టణప్రాంత అభివృద్ధి అథారిటీ సంస్థకు సంబంధించి జరిగిన లావాదేవీల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్య ఇతరుల ప్రమేయం ఉందనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని లోకాయుక్తపోలీసులు ప్రకటించారు. సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను కేటాయించడంపైనే ఈ వివాదం పెరిగింది.ముడా పార్వతినుంచి 3.16 ఎకరాల భూమిని కేసరిలో సేకరించి ఒక నివాసిత లే అవుట్‌ను అభివృద్ధిచేసేందుకు నిర్ణయించారని నివేదికలో వెల్లడించారు. లోకాయుక్త పోలీసులు ఇందుకు సంబంధించి తమ తుది నివేదికను కేంద్ర కార్యాలయానికి పంపించారు. ఈ నివేదికను పరిశీలించి బహిరంగపరుస్తారని అంచనా. ముడా స్కీం 50:50 స్కీంలో సిద్ధరామయ్య, ఆయన భార్య ఎలాంటి అవకతవకలు, అవినీతికి పాల్పడలేదని లోకాయుక్త కితాబునిచ్చింది. ఈ నివేదికపై ప్రతిపక్ష నాయకుడు ఆర్ అశోక మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం లోకాయుక్త పోలీసులపై వొత్తిడి తెచ్చి నివేదికను తారుమారుచేసారని, ముఖ్యమంత్రికి సానుకూలంగా నివేదిక రూపొందించేలా ఒత్తిడిచేసారని ఆరోపించారు. బిజెపి సభ్యులు ఈకేసును సిబిఐకి ఇచ్చేంతవరకూ పోరాటం కొనసాగిస్తారని స్పష్టంచేసారు. స్నేహమయి కృష్ణ రాష్ట్రగవర్నర్ తావర్‌చెంద్ గెహ్లోత్‌కు లేఖరాయడంతో సీఎం ప్రాసిక్యూషన్‌కు అనుమతినిచ్చారు. అయితే లోకాయుక్త మాత్రం సీఎం సిద్ధరామయ్య ఇతరులపై ఎలాంటి ఆధారాలుచూపించలేదని నివేదిక ఇచ్చింది. అవినీతి వ్యతిరేక ప్రచార కార్యకర్తలు తమ పిటిషన్లలో ఈభూకేటాయింపుల ప్రక్రియ అవినీతి మయం అయిందని, మైసూరులోని అత్యంత సంపన్నవర్గాలుంటేప్రాంతంలో ఈ భూమిని ఆమెకు కేటాయించారని, దీనివల్ల రాష్ట్రఖజానాకు 45కోట్లు నష్టం వాటిల్లిందని చెప్పారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆయనభార్య పార్వతి, కుమారుడు యతీంద్ర ఇతర సీనియర్ అధికారులపై విచారణచేయాలని ఈ అవినీతి వ్యతిరేక హక్కులకమిటీ ఫిర్యాదులు చేసింది.

## నల్లబడిన 'ఎర్ర బంగారం'!

>> తోటలో ఐదు నెలల వరకు ఎలాంటి చీడపీడలు ఆశించకుండా ఏపుగా పెరిగాయి. మంచి దిగుబడులు వస్తాయని రైతులు ఎంతగానో ఆశపడ్డారు. కానీ వరుస తెగుళ్లు మిరప రైతులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు పెట్టుబడులు విపరీతంగా పెట్టారు. వేసిన దగ్గర నుంచి కోతల వరకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. ఎకరం మిరప సాగు రూ. లక్షకు పైగా ఖర్చు వచ్చింది. దిగుబడులు మాత్రం ఎకరానికి 10క్వింటాళ్ల లోపే వస్తుండటంతో పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

## మార్చి మొదటి వారంలో ప్రత్యేక అసెంబ్లీ

>> సర్కారీ కొలువల భర్తీకి జారీ చేసే నోటిఫికేషన్లలో బీసీ రిజర్వేషన్లు, వర్గీకరణ రిజర్వేషన్ ఫార్ములాను అమలు చేయాలనుకుంటుంది. వర్గీకరణకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు పెట్టాలంటే జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ సమర్పించే నివేదికను విధిగా మంత్రివర్గం ఆమోదించాల్సి ఉంటుంది. కానీ రాష్ట్రంలో ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉన్నందున విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి పరిమితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. కేబినెట్ భేటీ నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరింది. ఇటీవల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సిఎం రేవంత్‌రెడ్డితో జరిగిన సమావేశంలో కొన్ని అభ్యంతరాలను లేవనెత్తడంతో పాటు పలు సూచనలు చేశారు.

వీటిని పరిశీలించి నివేదికలో మార్పులు,చేర్పులు చేసేందుకు వీలుగా ఏకసభ్య కమిషన్ గడువును మార్చి 10వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీలైనంత తొందరగా నివేదిక అందితే దాన్ని తొలుత కేబినెట్ సబ్ కమిటీ పరిశీలించి మంత్రివర్గం సమావేశంలో చర్చించేందుకు వీలుగా సిఫార్సులు చేయనున్నది. కేబినెట్ భేటీకి ఎలక్షన్ కమిషన్ నుంచి అనుమతి రాగానే వర్గీకరణపై చర్చించి అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది.



బుధవారం న్యూఢిల్లీలో బిజెపిఎల్పీ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక అనతరం రేఖాగుప్తాకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు

## ఢిల్లీ సిఎం రేఖాగుప్తా

>> బిజెపి మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. 50 ఏళ్ల రేఖా 1974 హర్యానాలోని జింద్ జిల్లాలోని నంద్‌గఢ్‌గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి భారతీయ స్టేట్‌బ్యాంకులో అధికారి. రేఖ కుటుంబం 1976లోనే ఢిల్లీకి మకాం మార్చింది. అప్పటికి ఆమె వయసు రెండేళ్లుమాత్రమే. రేఖ గుప్తా ప్రాథమికవిద్యనుంచి ఉన్నత విద్య మొత్తం ఢిల్లీలోనే పూర్తిచేసారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్‌సంగ్ విద్యార్థి విబాగం అఖిలభారతీయ విద్యార్థిపరిషత్‌చేరారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్లాయంలో చదువుతున్నపుడు ఆమె దౌలత్‌రామ్ కళాశాలలో కార్యదర్శిగా ఎన్నికల్లో విజయం సాధించారు. 1995-96లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీచేసి అద్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రేఖ న్యాయశాస్త్రంలో ఎల్ఎల్‌బి పూర్తిచేసారు.

చదువు అనంతరం రేఖగుప్తా 2003-04లో బిజెపి యువమోర్చా ఢిల్లీయూనిట్‌లోచేరి కార్యదర్శిపదవినికూడా చేపాట్టారు. 2007లో ఉత్తరపీతంపుర డివిజన్‌నుంచి కౌన్సిలర్ అయ్యారు. 2007-09లో ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌లో మహిళా సంక్షేమం, శిశుఅభివృద్ధిక మిటీకి రెండేళ్లు ఛైర్‌పర్సన్‌గా కొనసాగారు. 2009లో ఢిల్లీ బిజెపి మహిళామెర్చా ప్రధానకార్యదర్శి. 2010లో బిజెపి ఆమెకు జాతీయ కార్యవర్గసభ్యురాలి హోదాను కల్పించింది. రేఖా గుప్తా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని రెండుసార్లు ఓటమి చవిచూసారు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్‌స్థానంనుంచి పోటీచేసారు. ఆప్‌కు చెందిన వందనకుమారిచేతిలో సుమారు 11వేల ఓట్లతేడాతో ఓటమిచవిచూసిన రేఖా రెండోసారి కూడా 3400 ఓట్లతేడాతో ఓటమి పాలయ్యారు. అయితే 2025 అసెంబ్లీ ఎన్నికల్లో అదే వందనకుమారిని 29వేల పైచిలుకు ఓట్లతేడాతో ఓడించి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తాను ఎంపికను చివరినిమిషంవరకూ గోప్యంగానే ఉంచింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన వ్యూహాన్నే ఢిల్లీకి కూడా బిజెపి వర్తింపచేసింది. అలాగే బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళా సీఎం ఎవ్వరూ లేకపోవడంతో ఢిల్లీకి మహిళా సీఎంను నిలబెట్టాలన్న వ్యూహంతోనే రేఖాగుప్తాను ఎంపికచేసారు. దీనికితోడు పార్టీ రాజకీయాల్లో విద్యార్థిదశనుంచి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న గుప్తాను అనూహ్యంగా విజయం వరించింది.మొదటిసారి ఎమ్మెల్యే కావడం ఆపై వెనువెంటనే సీఎం పదవి ఆమెను వరించడంతో పార్టీశ్రేణులు కూడా ఆమెను అభినందిస్తున్నాయి.

**డిప్యూటిసిఎంగా పర్వేశ్‌సింగ్ వర్మ**

కాగా సీఎంగా మహిళా అభ్యర్థిని ఎంపికచేసిన బిజెపి డిప్యూటీసీఎంగా కేజ్రీవాల్‌పై గెలిచినపర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మను ఎంపికచేసారు. అలాగే స్పీకర్‌గా విజయేంద్రగుప్తాను ఎంపికచేసినట్లు బిజెపి హైకమాండ్ వెల్లడించింది. పరిశీలకులుగా మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్, పార్టీ జాతీయ కార్యదర్శిల సమక్షంలోనే జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవడంగా రేఖాగుప్తాను ఎన్నుకున్నారు. ఇక గవర్నర్ వికె సక్సేనాను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతారు. సీఎంతోపాటు సుమారు ఆరుగురు కేబినెట్‌మంత్రులుగా ప్రమాణంచేస్తారని తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు రామ్‌లీలామైదాన్‌లో ప్రముఖులు సమక్షంలో ప్రమాణస్వీకార వేడుకలు జరుగుతాయి. కాగా ప్రమాణస్వీకార సభకు ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఇతర కేంద్రమంత్రులతోపాటు బిజెపి పాలిత రాష్ట్రాల సీఎంలు, ఎన్డీయే పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్‌నాయకులతోపాటు పారిశ్రామికవేత్తలు, బాలివుడ్ నటులు, ఇన్వెస్టర్లు అందరూ హాజరవుతున్నారు. సుమారు 50వేలమందికిపైగా ఈ రామ్‌లీలామైదాన్ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా. ఇందుకు సంబంధించి ఢిల్లీయంత్రాంగం ఇప్పటికే భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లుచేసింది.

## గుండెపోటుతో బ్యాంకులో మృతి చెందిన న్యాయవాది

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మారేడుపల్లిలోని ఇండియన్ బ్యాంకుకు వచ్చిన న్యాయవాది వెంకటరమణ స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మరణించిన ఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తార్నాకకు చెందిన వెంకటరమణ సికింద్రాబాద్ సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాది. బుధవారం కోర్టు చాలన్‌కట్టడానికి మారేడుపల్లిలోని పుష్పగిరి ఆస్పత్రి పక్కనే ఉన్న ఇండియన్ బ్యాంకుకు 12 గంటలకు వచ్చాడు. చాలన్ కట్టడానికి బ్యాం కులో కిటీకికి కట్టి ఉన్న చాలన్ పేపర్ తీస్తున్న సమయంలో ఒక్క సారిగా కింద పడిపో యాడు. తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసకున్న ప్రవేట్ వైద్యులు సిపీఆర్ చేసినా ఫలితం దక్క లేదు. అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరిం చారు. సమాచారం అందుకున్న మారేడుపల్లి పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. మధ్యాహ్నం 2 గంటలకు మృతుడి చిన్నకూతురు బ్యాంకు వచ్చి చూసిబోరున విలపించింది. మృతుడికి బార్య ఇద్దరుకూతుళ్లు. పెద్ద కూతురు యూఎస్ఎలో ఉం టుంది. కొద్ది రోజుల్లో చిన్న కూతురుకు పెండ్లి నిశ్చయమైందని తెలిసింది.

## ఎందుకివ్వాలి?

>> ఓటర్ల సంఖ్యనుపెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉంది అని ట్రంప్ ఎదురుప్రశ్నలువేసారు. ఇతరదేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విదిస్తూప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ నేతృత్వంలోని డోజ్ ఈనెల 16న జాబితాప్రకటించింది. అందులోభారత్‌కు ఉద్దేశించిననిధులను కూడారద్దు చేసినట్లుప్రకటించింది. బంగ్లాదేశ్,నేపాల్‌లకు కేటాయించిన ఫండ్స్ కూడా రద్దుచేసింది. డోజ్ నిర్ణయం మరోవక్క భారత్‌లో రాజకీయ వివాదానికి దారితీసింది.

## అందాల పోటీలు

>> ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయం. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టింది. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఈ సందర్భంగా అధికారిక ప్రకటన చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 20-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి ఉ.9.59
విశాఖ మ.1.29
వర్జ్యం : సా.5.53-7.39
దు.ఉ.10.33-11.20, 2) మ.3.13-4.00
శుభసమయం : ఉ.8.15-8.40
రా.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**వృషభం:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. జీవిత భాగస్వామ్య సాయం అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంతవరకు బయటపడతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు.

**సింహం:** అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కన్య :** రుణాలు తీరి ఊరట చెందుతారు. విలువైన సమాచారం అందుకొంటారు.

**తుల :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానాలు పొందుతారు.

**వృశ్చికం:** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. కొత్త మిత్రుల పరిచయం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు పూర్తి.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి వత్తిడులు ఎక్కువవౌతాయి. ఖర్చులు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు ఎప్ సెట్-2025 నోటిఫికేషన్

**25 నుంచి దరఖాస్తుల స్వీకరణ, ఏప్రిల్ 4వరకు తుది గడువు**

## ఏప్రిల్ 29, 30న అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సులతోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌ఎంట్రన్స్ టెస్ట్ (ఈఏపీ సెట్)-2025 నోటిఫికేషన్‌ను నేడు(గురువారం) జారీ చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఎప్‌సెట్-2025కి సంబంధించిన పూర్తివివరాలు ఎప్‌సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని ఎప్‌సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 25 నుంచి స్వీకరించనున్నారు. ఎప్ సెట్‌ను ఈ ఏడాది కూడా జేఎన్‌టీయూ హైదరాబాద్ నిర్వహించనుంది. ఎప్‌సెట్ కమిటీ మొదటి సమావేశం ఈ నెల 3న జరగగా.. సమావేశంలో ఎప్ సెట్ షెడ్యూల్‌ను నిర్ణయించారు. దరఖాస్తులను ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభిస్తారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ఏడాది ఈఏపీ సెట్ పరీక్షకు ఇంటర్మీడియట్‌లోని 100 శాతం సిలబస్ నుంచి పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలను మే 2 నుంచి 5 వరకు రెండు సెషన్ లలో నిర్వహంచనున్నారు. ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్‌ను కొనసాగిస్తారు.

దొంగతనం ఎందుకుచేశావన్నందుకు

## తండ్రినే సజీవదహానం చేసిన కొడుకు

**ఫరీదాబాద్, ఫిబ్రవరి 19:** దొంగతనం ఎందుకు చేసావని మైనర్ కుమారుడిని తీవ్రంగా మందలించి ప్రశ్నిచడంతో ఆ కుమారుడు ఆగ్రహంతో ఏకంగా కన్న తండ్రి ప్రాణాలే తీసేసాడు. ఇంట్లోని ఒక గదిలో నిద్రిస్తున్న తండ్రికి నిప్పుపెట్టాడు. మంటలకు తాళలేక బాధితుడు బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా అందుకు వీల్లేకుండా ఆ గదికి బయటనుంచి తలుపులు కూడా బిగిం చేసాడా క్రూరుడైన కుమారుడు. దీనితో ఆ గదిలోనే తండ్రి సజీవదహనమయ్యాడు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగిన ఈసంఘటనలో 55యేళ్ల ఆలం అన్సారి కి కుమారుడు 14 యేళ్లకుమారుడు. ఫరీదాబాద్‌లోని ఒక ఇంట్లో వీరిద్దరూ అద్దెకుంటున్నారు. తన చొక్కాజేబులోంచి డబ్బులు తీయడంతో కుమారుడిని అన్సారీ తిట్టాడు. రాత్రి దాటాక 1.30గంటలకు గదిలోంచి అరుపులు వినిపించడంతో స్థానికులు వెళ్లిచూసే సరికే ఆతడు ప్రాణాలు విడిచాడు. స్థానికులు చూస్తుండగానే ఆ కుమారుడు ఇంటిగోడ దూకిపారిపోయాడు. కొద్దిసేపటికే ఆ దుష్టకుమారుడిని పోలీసులు అరెస్టు చేసారు.

## పాకిస్థాన్‌లో ఏడుగురిని కాల్చి చంపిన దుండగుడు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 19:** పాకిస్తాన్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూ చిస్తాన్‌లోని రఖ్నీలో ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహ నంలోకి ప్రవేశించి అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురిని బస్సు నుంచి కిందకు దింపి వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇక, ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్తాన్ తెలిపింది.

## టి.పోలీసు విభాగానికి స్కాచ్ అవార్డులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగానికి ప్రతిష్టాత్మకమైన స్కాచ్ అవార్డులు వరించాయి. పోలీసు విభాగంలో డిజిటలైజింగ్ పటిష్టంగా అమలు చేస్తున్నందుకు, ఈ పెట్టి కేసుల కోసం మొబైల్ యాప్ సవ్యంగా



తెలంగాణ పోలీసు విభాగానికి వచ్చిన స్కాచ్ అవార్డుల సర్టిఫికేట్‌తో డిజిపి జితేందర్, పోలీసు కంప్యూటర్ సైన్స్ విభాగం డిఎస్‌పి రవి చంద్ర తదితరులు

కొనసాగిస్తున్నందుకు, గస్తీ పోలీసు వ్యవస్థను సక్రమంగా కొనసాగిస్తున్నందుకు, సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద పది లక్షలకు పైగా సిసి కెమెరాలను నిర్వహిస్తున్నందుకు ఒక వెండి పతకం, రెండు మెరిట్ సర్టిఫికేట్లు తెలంగాణ పోలీసు విభాగానికి అందాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కార్పొరేట్ సంస్థలు 280కి పైగా ఇందులో పాల్గొనగా తెలంగాణ పోలీసు విభాగానికి మూడింటిలో అవార్డులు వరించాయి. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్కాచ్ సంస్థ ప్రతినిధుల నుంచి పోలీసు కంప్యూటర్ సైన్స్ విభాగం డిఎస్‌పి రవిచంద్ర వీటిని అం దుకున్నారు. కాగా డిజిపి జితేందర్ బుధవారం స్కాచ్ అవార్డులు అందుకున్న టి. పోలీసు విభాగం అధికారులను అభినందించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు కంప్యూటర్ సైన్స్ విభాగం డిఎస్‌పి రవిచంద్ర సహ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట..

# తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు అరెస్టు చేయరాదన్న హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ నేత హరీష్ రావుకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుపై బుధవారం విచారించిన హైకోర్టు స్టే దీనిపై స్టే విధించింది. ఈ కేసులో తదుపరి ఉత్తర్వులు ఇ చ్చేవరకు హరీష్ రావును అరెస్టు చేయరాదని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై గత బుధవారం విచారణ జరగడం తెలిసిందే. వారం రోజుల తరువాత బుధవారం మళ్లీ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అటు హరీష్ రావు తరపు న్యాయవాదులు ఇటు పోలీసుల తరపు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. తనపై నమోదైన కేసును కొట్టి వేయాలని హరీష్ రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఇదే స మయంలో హరీష్ రావును అరెస్టు చేయాలని ఆయనపై ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ కోరారు. ఈ కేసులో ఎ1గా హరీష్ రావు ఎ2గా టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రా ధాకిషన్ రావు నిందితులుగా వున్నారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు కూడా ఈ కేసును కొట్టి వేయాలని, తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణ చేసిన హైకోర్టు హరీష్ రావుతో పాటు స్టే ఇచ్చింది. ఈ కేసులో పంజాగుట్ట పోలీసులు హరీష్ రావు పిఎ వంశీకృష్ణతో పాటు సంతోష్ కుమార్, పరశురాములు అనే ముగ్గురిని అరెస్టు చేయడం విదితమే. కాగా ఈ కేసు తదుపరి విచారణ మార్చి మూడవ తేదీకి వాయిదా పడింది.

# సైబర్ నేరాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## జయేష్ రంజన్ వెల్లడి

### ముగిసిన షీల్డ్ 2025 సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణకు సంబంధించి చేబట్టాల్సిన చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ సెక్యూరిటీ సొసైటీ కౌన్సిల్, సైబరాబాద్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాగుతున్న షీల్డ్ 2025 సదస్సు బుధవారం సాయంత్రం ముగిసింది. మాదాపూర్‌లోని హెచ్ ఐసిసిలో జరిగిన ముగింపు వేడుకల్లో ఐటి విభాగం ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబ ర్ నేరాలు నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను హడలెత్తిస్తున్నాయని అన్నారు. ఈ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబడుతున్న చర్యలు అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ విభాగం కృషి వల్ల దేశ, విదేశాలకు చెందిన ఎందరో నేరగాళ్లు పట్టుబడ్డారని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వేలాది మంది బాధితులకు ఊరట కలిగించిన ఘనత కూడా తెలం గాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు దక్కుతుందని ఆయన తెలిపారు. మారుతున్న కాలంలో సైబర్ సెక్యూరిటీ అనేది చాలా ముఖ్యమైన అంశంగా మారిందని జయేష్ రంజన్ తెలిపారు. సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసు విభాగంతో పాటు కేంద్ర హోం శాఖ సహా పలు రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. డి జిపి జితేందర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల భరతం పట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముఖ్య భూమిక వహించడం ఆనందకరంగా వుందని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కీలకంగా వ్యవహరించిందని ఆయన తెలిపారు. అయితే సైబర్ నేరాల నివారణకు మరింత కలిసికట్టుగా కృ షి చేయాల్సిన అవసరం వుందని డిజిపి తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన షీల్డ్ సదస్సు లో వెయ్యి మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారని. వీరంతా సైబర్ నేరాల నివారణపై సూచనలు, సలహాలు ఇచ్చా రని ఆమె తెలిపారు. పలు సంస్థలతో ఒప్పందా లు జరిగాయని ఆమె అన్నారు.

కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో గల సైబర్ నేరాల నివారణ విభాగం 14సి సిఈఓగా వున్న తెలంగాణ కేడర్ ఐజి రాజేష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల రూపురేఖలు అనూహ్యంగా మారాయని అన్నారు. ఈ విషయంలో కలిసికట్టుగా వుంటేనే మెరుగైన ఫలితాలు సాధించే వీలుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణలో తన విభాగం చేస్తున్న కృషిని, సాధించిన ఫలితాలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఐఐటి నిపుణులతో పాటు నల్సార్ వర్శిటీ ప్రొఫెసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రీమియర్ లీగ్‌కు సన్‌రైజర్స్ సహకారం

హెచ్‌సిఏ ప్రతినిధులకు ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హామీ

ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహణపై సమన్వయ సమావేశం

టిక్కెట్లు పారదర్శకంగా విక్రయించాలన్న హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు



ఎస్ఆర్‌హెచ్ సిఈవో షణ్ముగం,డైరెక్టర్ కిరణ్‌లతో హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) నిర్వహించేందుకు సహకారం అందించాలని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టు యాజమాన్యాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)కి అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు కోరారు. బుధవారం ఉప్పల్ స్టేడియంలో ఎస్ ఆర్‌హెచ్ జట్టు సీఈఓ షణ్ముగం, డైరెక్టర్ కిరణ్, జీఎం శ్రీనాథ్ తదితరులతో జరిగిన సమన్వయ సమావేశంలో జగన్‌మోహన్ రావు తోపాటు ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, సంయుక్త కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎస్ఆర్‌హెచ్‌కు జగన్‌మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. అలానే ఐపీఎల్ రద్దీను దృష్టిలో పెట్టుకుని ఉప్పల్‌లో మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఎస్ఆర్‌హెచ్ నుంచి సహకారం కావాలని కోరారు. దీంతో టీపీఎల్ నిర్వహణ, రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వైపు నుంచి సంపూర్ణ సహకారమందిస్తామని ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఉప్పల్‌లో మల్టీలెవల్ పార్కింగ్ నిర్మాణంపై అంచనాలు రూపొందిస్తే వచ్చే ఏడాది పనులు ప్రారంభించేందుకు తమ వంతు సహాయం అందిస్తామని ఎస్ఆర్‌హెచ్ బృందం తెలిపింది. ఇక, ఐపీఎల్ టిక్కెట్ల విక్రయంపూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో తినుబండారాలను, శీతల పానియాలను సాధారణ రేట్లకే అమ్మాలని ఎస్ఆర్‌హెచ్ బృందంకు జగన్‌మోహన్ రావు సూచించారు. వచ్చే నెల 2వ తేదీన హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు -ఎస్ఆర్‌హెచ్ బృందం సంయుక్తంగా ఐపీఎల్ ఏర్పాట్లపై స్టేడియం మొత్తాన్ని పరిశీలించనున్నామని తెలిపారు.

# వీలైనంత త్వరగా అమలు లోకి భూభారతి

భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి,19 ప్రభాత వార్త :** వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎంసీహెచ్ఆర్‌డిలో కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో రెండవ రోజునై బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూమి మనిషి జీవనాధారం. అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి, జీవితానికే పునాది అని అన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు వున్నా, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదని, గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమైనట్లు తెలిపారు. రైతులు తమ భూములను కోల్పోవాల్సి రావడమే కాకుండా తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు. దీనికి పరిష్కార మార్గం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించినట్లు చెప్పారు. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం , ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు.౹ రైతుకు, భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఏ పీడీ , సిఎం ఆర్వో మకరంద్. సిసిఎల్ఏ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రయాణించే వారికి ప్రత్యేక రాయితీ

## టిజిఎస్ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడమార్గంలో ప్రయాణించే వారి కోసం టీజీఆర్‌టీసీ ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఇదే విషయాన్ని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఎక్స్‌వేదికగా వెల్లడించారు. లహరి -నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం, రాజధాని ఏసీ బస్సుల్లో 8శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలన్నారు. టీజీఎస్ఆర్‌టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌కోసం సంస్థ అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆర్‌టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులపై నిర్ణయంతీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు హైదరాబాద్- విజయవాడమార్గంలో ప్రయాణించేవారి కోసంప్రత్యేకంగా రాయితీని ప్రకటించింది.

## రాగల మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడా జల్లులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణ రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సాధారణం కన్నా రెండు నుంచి 5 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఒకటి రెండు డిగ్రీలు మాత్రమే అధికంగా నమోదవుతున్నట్లుగా చెప్పారు. గాలిలో అనిశ్చితి కారణంగా రాగల 2,3 రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో నమోదవ్వడంతో పాటు అక్కడక్కడ చిరు జల్లులు పడే అవకాశం ఉందని తెలిపారు. గత పది రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు సాధారణం నుంచి 2 నుంచి 5 డిగ్రీలు నమోదవుతున్నాయని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్‌తో పాటు ఇతర పరిస్థితుల వల్ల గత 20 ఏళ్ల నుంచి ఏటికేడు ఉష్ణోగ్రతలో స్వల్పంగా పెరుగుదల కనిపిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరాసరి ఉష్ణోగ్రత 37 డిగ్రీలుగా ఉందని తెలిపారు. గాలి దిశల్లో మార్పులు రావడం వల్ల తేమ కూడా ప్రవేశించి ఉక్కపోతకు కారణమవుతుందని వివరించారు. గత వేసవి కంటే ఈ ఏడు కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని ఆయన తెలిపారు. గత రెండు రోజులుగా రాష్టంలో ఉష్ణోగ్రతల ప్రభావం తగ్గిందని వాతావరణ అధికారి వివరించారు. ఉదయం నుంచి 4 గంటల సమయంలో 15 డిగ్రీల నుంచి 16 డిగ్రీల ఉష్ణోగ్రత పెరగడం వల్ల కొంచెం ఉక్కపోత ఉన్నట్లుగా అనిపిస్తుందని, గాలిలో అనిశ్చితి కారణంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు మధ్యాహ్నం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు.

## గిరిజన జనాభాలో కొత్తగూడెం అగ్రస్థానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 33 జిల్లాలలో షెడ్యూల్ ట్రైబ్ (గిరిజనులు) జనాభాను చూస్తే అత్యధికంగా కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజన జనాభా ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలో వెల్లడైంది. అలాగే 3 లక్షల మందితో మహబూబాబాద్ రెండో స్థానంలోను, 2.25 లక్షలతో ఆదిలాబాద్ మూడో స్థానంలో ఉన్నాయి. ఇక రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో 2.10 లక్షల మంది గిరిజనులు, ఖమ్మంలో 2 లక్షల మందితో అధిక జనాభాను కలిగి ఉన్న జిల్లాగా నమోదైంది. అదేవిధంగా రాష్ట్రంలో లక్ష నుంచి లక్షన్నర మధ్య రంగారెడ్డి, సూర్యాపేట, కొమరం భీమ్, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలు, 50 నుండి లక్ష జనాభా మధ్యన కలిగిన షెడ్యూల్ ట్రైబ్స్ జిల్లాలు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ మంచిర్యాల, నిర్మల్, ములుగు ఉన్నాయి. వీటితో పాటు, హైదరాబాద్‌లో 50,000, భువనగిరిలో 44,000, వనపర్తిలో 46,000 ఎస్టీల జనాభా ఉంది. 20 నుండి 40 వేల మధ్యన గిరిజన జనాభా గలిగిన జిల్లాలు జనగాం, హనుమకొండ, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, నారాయణపేట, జోగులంబ గద్వాల్, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల తక్కువ జనాభాతో కలిగి ఉన్న జిల్లాలుగా ఉన్నాయి.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 423 OF 2024**

BETWEEN:
**M/S. YES BANK LTD.,**
2nd Floor, H.No.1-8-387, Agravanshi Plaza, HUDA Lane, S.P.Road, Secunderabad-500003.
Rep: By its Authorized Signatory
**Mr.D.Shyam Kumar Reddy, S/o. Mr. Mohan Reddy,** Aged: 40 years, Occ: Assistant Vice President, M/s. YES Bank Ltd., R/o. Hyderabad. ... **APPLICANT**
Vs
1. **Mrs. Kandukuri Sudha Rani, D/o. Mr. K. S. Murthy,** P.No.1-115/A-302, Fortune Towers, Near IOL, Madhapur, Hyderabad-500081.
2. **M/s. Varsity Instruments Private Limited,** Represented by its Whole time Director, Mrs. Kandukuri Sudha Rani, H.No. 25 D, Nicholson Road, Tarbund, Hyderabad-500003. ....**DEFENDANTS**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mrs. Kandukuri Sudha Rani, D/o. Mr. K. S. Murthy,** P.No.1-115/A-302, Fortune Towers, Near IOL, Madhapur, Hyderabad-500081.
2. **M/s. Varsity Instruments Private Limited,** Represented by its Whole time Director, Mrs. Kandukuri Sudha Rani, H.No. 25 D, Nicholson Road, Tarbund, Hyderabad-500003. ....**DEFENDANTS**

Please take the summons in the above **O.A.No. 423 of 2024** filed by the Applicant for Recovery of money of **Rs.29,74,977.32/-** (Rupees Twenty Nine Lakhs Seventy Four Thousand Nine Hundred Seventy Seven And Thirty Two Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Newspaper Publication in **"VAARTHA"** Telugu Newspaper edition daily newspaper and posted the matter to **28/03/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; **i)** To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; **ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; **iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; **iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; **v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **28/03/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **17th of February, 2025.**

**(By order of the Court)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal - II , Hyderabad.**



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**I.A. NO.3387 OF 2024**
**IN**
**O.A. No. 487 OF 2024**

BETWEEN:
**M/S. YES BANK LTD.,**
2nd Floor, H.No.1-8-387, Agravanshi Plaza, HUDA Lane, S.P.Road, Secunderabad-500003.
Rep: By its Authorized Signatory
**Mr.D.Shyam Kumar Reddy, S/o. Mr. Mohan Reddy,** Aged: 40 years, Occ: Assistant Vice President, M/s. YES Bank Ltd., R/o. Hyderabad. ... **APPLICANT**
Vs
1. **Mr. Gaddam Ashrith Reddy, S/o. Mr. Gaddam Shailender Reddy,** Flat No.508, Block D, Shweta Shubham, Jai Bheri Colony, Near K V R Gardens, Kompally, Medchal Malkajgiri, Hyderabad-500014.
2. **Mrs. Shailaja Reddy Gaddam, W/o.Mr. Gaddam Shailender Reddy,** Flat No.508, Block D, Shweta Shubham, Jai Bheri Colony, Near K V R Gardens, Kompally, Medchal Malkajgiri, Hyderabad-500014. ....**DEFENDANTS**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mr. Gaddam Ashrith Reddy, S/o. Mr. Gaddam Shailender Reddy,** Flat No.508, Block D, Shweta Shubham, Jai Bheri Colony, Near K V R Gardens, Kompally, Medchal Malkajgiri, Hyderabad-500014.
2. **Mrs. Shailaja Reddy Gaddam, W/o.Mr. Gaddam Shailender Reddy,** Flat No.508, Block D, Shweta Shubham, Jai Bheri Colony, Near K V R Gardens, Kompally, Medchal Malkajgiri, Hyderabad-500014. ....**DEFENDANTS**

Please take the summons in the abovein **I.A. No. 3387 of 2024 O.A.No.487 of 2024** filed by the Applicant for Recovery of money of **Rs. 33,00,277.05/-** (Rupees Thirty Three Lakhs Two Hundred Seventy Seven And Five Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Newspaper Publication in **"VAARTHA"** Newspaper edition daily newspaper and posted the matter to **25/03/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; **i)** To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; **ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; **iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; **iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; **v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **25/03/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **29th of January, 2025.**

**(By order of the Court)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal - II , Hyderabad.**


# తెలంగాణలో మళ్లీ రోహింగ్యాల పట్టివేత

జడ్చర్లలో ముగ్గురి అరెస్టు.. త్రిపుర మీదుగా భారత్‌లోకి పెద్ద సంఖ్యలో మయన్మార్ వాసులు వచ్చినట్లు అనుమానాలు

బంగ్లాదేశ్‌కు చెందిన వారు నేటికీ పలు నగరాలలో తిష్ట

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి రోహింగ్యాల అరెస్టు కలకలం రేపుతోంది. ఇప్పటి వరకు గ్రేటర్ హైదరాబాద్ వరకే పరిమి తమైన వీరి అరెస్టులు ఇప్పుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ వరకు వెళ్లడం సంచలనం రేపింది. అక్కడ అక్రమంగా వుంటున్న ముగ్గురిని పోలీసులు పట్టుకోగా మరో మహిళ పారి పోయింది. మియన్మార్ నుంచి అక్రమంగా భారత్‌కు వస్తున్న రోహిం గ్యాలను నిరోధించేందుకు ఓవైపు కేంద్రం చర్యలు తీసుకుంటున్నా వీరి వలస పలు రాష్ట్రా లను ఇబ్బందులకు గురిచేస్తూనే వుంది. హైదరాబాద్ సహా దేశంలోని నాలుగు ప్రాంతాలలో రోహింగ్యాలకు శరణార్థి శిబిరాలు వున్నప్పటికీ అక్కడి నుంచి కొందరు త ప్పించుకుంటూ ఇతర ప్రాంతాలకు వెళుతుండగా ఇదే సమయంలో మరికొందరు నేరుగా వీరితో కలుస్తూ మారుపేర్లతో భారతీయులుగా చలామణి అవుతున్నారు. తెలంగాణలో రోహింగ్యాల వలస మరోసారి చర్చకు దారితీసింది. అంతర్యుద్ధంతో రగులుతున్న మియన్మార్ (పూర్వపు బర్మా)లో మైనారిటీలుగా వున్న వారే రోహిం గ్యాలు. అక్కడ వీరిపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో పొరుగునే వున్న బంగ్లాదేశ్, భారత్ సహా పలు దేశాలకు శరణార్థులుగా వెళుతున్నారు. వీరి కోసం భారత్‌లో హైదరాబాద్, జమ్మూ, ఢిల్లీతో పాటు హరియాణాలోని నూహ్‌లో శరణార్థి శిబిరాలు వున్నాయి. భారత్‌లో రోహింగ్యా శరణార్థులు 40 వేల మందికి పైగా వుండగా అ క్రమంగా మరో పది వేల మందికి పైగా వున్నట్లు అంచనా. హైదరాబాద్‌లో 15 వేల మందికి పైగా రోహిం గ్యాలు చాంద్రాయణగుట్ట వద్ద గల శరణార్థి శిబిరంలో వున్నారు. రోహింగ్యాలు శరణార్థులుగా వుండడం ఎలా వున్నా వీరిలో అనేక మంది తప్పుడు పత్రాలతో భారతీయులుగా చలామణి అవుతుండడం, ఇందులో కొందరు నే రగాళ్లుగా మారడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. శరణార్థి శిబిరంలో వున్న పలువురు చాలా సందర్భాలలో నేరాలు చేస్తూ ఆయా ప్రాంతాల పోలీసులకు దొరికి పోవడం కలకలం రేపింది. ఆరేళ్ల క్రితం శరణార్థి శిబిరంలో వుంటున్న 20 మంది అక్రమంగా రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు కలిగి, వీటి సహాయంతో భార తీయులుగా పాస్‌పోర్టులు అందుకుని, దీని ద్వారా విదేశాలకు ఉడాయించడం సంచలనం రేపింది. వీరికి పాతబస్తీకి చెందిన కొందరు నేరగాళ్లు సహకరించారు. దీంతో వీరందరిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత రోహింగ్యా శరణార్థి శిబిరంపై నిఘా పెంచినా ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తూనే వున్నాయి. ఇక తాజా విషయానికి వస్తే జడ్చర్లలో ముగ్గురు రో హింగ్యాలు పోలీసులకు దొరికిపోయారు. వీరంతా చట్టబద్ధంగా భారత్‌కు వచ్చిన శరణార్థులు కారు. త్రిపుర సరిహద్దుల మీదుగా భారత్‌లో ప్రవేశించి అక్కడి నుంచి రై లు మార్గంలో హైదరాబాద్‌కు వచ్చి అనంతరం జడ్చర్లలో ఒక ఫాం హౌస్‌లో పనికి కుదిరారు. వీరితో పాటు పలువురు ఇలా భారత్‌కు వచ్చినట్లు తేలింది. వీరిలో కొం దరు అక్రమ వలసదా రులకు ఏజెంట్లుగా వ్యవహరించడం కొసమెరుపు. మొదట అక్రమంగా భారత్‌కు వచ్చిన ఇద్దరు ఆ తరువాత ఏజెంట్లుగా మారి మరికొందరిని త్రిపురా, బంగ్లాదేశ్ సరిహద్దుల గుండా భారత్‌లోకి తీసుకువచ్చి పలు నగరాలకు పంపుతున్నారని పోలీసుల విచారణలో తేలింది. జడ్చర్లలో మొదటిసారి రోహింగ్యాలు పోలీసులకు పట్టుబడ్డారు. పారిపోయిన మహిళ కోసం గాలిస్తుండగా మరికొందరు ఈ ముఠాలో వుండివుండవచ్చని అనుమానిస్తున్నారు. పట్టుబడ్డ వారిని కస్టడీలోకి తీ సుకుని విచారించాలని పోలీసులు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమ వలసదారులు పలు నగరాలలో తిష్ట

రోహింగ్యాల విషయం అలావుంచితే బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమ వలసదారులు పెద్ద సంఖ్యలో భారత్‌లోని పలు నగరాలలో తిష్ట వేయడం గమనార్హం. పాకిస్తాన్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ నుంచి ఇండియాలోకి అక్రమంగా ప్రవేశించడం పెద్ద కష్టమైన పని కాకపోవడంతో ఇలా వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగి పోతోంది. ఇటీవ ల బంగ్లాదేశ్‌లో హింసాత్మకంగా మారిన పరిస్థితులు వీటిని మరింత పెంచాయి. హైదరాబాద్‌లో బంగ్లాదేశీయులు అనేక మంది పలుమార్లు పట్టుబడ్డారు. ఆరేళ్ల క్రితం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న పలు రైళ్లలో వందల సంఖ్యలో బంగ్లాదేశ్‌కు చెందిన వారు అక్రమంగా వస్తూ సికింద్రాబాద్ సహా పలు రైల్వే స్టేషన్‌లలో దొరి కిపోవడం సంచలనం రేపింది. దీని తరువాత బంగ్లాదేశ్ సరిహద్దులపై నిఘా పెంచారు. అయినప్పటికీ బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి అక్రమంగా వస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే వుండడం గమనార్హం.


హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం. 15141/Plg.I(1)/2024, తేది: 05.02.2025)

G.O.Ms.No.33 MA&UD, విభాగం, తేది:24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే అనుమతిపొంది ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031లోని భూమి వినియోగం సూచించిన దానికి క్రింద పేర్కొన్న ముసాయిదా మార్పుచేయడానికి HMDA చట్టం 2008 (2008 యొక్క నం.8 చట్టం) యొక్క సెక్షన్ 15 యొక్క ఉప-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ప్రతిపాదించడమైనది. G.O.Ms.No.33 MA&UD, తేది:24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే అనుమతింపబడి ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం లాజిస్టిక్ హబ్‌గా ఏదైతే ప్రస్తుతం ప్రత్యేక ప్రయోజనం కోసం నిర్దేశించబడిందో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘటకేసర్ మండలం, కొర్రెముల్ గ్రామం యొక్క సర్వే నం. 278/P లోని ఇస్తలం 9322.01 చ.మీటర్ల విస్తీర్ణ స్థలం ఇప్పుడు మల్టీపుల్ వినియోగ జోన్‌గా అధీకృతంగా నిర్దేశించబడి ప్రతిపాదించబడింది. పై దాని వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంచడమైనది. సదరు ప్రతిపాదనలకు ఏవ్యక్తి లేదా సంస్థ నుండైనా అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. వారి అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా ఈ ప్రకటన ప్రచురణ యొక్క తేదీ నుండి పదిహేను (15) రోజులలోపుగా HMDA మెట్రోపాలిటన్ కమిషనర్‌కు గానీ లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్, MA&UD డిపార్ట్‌మెంట్, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వార్కిగానీ దాఖలు చేయవచ్చును.

సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, డైరెక్టర్ ప్లానింగ్-II, HMDA.

DIPR.NO. 10417-PP/CL/ADVT/1/2024-25 తేది: 19.02.2025


# బీహార్ కేంద్రంగా నకిలీనోట్ల చలామణి..హైదరాబాద్ సహా ఆరుచోట్ల ఎన్ఐఏ సోదాలు


**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బిహార్ కేంద్రంగా చలామణి అవుతున్న నకిలీ నోట్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం బిహార్‌లోని భోజ్‌పూర్, భగల్‌పూర్ జిల్లాలలోని ఐదు ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లో సోదాలు చేబట్టింది. గత సెప్టెంబర్ నెలలో ఒక ఉపాధ్యాయుడి ఇంట్లో నకిలీ నోట్ల క ట్టలు వెలుగు చూడడం సంచలనం రేపింది. ఈ కేసులో పలువురు అరెస్టవగా దీనికి సంబంధించి తాజాగా వెలుగు చూసిన సమాచారం మేరకు తాజాగా ఎన్ఐఏ సో దాలు చేట్టింది. సోదాల సందర్భంగా పలువురిని అదుపులోకి తీసుకుని విచారించిన ఎన్ఐఏ అధికారులు, వారి నుంచి కీలక పత్రాలను జప్తు చేశారు. బిహార్‌లో ఈ ఘటన సంచలనం రేపింది. బిహార్‌లో వెలుగు చూసిన ఈ ఘటనకు హైదరాబాద్‌లో లింకులున్నట్లు లభించిన ఆధారాల మేరకు ఎన్ఐఏ అధికారులు ఇక్కడా సోదాలు నిర్వహించారని తెలిసింది.

> కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి, పాత్ర గట్టిదా, వట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే, మనుష్యులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.
>
> న-డెమోస్త నీస్

# మహమ్మారికి ముకుతాడు

రాచపుండుకు చావే అంతిమ పరిష్కారంగాఉన్న రోజుల్నుంచి, ఆధునిక యుగంలో ఎన్నో పరిశోధనలతో జీవన కాలాన్ని పెంచేందుకు వీలుగా కొన్ని ప్రాణాధార ఔషధాలు తయారు చేసే స్థాయికి మన ఔషధరంగం విజయాలు సాధించడం సంతోషదాయకమే. ఆనాటి రాజుల కాలంలో రాజుకు రాచపుండు ఏర్పడితే ఎన్ని ఆయుర్వేద గ్రంథాలు తరచి చూసినా చికిత్సలు లభించేవి కాదని చరిత్ర చెబుతోంది. ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను నయంచేయగలుగుతుందని చెప్పుకునే రసవైద్య చింతామణిలో కూడా క్యాన్సర్‌కు ఎలాంటివైద్య పరిష్కారాలూ లభించలేదు. భారతదేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆయేటికాయేడు పెరుగుతూనే ఉంది. జాతీయ వైద్య పరిశోధన మండలి 2020లో చేపట్టిన అంచనాల మేరకు 2020 నాటికి దేశంలో 13.9 లక్షల మంది క్యాన్సర్ రోగగ్రస్థులుండగా, 2025 నాటికి 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. తాజా అధ్యయనాలు చూస్తే 2022నాటికే దేశంలో 19 నుండి 20 మిలియన్ల మధ్య ఉంటుందని లెక్కలువేశారు. రోగతీవ్రత, ముందస్తు రోగనిర్ధారణ, నివారణ, నిరోధకత వంటి విషయాలను క్రోడీకరించుకుంటే క్యాన్సర్ మరణాల సంఖ్యలో తేడా లేకున్నా నిరోధకతకూ టీకాలు రావడం మంచి పరిణామం. క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని పెంచడానికి ఇప్పుడొస్తున్న అధునాతన ఔషధ పరిశోధనలు ఉపయోగపడ్తున్నాయనేది తేటతెల్లమే. క్యాన్సర్ మరణాల రేటు 2022లో 8.08లక్షలుగా నమోదైంది. 'క్యాన్సర్ నివారణకన్నా నిరోధమే మేలు' అనే భావనతో ప్రభుత్వాలు వాటికితగిన ఔషధాన్ని రోగికి అందించే ప్రయత్నంలో కృతకృత్యులైనారు. సాధారణంగా క్యాన్సర్ చికిత్సకు వికిరణ, కీమోథెరపి, సర్జరీ వంటి సాంకేతిక ప్రక్రియలను పాటిస్తున్నారు.శరీరంలో ఎలాంటి మార్పులున్నా వెంటనే గమనించి వివిధ చికిత్సా పద్ధతులలో వైద్యానికి వెళ్తే కాస్తంత ఊరట లభిస్తుంది. ఇదెంతో వ్యయంతో కూడిన పని. సామాన్య మానవుడికి ఇలాంటి వైద్యం అందుబాటులో ఉండదు. వైద్యం ఎంతో ఖరీదైనది. వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించదు. అందుకే దీర్ఘకాలిక నయం కానిరుగ్మతగా పేరొందిన క్యాన్సర్‌కు ప్రాచీన కాలంలో 'రాచపుండు'గా చెప్పుకునేవారు. అయితే ఈ ప్రణాలను నియంత్రించలేకపోయినా సిద్ధవైద్యం మాత్రం మరికొంత ఆధునికత పొందిన వైద్యవిధాన ప్రక్రియలు క్యాన్సర్ రుగ్మతను నిరోధించగలమనే నమ్మకం ఈ మధ్య బాగా ప్రచారం పెరిగింది. దాంతో పునర్జన్మ వస్తుందని ఇప్పటికీ జనం నమ్ముతున్నారు. సిద్ధవైద్యంలో ఔషధ వృక్షాల రసాలు,కొన్నిఖనిజ తైలాలు వాడతారు. కనుక శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.శరీరంలో పేరుకుపోయిన విషాలను నియంత్రిస్తాయి. ఇవన్నీ జాగ్రత్తగా వాడాల్సి వస్తుంది. ప్రస్తుత పరిశోధనలు, కొవిడ్‌కు వాక్సిన్ విజయవంతంగా కనిపెట్టడంలో భారతదేశం ఫార్మా పరిశోధనల్లో బాగా ముందడుగు వేసింది. అప్పట్నించి ప్రధాని నరేంద్ర మోడీకూడా అన్నిరుగ్మతలకు మనమే స్వదేశీ వాక్సిన్ ఉత్పత్తి చేయాలని ఆ రంగాన్ని బాగా ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే రష్యా దేశం క్యాన్సర్‌కు టీకా కనిపెట్టినట్లు ప్రకటించుకుంది.ఎంతో సంతోషకర విషయం. కాగా తాజాగా ఇప్పుడు భారత్ కూడా ఆరునెలలో క్యాన్సర్ టీకాను అందుబాటులోకి తెస్తున్నామని శుభవార్త చెప్పింది. ఈ టీకాపై పరిశోధనలు పూర్తయి, ట్రయల్స్‌లో ఉన్నామని త్వరలో విడుదల చేసే యోచనను బయటపెట్టారు. 30 యేళ్లపైబడిన మహిళలకు ఆస్పత్రుల్లో స్క్రీనింగ్ జరిపి వైద్య చికిత్సలు ఉచితంగానిర్వహిస్తున్నట్లు చెప్తూనే పదహారేళ్లలోపు బాలికలకు టీకా తెస్తున్నామని చెప్పారు. రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి ఈవ్యాక్సిన్ అదుపులో ఉంచి దరిచేయనీయకుండా చేస్తుందని కేంద్ర,వైద్య ఆరోగ్యశాఖా సహాయమంత్రి ప్రతాపరావ్ జాదవ్ వెల్లడించారు. ఇప్పుడుమహిళలను బాధించే అన్నిరకాల క్యాన్సర్లకూ ఉపశమనం కనుచూపుమేరలోనే ఉంది. యేటా కోటిమంది మరణాలు క్యాన్సర్ మహమ్మారి వల్లనేనని అధికారిక లెక్కలు చెపుతున్నాయి. రష్యా వ్యాక్సిన్‌కు క్లినికల్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. క్యాన్సర్ రోగనిరోధానికి విడుదల చేయడమొక్కటే మిగిలిఉంది. వారివ్యాక్సిన్ పేరు ఎండాఆర్ఎన్ఏ. వ్యాక్సిన్‌లు ఏవైనా రోగకారక క్రిమిని మట్టుబెడతాయి. దాంతో రోగ నిరోధకశక్తిమీద దాడిచేసే కారకాలు మాయమైపోతాయి. శరీరంలో తయారైన యాంటీబాడీలు రోగ నిరోధకశక్తిని పెంపొందిస్తాయి. అయితే కరోనా వ్యాప్తి సమయంలో సరికొత్త విధానంలో వ్యాక్సిన్ తయారు చేస్తున్నారు. ఇలాంటి వ్యాక్సిన్‌లన్నీ శరీరానికి రోగనిరోధకతను పెంచేవే. నిన్నమొన్నటి కోవిడ్ సమయాలో విజయవంతమైన వ్యాక్సిన్‌తో మానవాళిని కాపాడిన రష్యా,భారత్‌దేశాలు మాత్రమే. వారే ఇప్పుడూ క్యాన్సర్ రోగానికి వ్యాక్సిన్‌లు కొనుగొనడం అభినందించదగినది. రష్యా, భారత్‌లు వ్యాధి నిరోధక టీకాల కోసం పరిశోధనలు చేసి జనంలో ఊరట కలుగచేస్తున్నప్పటికీ ఇతరదేశాలు కూడా మరికొన్ని పరిశోధనలు చేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌దేశాలు కూడా పరిశోధనలుచేస్తున్నాయి. కాగా కొన్ని దేశాలు మానవాళిని క్యాన్సర్ మహమ్మారి నుండి రక్షించడానికి నిష్కపటంగా పరిశోధనలు వేగవంతం చేస్తున్నాయి. రష్యాదేశం తాము అభివృద్ధి పరిచిన 'టీకా'ను ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందుబాటులోకి తెస్తామని వాణిజ్యపర ఆలోచన ఏదీ లేదని ప్రకటించింది. భారతదేశం ముందు మనవారికి, బయటి దేశాలకు ఆ తర్వాతే అన్న సూత్రాన్ని అవలంబిస్తున్నాయి. అదే జరిగితే క్యాన్సర్ మహమ్మారిని జయించినట్లే!

> ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

> డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో నిజమైన విజయం సాధించినట్టు కాదు.



బైరన్

# విద్యావ్యవస్థ నాణ్యతకు స్వతంత్రతే కీలకం

***నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతి విపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి. మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్ని వృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏమాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నతస్థాయి అధికారులు మాత్రమే!***

తరిగోపుల నారాయణస్వామి

రాష్ట్రంలో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విషయంలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా టీచర్ల పనితీరును అంచనా వేయాలని ఆదేశించింది. దీనికి వీలుగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ)ని సంప్రదించి, 6నెలల్లో సూచికలు రూపొందించాలని పేర్కొంది. విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం కనీస స్థాయిలో లేకపోవడానికి టీచర్లను బాధ్యులను చేయడంవల్ల, దీర్ఘకాలంలో విద్యాప్రమాణాలు పెరుగుతాయని అభిప్రాయపడింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధన 25(2)(డీ) ప్రకారం, జవాబుదారీతనం, పనితీరులపై సూచికలు తయారు చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. అలాగే, 25(2) (ఈ) ప్రకారం, ఉపాధ్యాయులు, అధికారుల వ్యవస్థ పనితీరును, నిర్దిష్ట కాలంలో మదింపు చేయాలని తెలిపింది. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పుఇచ్చింది. విద్యార్థుల అధ్యయన, అభ్యసన సామర్థ్యాన్ని విద్యాహక్కు చట్టం, ఎన్‌సిఈఆర్‌టి, నిబంధనలమేరకు నిర్వహించిన బేస్లైన్, టీఏఆర్ఎల్(టీచింగ్ ఎట్ రైట్ లెవల్ టెస్ట్) ఫలితాలను గత ప్రభుత్వం బహిర్గతం చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ,డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఇంద్రనీలా బాబు వాదనలు వినిపించారు. విద్యార్థులు చదివే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని, ఐదవ తరగతి విద్యార్థి రెండోతరగతి పాఠ్యాంశాన్ని కూడా చదవలేకపోతున్నాడని తెలిపారు. బేస్‌లైన్, టీఏఆర్ఎల్ టెస్ట్ల వివరాలను తల్లిదండ్రులకు అందజేయడం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలని స్పష్టం చేసింది. ఇలా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం మంచిదే,కానీ న్యాయస్థానం కావచ్చు లేదావాజ్యం దాఖలు చేసిన వ్యక్తి కావచ్చు. క్షేత్రస్థాయిలో విద్యాహక్కు చట్టం ప్రకారం, ప్రభుత్వాలు సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఉపాధ్యాయుల నియామకాలు కావచ్చు. ఇతర సౌకర్యాలున్నాయా అనేవిషయం కూడా పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపు 12 వేలకు పైబడి ఉన్నాయి. అంటే ఈ పాఠశాలలో ఉన్న ఒకే ఒక ఉపాధ్యాయుడు, ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు బోధన చేయవలసి ఉంటుంది. అనగా ఈ ఉపాధ్యాయుడు విద్యార్థులు ఎందరు అనే విషయం కాకుండా, ఒకటి నుంచి ఐదోతరగతి వరకు అన్నిబోధనాంశాలు అనగా, 18సబ్జెక్టులు ప్రతిరోజుచెబుతూ, మరలా 18వర్క్ బుక్కులు విద్యార్థులతో రాయించి, వాటిని ఏకాగ్రతతో పరిశీలించి, దోషనివారణ చేయించాలి. అనగా ఏకోపాధ్యాయపాఠశాలలో ఉన్న ఒక ఉపాధ్యాయుడు, ప్రతిరోజు 36సబ్జెక్టులకు సంబంధించిన విషయాన్ని పరిశీలించి, బోధించి దోషనివారణచేయించాలి. వీటితోపాటు అదనంగా, బోధనేతర కార్యక్రమాలు కూడా చూడాలి. మరి అలాంటి పాఠశాలల్లో ఫలితాలు ఎలా ఆశిస్తాం? విద్యాహక్కు చట్టం



ఈ విధంగా చెబుతున్నదా? మనం ఆలోచించాలి! అలాగే దాదాపు రాష్ట్రంలో ఉన్న 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో, ఇద్దరూ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇలాంటి పాఠశాలల్లో కూడా, ఒక్కొక్క ఉపాధ్యాయునికి టెస్ట్ బుక్స్ వర్క్‌బుక్స్‌ను పరిగణలోనికి తీసుకుంటే, 18పుస్తకాలు బోధించి, రాయించి,దోష నివారణ చేయాలి. వీటితోపాటు బోధనేతర కార్యక్రమాలు అదనం. వాస్తవాన్ని పరిగణలోనికి తీసుకుంటే ఇది సాధ్యమా? అని ఆలోచించాలి. మరి సౌకర్యాల విషయాలకు వస్తే, విద్యా హక్కుచట్టం ప్రకారం,ప్రతి తరగతికి ఒక తరగతి గది ఉండాలి. ప్రధానోపాధ్యాయుని కార్యాలయం కూడా ఉండాలి. దాదాపు 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో కేవలం ఒక గది,లేదా రెండుగదులు మాత్రమే ఉన్నాయి. క్రీడా స్థలాల విషయం మరింత విస్మయం కలిగిస్తుంది. కేవలం 10శాతం పాఠశాలలకు మాత్రమే, కనీస స్థాయిలో క్రీడా మైదానాలు ఉన్నాయి. మిగిలిన 90శాతం ప్రాథమిక పాఠశాలలో క్రీడా మైదానాలు లేవు. తాగునీటి సమస్య కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉన్నది. ఇక బోధన విషయాలకు వస్తే, ఉపాధ్యాయులకు బోధన సమయంలో, బోధన చేయించకుండా ఇతర బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం మూలంగా అధికారులే విద్యార్థులకు బోధన అందకుండాచేస్తున్నారు.విలువైన బోధనా సమయంలో, రకరకాల శిక్షణల పేరుతో విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు, అత్యవసర ఆదేశాలంటూ, రకరకాల భోదనేతర పనుల అప్పగిస్తూ, పరోక్షంగా అధికారులే, విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. మరి ఇలాంటి అసౌకర్యాలకు, ఉపాధ్యాయులని బాధ్యత చేయడం సమంజసం కాదు. పాలకులే విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడవలసి ఉంటుంది. వాజ్యం దాఖలుచేసిన వ్యక్తి కావచ్చు, లేదా గౌరవ న్యాయస్థానాలు కావచ్చు, క్షేత్రస్థాయి వాస్తవాన్ని మదింపు చేసుకోవాలి. ఇలాంటి విద్యార్థులకు నష్టంజరిగే అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగలగాలి. అలాగే పాలకులు మారినప్పుడల్లా, రకరకాల ప్రయోగాలు విద్యావ్యవస్థలో చేస్తున్నారు. ఏదైనా ఒక విధానాన్ని ఎంచుకున్నప్పుడు ఆ విధానం వలన ఫలితాలు రావడానికి, కొన్నిసంవత్సరాల సమయం పడుతుంది. అంత సమయం ఇవ్వకుండా, ప్రతి సంవత్సరం విద్యా వ్యవస్థలో, బోధనకు సంబంధించి రకరకాల పద్ధతులు ప్రవేశపెడుతున్నారు. ఇది విద్యార్థికి ఉపాధ్యాయులకు అనిస్థితిని కలిగిస్తుంది.పాలకుల విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచకుండా, ప్రతి కార్యక్రమంలోనూ భాగస్వామ్యం చేయడంవలన,బోధనకు ఆటంకం కలుగుతున్నది.ఇలా ఆటంకం కలగడంవలన, ఉపాధ్యాయుడు ప్రతిభావంతంగా పాఠ్యాంశాలనుసకాలంలో పూర్తి చేయుటకు, ఉపాధ్యాయునికి కష్టతరంగా ఉంటుంది. ఉపాధ్యాయునికి కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేసి,బోధనా అంశములకు మాత్రమే బాధ్యత వహించేటట్లు చేయడం సమసితం. నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతివిపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి.మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్నివృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏ మాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే! ●

# మానవ శాస్త్ర పరిశోధకులు పెరగాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల ప్రాధాన్యతను సంతరించుకున్న మానవ శాస్త్రం (ఆంథ్రపాలజీ) ముఖ్యంగా హ్యూమానిటీ లేదా మానవత్వం గురించి చర్చించే శాస్త్రంగా గుర్తించబడింది. మానవ శాస్త్రం పరిధిలో మానవ ప్రవర్తన, మానవ జీవశాస్త్రం, సంస్కృతి, మానవ సమాజం, భాషాశాస్త్రం లాంటి ప్రధాన అంశాలు వస్తాయి. మానవ జాతిని లోతుగా అర్థం చేసుకోవడం, ఆ పరిజ్ఞానాన్ని విశ్లేషించుకోవడం, మానవశాస్త్ర విజ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచటం, పరిశోధనలు కొనసాగించడం, వివిధ మానవ జాతుల సంస్కృతులను అవగాహన పరచడం జరుగుతున్నది. మానవశాస్త్రం పట్ల సామాన్య ప్రజల్లో అవగాహన తక్కువగా ఉన్నందున, దానిని బహుళ ప్రచారంలోకి తీసుకురావడానికి 2015లో అమెరికన్ ఆంథ్రపాలోజికల్ సొసైటీ చొరవతో ప్రతి ఫిబ్రవరి మాసం 3వ గురువారం రోజున, అనగా 20 ఫిబ్రవరి 2025న ప్రపంచ మానవ శాస్త్ర దినోత్సవం" లేదా వరల్డ్ ఆంథ్రపాలజీ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ మానవ శాస్త్ర దినం2025 ఇతివృత్తంగా భవిష్యత్తు మన ముందుంది. అది సమానంగా పంపిణీ జరగలేదు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ఈ వేదికగా



మానవత్వం, మానవ జాతి, సంస్కృతి, మానవ సమాజం లాంటి అంశాల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇటీవలే పుంజుకున్న మానవ శాస్త్రం లోతులను చూసే ప్రయత్నాలు చేస్తున్న మానవ శాస్త్రవేత్తల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, మానవ జీవితాల వైవిధ్యాలను అర్థం చేసుకోవటం, ఈ రంగంలో ఎదురవుతున్న ప్రపంచ సవాళ్లను అధిగమించే ప్రయత్నాలు చేయడం కొనసాగు తోంది. సమాజ ప్రతికూల తలను ఎదిరించి మానవ శాస్త్రం పట్ల లోతైన పరిశోధనలు చేసి పలు ఆసక్తికర మానవ శాస్త్ర అంశాలను బయట పెట్టిన ఫ్రాంజ్ బోయిస్‌ను మానవ శాస్త్ర పితామహుడు"గా పిలవడం జరుగుతున్నది. మానవ పరిణామం,నిర్మాణం,విధులు, సంస్కృతులు, సాపేక్షత అనే ఐదు భావనల మీద ఆధారపడిన మానవ శాస్త్రం పటిల అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిన ప్రపంచ మానవ శాస్త్ర దినం" రోజున విద్యాలయాలు, మ్యూజియమ్‌ల సందర్శన, యూనివర్సిటీల్లో సదస్సులు, చర్చలు, కార్యశాలలు లాంటివి నిర్వహిస్తూ మానవ శాస్త్ర కనీస పరిజ్ఞానాన్ని కల్పించవచ్చని తెలుసుకోవాలి. మానవ శాస్త్రం లోతులను మనకు పరిచయం చేస్తున్న పరిశోధకు లను ప్రోత్సహించడం, సన్మానించడం ఈ వేదికగా నిర్వహించవచ్చు. ఈ రోజున అవగాహన కల్పించడానికి ఆంథ్రోడే, ఆంథ్రపాలజీడే లాంటి హాష్‌ట్యాగులతో సోషల్ మీడియాలో ప్రచారం చెయవచ్చు. ●

# ప్రజావాక్కు



## సఫలమా? విఫలమా?

భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌దేశానికి వెళ్ళి కృత్రిమ మేథ మానవాళికి కలిగే ప్రయోజనాలను సవివరంగా తెలియజేసారు.కానిదీనివల్ల మెదడు పనితీరు మీద ఎంత ప్రభావముంటుందో మాత్రంతెలియజేయలేదు. అమెరికా యాత్రలో ట్రంప్‌తో కరచాలనాలు,కౌగిలింతలు చేసుకుని ఒకరి నొకరు అమితంగా పొగుడుకుని తమ ఆత్మీయతను ప్రపంచానికి చాటి చెప్పారు. కాని అక్కడ నివసిస్తున్న భారత వలసదారులకు సంకెళ్ల వేసి మన దేశానికి పంపిస్తుంటే ఇదేమి క్రూరచర్యఅని ఒక్కమరక వేయలేకపోయారు.మనకు ఎఫ్35 యుద్ధ విమానాలెందుకు? మనకు ఆయుధ సంపత్తి లేకనా, చాలకనా? ప్రస్తుతం మన మీద యుద్ధ భయాలేవి లేవుగా. ఇంతకూ మోడీ అమెరికా పర్యటనసఫలమా? విఫలమా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పారిశుధ్యం,మంచినీటి సరఫరా అధ్వాన్నం!

జీబిఎస్ వ్యాప్తిని కట్టడి చేయమని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు ఈ సింద్రోమ్ కలుషిత నీరు, ఆహారంవల్లే అని వైద్యపరీక్షల్లో గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. నిజానికి మన రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణ,రక్షిత మంచినీటి సరఫరా అధ్వాన్నంగా ఉన్నాయి. గత సంవత్సరం విజయనగరం జిల్లాలో డయేరియా వ్యాధి ప్రబలినప్పుడు కూడా ఉపముఖ్యమంత్రి ఇకపై తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. విజయవాడ వంటి నగరాల్లో కూడా పారిశుధ్యం అధ్వాన్నంగాఉంది. ముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రతగుర్తించి పారిశుద్ధ్య నిర్వహణ,మంచినీటి సరఫరాపై దృష్టి సారించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## ఉద్యోగం కంటే వ్యాపారమే మిన్న

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన పూర్ణిమ అనే యువతి యం.ఫార్మసీ పానీ పూరీ వాలా పేరుతో పానీ పూరి వ్యాపారాన్ని మొదలుపెట్టి మంచిఆదాయాన్ని సంపాదిస్తోంది. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా టీ షాప్,టిఫిన్ సెంటర్, కూరగాయల దుకాణంవంటి వ్యాపారాలు చేస్తూ చక్కటి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ఆకస్మిక తనిఖీలు దినచర్య కావాలి!

ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంసెట్టి సుభాష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం ముదావహం. ఆయన తనిఖీలో హాజరు పట్టీలో సంతకాలు పెట్టి వెళ్లిపోయిన సిబ్బంది వైనం వెలుగు చూడటం ఎటువంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. ఎందుకంటే దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని స్థాయిల్లో ఈ బాగోతాలు నిత్యకృత్యం! పలువురు ఐఎఎస్ అధికారులు హైదరాబాద్‌లో నివాసంఉంటూ వారంలో మూడు రోజులు మాత్రమే పని చేస్తున్నారు! చాలా పురపాలక సంఘాల్లో వేరే వారినిపురమాయించి సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రులు నిత్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరంఉంది. చాలామంది ఉద్యోగుల్లో ప్రభుత్వమన్నా, ప్రజలన్నా జవాబుదారీ తనం లేకుండా పోయింది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## విగ్రహాన్ని నెలకొల్పాలి

అమరజీవి పొట్టి శ్రీరాములు నిష్కళంక దేశభక్తుడు. అంటరానితనం నిర్మూలనకు అనేక నిరాహారదీక్షలు చేసి నిమ్న వర్గాలకుదేవాలయ ప్రవేశంకల్పించారు.ఆయన తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని విశేష కృషి చేశారు. ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరుడయ్యారు. ఆయన బలిదానం వల్లనే ఆంధ్రరాష్ట్రంఏర్పడింది.దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. విజయవాడలో కనకదుర్గమ్మవారధి నిర్మాణ, సుందరీకరణలలో భాగంగా పొట్టిశ్రీరాములు గారి నిలువెత్తు విగ్రహాన్ని తొలగించారు. ఈ విగ్రహాన్ని 1994లో నాటి ప్రధాని పి.వి. నరసింహారావు ఆవిష్కరించారు. వారధి నిర్మాణ, సుందరీకరణ పూర్తయినా విగ్రహాన్ని ఇంకా నెలకొల్పలేదు.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## బేటి బచావో, బేటి పడావో

భేటి బచావో భేటి పడావో కార్యక్రమం మొదలు పెట్టి దశాబ్దం అయిందని తెలిసి ఈ లేఖ రాయాలి అనిపించింది. ఎక్కడ అయితే మొదలు పెట్టారో అక్కడ మునుపటి స్థితి ఉన్నది. అయితే ఆడ పిల్లల సంఖ్య తగ్గడానికి సహజ కారణాల కంటే మానవ మూఢ విశ్వాసాలు ఎక్కువగా ఉడడం కలిచి వేసే అంశం. హర్యానాలో మొదలు పెట్టిన ఈ కార్యక్రమంలో గత దశాబ్ద కాలంలో హర్యానా లో మార్పేమి లేదు అవుతే తెలంగాణ లాంటి రాష్ట్రాలు బేబి కిట్‌తో పాటు ఆడపిల్లలకు 13 వేల రూపాయలు ఇచ్చి తన వంతు ప్రోత్సాహం అందించింది.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రూపాయి క్షీణతను నియంత్రించగలమా?

డాక్టర్. పి.ఎస్.చారి

గతకొన్నినెలలుగా రూపాయి విలువ హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఫిబ్రవరి10, 2025న డాలర్‌తో పోలిస్తే రూపాయి 87.43కనిష్ట స్థాయికి చేరుకుంది. ఇలా ఎందుకు జరుగుతోంది? రూపాయి విలువ రెండురకాలుగా పడిపోతుంది.ఒకటి రూపాయి విలువ తగ్గించడం. ఇది ఇతర కరెన్సీలకు వ్యతిరేకంగా రూపాయి అధికారిక మారకపు రేటులో ఉద్దేశపూర్వకంగా తగ్గుదల. ఇది 1949, 1966, 1991 సంవత్సరాలలో మూడు సందర్భాలలో జరిగింది. మరొకటి అంతర్జాతీయ వ్యాపారంలో హెచ్చుతగ్గుల కారణంగా డాలర్‌తో రూపాయి విలువ క్షీణించడం. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గుదల. ఇది రూపాయిక్షీణతను ఇది సూచిస్తుంది. భారత రూపాయి విలువ ఇప్పుడు ఎందుకుపడిపోతోంది? రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ పాలస్తీనాయుద్ధం, పెరుగుతున్న ముడిచమురు ధరలు, ఈక్విటీల అమ్మకం, డాలర్ ప్రవాహం. ద్రవ్యవిధానాన్ని కఠినతరం చేయడానికి ఆర్‌బిఐ చర్యలు ప్రపంచ ఆర్థిక పరిస్థితులను కఠినతరం చేయడం వంటి ప్రపంచ కారకాలు దీనికి ప్రధానకారణాలు. చరిత్రలో కొన్నేళ్లుగా డాలర్‌తో రూపాయి మారకంవిలువ హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉంది. 1947లో రూపాయిడాలర్ రేటు రూ.3.30,1966లోరూ.7.50,1995 నాటికి రూ.32.4. 2022లో డాలర్‌కు రూ.82.14 గాఉంది. పాకిస్థాన్, చైనాలతో యుద్ధాలు, విదేశీ రుణాలు అవసరమయ్యే పంచవర్ష ప్రణాళికలు, రాజకీయ అస్థిరత, చమురు ధరలు వంటి అనేక కారణాలవల్ల రూపాయి విలువ పడిపోయింది. అమెరికా చైనామధ్య కొనసాగుతున్న వాణిజ్యయుద్ధం, ఇరాన్ పైన ఆంక్షలు, చమురు ధరల్లో మరింత అస్థిరత రూపాయి విలువను పరీక్షిస్తూనే ఉన్నాయి.రూపాయి క్షీణతప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారతీయ రిజర్వు బ్యాంక్‌కు ఇది రెండువైపులా కత్తిలాంటిది. అనుకూలతవైపు, బలహీనమైన రూపాయి సిద్ధాంతపరంగా భారతదేశ ఎగుమతులను పెంచడం, భారతదేశానికి ప్రయాణాన్ని చౌకగా చేయడం వంటి కొన్ని సానుకూల అంశాలను కలిగి ఉంది. స్థానిక పరిశ్రమ ప్రయోజనం పొందవచ్చు.విదేశాలలో పనిచేసే వ్యక్తులుతమ స్వదేశానికి తిరిగి డబ్బుపంపడం ద్వారా మరింత సంపాదించవచ్చు. ఇది మరింత ఎగుమతి చేయడం ద్వారా కరెంట్ ఖాతాలోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతికూలతలో, ద్రవ్యోల్బణం ప్రమాదం కూడాఉంది. ఎక్కువ కాలం వడ్డీరేట్లను రికార్డుస్థాయిలో ఉంచడం సెంట్రల్ బ్యాంక్‌కు కష్టతరం చేస్తుంది. ఎందుకంటే భారతదేశం తన దేశీయ చమురు అవసరాలలో మూడింట రెండువంతుల కంటే ఎక్కువ దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. బలహీన కరెన్సీ దిగుమతి చేసుకున్న తినదగిన నూనె(ఎడిబుల్ ఆయిల్)ధరలను మరింత పెంచుతుంది. ఇది అధిక ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.రూపాయి కొనుగోలు శక్తిపడిపోవడం, అధిక చెల్లింపుల కారణంగా దేశం కరెంట్ ఖాతా లోటు పెరుగుతుంది. విదేశీ ప్రయాణం,విదేశీ విద్య ఖరీదైపోతుంది.విదేశీరుణం తదితరాలపై వడ్డీభారం పెరుగుతుంది. భారత ఆర్థికవ్యవస్థపై ప్రభావం 2024లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు3శాతం పతనం తర్వాత దేశీయ యూనిట్‌లో తీవ్ర తగ్గుదల వచ్చింది, ఇది ఆసియా కరెన్సీలలో కనిష్టస్థాయి పతనంగా నిలిచింది. జనవరి 1, 2024న, గ్రీన్ బ్యాక్‌తో పోలిస్తే రూపాయి 83.21 వద్ద ఉంది. నోమురా సంస్థ 2025 మధ్యలో డాలర్ తోపోలిస్తే రూ. 87కి పడిపోతుందని అంచ



నావేసింది. విశ్లేషణాత్మక అంచనాల ప్రకారం,2025 చివరి నాటికి డాలర్‌తో పోలిస్తే రూపాయి 89.1037కి, 2029 చివరినాటికి 101.5491గా ఉంటుందని అంచనా. వాణిజ్య లోటు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు వెనక్కి తగ్గడం, యుఎస్ డాలర్‌ఇండెక్స్ బలపడటం వంటి కారణాల వల్ల సమీపకాలంలో రూపాయి డాలర్ మారకపు విలువ అస్థిరంగా ఉంటుందని కూడా అంచనా. యుఎస్ట్రేడేటు పెంపు భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్యడాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి బలహీనపడవచ్చని యుఎస్‌సెంట్రల్‌బ్యాంకు అంచనావేసింది. సాధారణంగా, నికర ఎగుమతిదారులు తమ డాలర్లకు ఎక్కువ రూపాయలను అందుకుంటారు. కాబట్టి నికర దిగుమతిదారులు దిగుమతుల కోసం డాలర్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ చెల్లించాలి. పెద్ద మొత్తంలో విదేశీ అప్పులున్న వారు కూడా వడ్డీఖర్చులను రూపాయిలోచూస్తారు. తరుగుదల ఆర్థిక వ్యవస్థలో ఇలా కొన్ని పరిణామాలకు దారితీస్తుంది. భారత దేశం 2024 ఆర్థిక సంవత్సరంలో సుమారు 723బిలియన్ భారతీయ రూపాయల విలువైన మందులు, ఔషధాలను యునైటెడ్ స్టేట్స్‌కు ఎగుమతి చేసింది. ఈ రంగం ఎగుమతులలో అత్యధిక విలువను సాధించింది. నికర ఎగుమతి దారుగా ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమ బలహీనమైన రూపాయి నుండి ప్రయోజనం పొందుతుంది. అయితే రాబోయే ఆర్డర్‌లలో వినియోగదారులు సవరించిన రేట్లను డిమాండ్ చేయడం వల్ల లాభాలు స్వల్పకాలికంగా ఉండవచ్చని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. రత్నాలు, ఆభరణాల రంగం విషయానికొస్తే, రూపాయివిలువ క్షీణించడం దాని యూనిట్లకు ఖర్చు ప్రయోజనాన్ని ఇస్తోంది. సమాచారం సాంకేతికత సేవలు పరిశ్రమ యునైటెడ్ స్టేట్స్‌రాబడులకు 50 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుంది. ఇదికాకుండా క్షీణిస్తున్న రూపాయి అతిపెద్ద లబ్ధిదారులలో ఒకటిగా ఉంటుంది. గార్మెంట్ రంగం లాభాల్లో ప్రతి 1శాతం పతనానికి, లాభాలు 0.25 0.5శాతం పెరుగుతాయి. భారతదేశ తేయాకు ఎగుమతులు 510శాతం పెరుగుతాయని అంచనా. పెట్రోలియం ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, ఆటోమొబైల్స్ యంత్రాలు భారతదేశం ప్రధాన ఎగుమతి వస్తువులైతే, ప్రపంచంలో భారతీయ తేయాకు పోటీతత్వాన్ని పెంచడం మరింత ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. అధిక దిగుమతులు, సరఫరా కొరత కారణంగా పెరుగుతున్న వస్తువులధరలతో, ఎగుమతి దారులకు ఉత్పత్తివ్యయం పెరుగుతుంది, ఇదివారిలాభాలను ప్రభావితం చేస్తుంది. డొనాల్ట్‌ట్రంప్‌హయాంలోబలహీనమైన ఆదాయాలు,డాలర్‌ను బలోపేతంచేయడం, టారిఫ్‌విధానాల గురించి ఆందోళనల కారణంగా విదేశీ పెట్టుబడిదారులు జనవరి 10వరకు భారతీయఈక్విటీల నుండి రూ.22,194 కోట్లను ఉపసంహరించుకున్నారు. యునైటెడ్ స్టేట్స్‌డాలర్స్‌కి వ్యతిరేకంగా భారత రూపాయి క్షీణత కారణంగా,భారతదేశం ముడిచమురు దిగుమతిబిల్లు ఎనిమిది నుండి తొమ్మిదిశాతం పెరుగుతుందని పెట్టుబడిసమాచారం క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ నివేదికతెలిపింది. ఫారెక్స్మార్కెట్‌లో ఆర్‌బిఐ భారీ జోక్యాన్ని ప్రతిబింబిస్తూ, ఫిబ్రవరి1,2025 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు51.52బిలియన్ డాలర్లు తగ్గి 630.607 బిలియన్ డాలర్లు పడిపోయాయి.తగ్గిన మూలధన ప్రవాహం, విస్తృతమైన వాణిజ్య లోటు,భారతదేశంలో ఆర్థికవృద్ధి మందగించడం వల్ల రూపాయి క్షీణత మరింత తీవ్రమవుతుంది. డాలర్‌తో ఇతర కరెన్సీలు అమెరికా డాలర్‌తోపోలిస్తే అనేక కరెన్సీలు హెచ్చుతగ్గులకులోనవుతున్నాయి. తత్ఫలితంగా, భారతదేశంతో సహా వివిధ అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థల నుండి విదేశీ మూలధన ప్రవాహం వారి దేశీయ కరెన్సీలపై ఒత్తిడితెచ్చింది. యూరో, బ్రిటిష్‌పౌండ్, జపనీస్ ఇతర ప్రధాన ప్రపంచ కరెన్సీల కంటే యుఎస్డాలర్‌తో రూపాయి క్షీణత తక్కువగా ఉంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూపాయి బలపడు తున్న యుఎస్డాలర్‌తో మాత్రమే క్షీ ణించిందని, ఇతర బల మైన స్థూల అంశాలతో పోలిస్తే స్థిరంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం, ప్రపంచంలోని కరెన్సీ నిల్వలలో 61శాతం కంటే ఎక్కువ డాలర్లలో ఉన్నాయి. ●

# టారిఫ్‌లలో మినహాయింపులు ఇవ్వలేం..



## ప్రధాని మోడీకి స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### సుంకాలలో ట్రంప్‌ను సమర్ధించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోడీతో వెల్లడించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చనడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ నేడు వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన నేడు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం, పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల మోడీకి చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేనూ అంతే విధిస్తా. ఇంతలో ఆయన ఏదో చెప్పయారు. వద్దు, వద్దు నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేను అంతే విధిస్తాను అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటో మొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100 శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అవును. ఆటో దిగుమతులపై 100 శాతం పన్ను విధిస్తుంది అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్ధించారు. దీనికి మరోసారి ట్రంప్ స్పందిస్తూ అవి చాలాచిన్నవి. వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే అబ్బో అంత భయంకరంగానా అని అంటారు. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపివేస్తారు అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు.

తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.



# సంగమం నీరు తాగేందుకు సరైనదే!

## అసెంబ్లీలో సిఎం యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఫిబ్రవరి 19:** త్రివేణి సంగమంలో నీటిలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని, కోలిఫామ్ పూర్తి స్థాయిలో ఉన్నందున తాగేందుకు ఎట్టిపరిస్థితుల్లోను పనికిరాదన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. మహాకుంభ్‌లోని వివిధ ప్రాంతాల్లోని గంగా యమున సరస్వతి త్రివేణి సంగమం నీటిపై దుష్ప్రచారం తగదని అన్నారు. ఎలాంటి కలుషిత జలాలు కావని తాగేందుకు పనికిరావనడం కేవలం దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బ్యాక్టీరియా ప్రచారంపై సిఎం యోగి స్పందించారు. అంతకుముందే నేషనల్‌గ్రీన్ ట్రిబ్యునల్ పూర్తిస్థాయిలో కోలిఫామ్, ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నందున తాగేందుకు సంగమం నీళ్లపనికిరావని ప్రకటించింది. శుద్ధిచేయని మురుగుజలాలను గంగా యమునా నదుల్లోకి వదిలిపెడుతున్నారన్న పిటిషన్లను విచారించిన ఎన్జీటీ తాగేందుకు పనికిరావని వెల్లడించడంపై సిఎం యోగి ఖండించారు. కేంద్ర కాలుష్య నివారణ మండలి నివేదికను ఎన్జీటీకి అందచేసింది. గతనెల 12,13 తేదీల్లో చేసిన సర్వేలో ఈ జలాలు కనీసం స్నానంచేసేందుకు సైతం పనికిరావని, తాగేందకు అసలే పనికి రావని కాలుష్య జలాలని వెల్లడించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వీటిపై స్పందిస్తూ కొందరు వీటిపై దుష్ప్రచారంచేస్తున్నారని, 56.25 కోట్లమంది నేటికి పుణ్యస్నానాలుచేసారని ఇలాంటి నిరాధార ఆరోపణలు తగదని సనతాన ధర్మం, గంగా మాత, భారత్ లేదా మహాకుంభ్‌పై దుష్ప్రచారాలు మానుకోవాలని 56 కోట్లమంది భక్తుల నమ్మకాలను వంచించినట్లే అవుతుందని ఆయన అన్నారు.

తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమ ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం శక్తి వంచనలేకుండా సాయం చేస్తుందని అన్నారు. ఈసంఘటనను రాజకీయం చేయడం తగదని అన్నారు. మహాకుంభ్ ప్రారంభంనుంచే రాజకీయాలు ప్రారంభించారని అన్ని పార్టీలతో చర్చించామని, సలహాలు సూచనలు కూడా తీసుకున్నామని చెప్పారు. అయితే మీరు మాత్రం సభను ముందుకు నడిపించేందుకు ఇష్టంలేదన్నట్లుగా ఉన్నారని మండిపడ్డారు. కొందరు ఫాల్తూ కుంభ్ అని, మహాకుంభ్‌పై ఇంతపెద్ద మొత్తం ఎందుకు ఖర్చుచేసారని ఒకరు, మృత్యుకుంభ్ అని మరొకరు ఇలా అన్‌పార్లమెంటరీ పదజాలంతో పోస్టులు పెడుతున్నారని ఎంతమాత్రం తగదని యోగి అన్నారు.



# గగన్‌యాన్-జి1 కోసం సి32 దశ మోటార్ ఇంజన్ సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఇస్రో గగన్‌యాన్ ప్రయోగంకోసం ముందస్తు పరీక్షలు ఒక్కొక్కటి పూర్తి చేస్తోంది. ఈ ప్రాజెక్టులో కీలకమైన క్రయోజనిక్ దశను మరింత అభివృద్ధి చేసినట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకు ముందు సి25 దశగా ఉన్న ఈ కీలక దశను సి32గా మరింత అభివృద్ధి చేసింది. గగన్‌యాన్‌కు సంబంధించి ముందస్తు మానవ రహిత ప్రయోగాల్లో కూడా సి32 దశను ఉపయోగిస్తారు. గతంలో ఎల్‌విఎం3లో సి25ను ఉపయోగించే వారు. అంటే అందులో 25 టన్నుల క్రయోజనిక్ ఇంజన్‌ను వాడుతున్నారు. ఇప్పుడు ఏడు టన్నుల అధిక బరువుతో సి32 పేరుతో ఈ మూడవ దశను అభివృద్ధి చేశారు. హెచ్ ఎల్‌విఎం3లోని అన్ని దశలను మిగిలిన సాంకేతిక వ్యవస్థలను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుపోతున్న శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి త్వరలోనే మానవ రహిత ప్రయోగానికి సిద్ధమవుతున్నారు.

# యుపి జైళ్లలోని ఖైదీలకూ సంగమం పుణ్యస్నానాలు

## పవిత్రజలాలను జైళ్లకు తీసుకెళ్లి ఖైదీలకు ఛాన్స్ ఇస్తామన్న మంత్రి

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 19:** కుంభమేళాలో పవిత్రస్నానం చేయాలనుకుంటున్న ఖైదీలకోసం ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లుచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 75 జైళ్లలోని 90వేలకు పైగా ఉన్న ఖైదీలకు గంగా జలాలతో స్నానం చేసే అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలోని పవిత్రజలాలను సేకరించి ఈనెల 21న ఆయా జైళ్లకు తీసుకువెళతామని అధికారులుచెప్పారు. జైళ్లలో ఉన్న నీటితో గంగాజలాలను మిశ్రమం చేసి పవిత్రస్నానాలకు అవకాశం ఇస్తామన్నారు. ఆతర్వాత పూజలు, ఇతర క్రతువులు చేసేందుకు కూడా ఏర్పాట్లుచేస్తున్నట్లు జైళ్లశాఖమంత్రి దారాసింగ్ చౌహాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో తానుకూడా పాల్గొంటానని తెలిపారు. కుంభ్ మేళాలో పాల్గొనాలనుకునేఖైదీలకోసం చరిత్రలో తొలిసారి ఇలాంటి కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామన్నారు. కాగా ఇప్పటివరకూ మహాకుంభ్ నగర్‌లో 56.25 కోట్లమంది పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలోనే ప్రకటించారు.

# ఢిల్లీ పోలీసులను అరెస్టు చేసిన యుపి పోలీస్

**లక్నో, ఫిబ్రవరి 19:** ఒక మోసం కేసులో దర్యాప్తు కోసం ఉత్తరప్రదేశ్‌కు చేరిన ఢిల్లీపోలీసులను యుపి పోలీసులు అరెస్టుచేసారు. ఈకేసులో ఇద్దరు యూపికానిస్టేబుళ్లతోపాటు మరో వ్యక్తిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం తెలిసిన యుపి పోలీసులు రంగంలోకి దిగారు. ఢిల్లీ పోలీస్‌బృందాన్ని అడ్డుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. రూ.1.5 కోట్లమోసం కేసులో దర్యాప్తుకోసం ఢిల్లీపోలీసులు యుపిలోని లలిత్‌పూర్‌కు చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా లలిత్‌పూర్‌స్టేషన్‌లోకి వెళ్లారు. యుపికి చెందిన పోలీస్‌కానిస్టేబుల్స్ విశ్వజీత్, సచిన్ అవస్థిని వారి క్వార్టర్లనుంచి అదుపులోకితీసుకోగా మరో నిందితుడు బిక్కీరాజాను ఆతడి ఇంటినుంచి తెచ్చి అరెస్టుచేసారు. లలిత్‌పూర్ పోలీసులకు సమాచారం తెలిసి ఢిల్లీబృందాన్ని మార్గమధ్యంలో అడ్డుకున్నారు. ఢిల్లీపోలీస్ ఇన్‌స్పెక్టర్ దర్శన్‌సింగ్‌తో సహా ఆపోలీస్‌బృందాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి లిఖితపూర్వక ఉత్తర్వులు అధికారిక అనుమతి లేకుండాపోలీస్ కానిస్టేబుల్స్‌ను అరెస్టుచేయడంపై రోజంతా విచారణజరిపారు. చివరకు క్షమాపణలు చెప్పిన తర్వాత ఢిల్లీపోలీస్ బృందాన్ని విడిచిపెట్టారు.

# మృత్యుకుంభ్ విమర్శలపై అసెంబ్లీలో సిఎం యోగి వివరణ



**నేటికి 56.25 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసారని వెల్లడి**

**మమతా బెనర్జీ మృత్యుకుంభ్ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు**

**బెనర్జీ వ్యాఖ్యలకు పరోక్ష మద్దతుపలికిన ఉత్తరాఖండ్ మఠాధిపతి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** మహాకుంభ్ కాదు అది మృత్యుకుంభ్ అంటూ పశ్చిమ బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీచేసిన విమర్శలకు ఉత్తరాఖండ్ మఠాధిపతినుంచి మద్దతు లభించింది. మహాకుంభ్‌ను ఆరాధిస్తాం, పవిత్ర గంగామాతను గౌరవిస్తా. ఎలాంటిప్రణాళిక లేదు. ఇప్పటివరకూ ఎన్ని మృతదేహాలు రికవరీచేసారు. ఇది మహాకుంభ్‌కాదు మృత్యుకుంభ్ అని మమతా బెనర్జీ విమర్శించారు. అయితే బిజెపి కేడర్, కేంద్రంలోని నాయకులు కూడా మమతా బెనర్జీ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ మఠ్ శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి మహరాజ్ మాత్రం బెనర్జీ వ్యాఖ్యలను సమర్థిస్తూ వ్యాఖ్యలు చేసారు. మహాకుంభ్ నిర్వాహకులకు ప్రణాళిక లేదని, రద్దీనిర్వహణ, పర్యవేక్షణ ప్రక్రియ లేకపోవడంవల్లనే ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకుందని అన్నారు. మమతా వ్యాఖ్యలకు ప్రత్యక్షంగా మద్దతివ్వనప్పటికీ ఆమెచేసిన వ్యాఖ్యలకు సానుకూలంగానే ఉత్తరాఖండ్ మఠాధిపతి వ్యాఖ్యలుచేసారు. 300 కిలోమీటర్లవరకూ ట్రాఫిక్ జామ్ ఉందని ఇది యాజమాన్య లోపం కాక మరేమిటి? 25నుంచి 30 కిలోమీటర్లు తమ లగేజీతో నడిచి వెళ్లాల్సి వచ్చింది. మురుగునీరుతో కలిసి పవిత్రస్నానంచేసే జలాలు కలుషితం అయ్యాయి. శాస్త్రవేత్తలు కూడా ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని తాగేందుకు కూడా పనికిరాదని చెపుతున్నారని జగద్గురు గుర్తుచేసారు. మురుసీరువచ్చే కాలువలను మళ్లించాల్సి ఉందని దీనితోప్రజలకు స్వచ్ఛమైన నీరు లభిస్తుందని, 12 ఏళ్లక్రితం మహాకుంభ్ జరిగిందని, మళ్లీ 12 ఏళ్లకు వస్తుందని ఈలోపు మీరు ఎందుకు సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారని జగద్గురు కుంభ్ నిర్వాహకులను ప్రశ్నించారు. పరిమిత విస్తీర్ణంలో లెక్కకుమించిన జనాభాను ఎలా అనుమతిస్తారని, అందువల్లనే రద్దీపర్యవేక్షణ, నియంత్రణ, ఆతిథ్య ఏర్పాట్లు లేకపోవడంవల్లనే దుర్ఘటనలు జరిగాయని, ఈపరిస్థితుల్లో వివిధ పేర్లతో పలువురు విమర్శించినా వాటిని మనం వ్యతిరేకించలేమని స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి అన్నారు. బిజెపి జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ మమతా బెనర్జీ సనాతన ధర్మం, హిందువుల పట్ల ద్వేషం వ్యక్తపరిచారని అన్నారు. ఇండియాకూటమి నాయకులు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్‌లకు హిందువులపైనా, సనాతన ధర్మంపైనా విద్వేషం పేరుకుపోయిందని అన్నారు. స్వామి జితేంద్రానంద్ సరస్వతి మాట్లాడుతూ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఒడిశా ఇతర ప్రాంతాలనుంచి వెల్లువలా హిందువులు రావడంతో మమతా బెనర్జీకి అసహనం పెరిగిపోయిందని అన్నారు. బెంగాల్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికలు మమతాకు మృత్యుకుంభ్ లాంటివేనని గుర్తుంచుకోవాలని స్వామి జితేంద్రానంద్ సరస్వతి అన్నారు.

**మమతా వ్యాఖ్యలపై సిఎంయోగి ధ్వజం**

ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై యోగి ఆదిత్యనాథ్ వివరణ ఇస్తూనే బెనర్జీ వ్యాఖ్యలను నిశితంగా విమర్శించారు. మృత్యుకుంభ్ అని పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. నేటికి 56.25 కోట్లమంది మహాకుంభ్‌లో పవిత్రస్నానాలు ఆచరించారని, త్రివేణిసంగమంలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నదనడం కూడా వాస్తవం కాదని గతనెల 29 సంఘటన దురదృష్టకరమని బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని వారికి పూర్తి భరోసా కల్పిస్తామని అన్నారు. విపక్షాలుచేస్తున్న వ్యాఖ్యలు ఇప్పటివరకూ పుణ్యస్నానం ఆచరించిన 56 కోట్లమంది భక్తులను అవమానించినట్లేనని అన్నారు. మహాకుంభ్ సంఘటన రాజకీయం చేయడం తగదని ఈశతాబ్దంలో మహాకుంభ్ వంటి పవిత్రవేడుకను నిర్వహించడం రాష్ట్రబిజెపి ప్రభుత్వానికి కలిసివచ్చిన అదృష్టం అన్నారు.

# అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్‌స్కీకి 57% రేటింగ్!



**క్కీవ్, ఫిబ్రవరి 19:** ఉక్రెయిన్‌లో అధ్యక్ష ఎన్నికలంటూ నిర్వహిస్తే ప్రస్తుత అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీకి 57శాతం ఆమోదం లభించినట్లు పోల్ సర్వేలు వెల్లడించాయి. బుధవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జెలెన్‌స్కీ రేటింగ్ కేవలం నాలుగుశాతం మాత్రమేనని చెప్పిన వెంటనే బయటకు వచ్చిన ఈ పోల్‌షర్వే నివేదికలో జెలెన్‌స్కీకి 57శాం ఆమోదం లభించింది. క్కీవ్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియాలజీ ఆధ్వర్యంలో వెయ్యిమందిని ఫోన్ సర్వేచేసారు. ఈ సర్వేలో స్పందించిన వారు జెలెన్‌స్కీకే మద్దతుపలికారు. 37శాతం మంది ప్రతికూలంగా స్పందించగా మిగిలివారు ఎటూ తేల్చలేకపోయారు. గత డిసెంబరులో నిర్వహించినపోల్ సర్వేకంటే ఐదుశాతం ఎక్కువ మద్దతును జెలెన్‌స్కీ సాధించగలిగారు.

మిలిటరీ సైనిక చర్యలు కొనసాగుతున్నా, రష్యా దండయాత్రను ధీరోధాత్తంగా ఎదుర్కొనడం పట్ల ఉక్రెయిన్ ప్రజలు జెలెన్‌స్కీని కొనియాడుతున్నారు. 2022 మార్చిలో అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడికి రేటింగ్ 90శాతంవరకూ పెరిగింది. రష్యా దండయాత్ర చేస్తునప్పటికీ ఈ సోషియాలజీ సంస్థనిర్వహించిసర్వేలో జెలెన్‌స్కీ అత్యున్నతస్థాయి రేటింగ్ పొందారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జెలెన్‌స్కీ ఆదేశానికి సరైన అధ్యక్షుడు కాదనిచేసిన వ్యాఖ్యలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఈసర్వే చెక్‌పెట్టినట్లయింది.

అయితే ఉక్రెయిన్ వాసులు మాత్రంయుద్ధంముగిసిన తర్వాత మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. తన రేటింగ్ తగ్గిపోయిందని డొనాల్డ్ ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపైనా జెలెన్‌స్కీ స్పందించారు. డొనాల్డ్‌ట్రంప్‌పై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ప్రభావం ఉందని అన్నారు. పుతిన్ ఇచ్చే తప్పుడు సమాచారంపైనే స్పందిస్తున్నారని జెలెన్‌స్కీ రాజధాని క్కీవ్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ట్రంప్ చెపుతున్న గణాంకాలు రష్యానుంచి వచ్చినవేనని అన్నారు. యుద్ధవిరమణకు జరుగుతున్న చర్చల్లో ఉక్రెయిన్ లేకుండా రష్యాతో చర్చలేమిటని యూరోపియన్ దేశాలు కూడా అమెరికాపై మండిపడుతున్నాయి.

# రెండు గంటల్లో 3వేల టిక్కెట్లు ఎలా ఇచ్చారు?



## పరిమితికిమించి ఎందుకు టిక్కెట్లు అమ్మారు?

## రైల్వే, కేంద్రంపై ప్రశ్నలు కురిపించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అంతపెద్దరద్దీ ఉన్న స్టేషన్‌లో ప్రణాళికాబద్ధంగా టికెట్లను ఇవ్వకుండా ఎందుకు అదనంగా టికెట్లు మితిమీరి పరిమితికిమించి ఇచ్చారని ఢిల్లీ హైకోర్టు కేంద్రం, రైల్వేశాఖలపై ప్రశ్నల వర్షం కురిపించింది. చీఫ్‌జస్టిస్ డికె ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్‌రావు గేదెల నేతృత్వంలోని బెంచ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం పిటిషన్ విచారణచేస్తూ రైల్వేల్లో భద్రతా చర్యలు కొరవడటం వల్లనే ఇలాంటి విషాదకర సంఘటనలు జరుగుతున్నాయని, రైల్వే చట్టాన్ని ఎందుకు ప్రయోగించలేదని ప్రశ్నించారు. ఈ చట్టం ప్రకారం పరిమితికి మించి ఒక కోచ్‌లో ప్రయాణాలుచేస్తే ఆరునెలల జైలు విధించాలని ఉందని, ఇదే నిబంధన సెక్షన్ 147 ప్రకారం వెయ్యిరూపాయల జరిమానా కూడా విధించాలని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైల్వేచట్టం అమలుచేసారనటానికి మీవద్ద ఆధారాలేమి ఉన్నాయి, మీరు చేపట్టిన చర్యలు ఏమిటి. కోచ్‌లలో ప్రయాణీకుల పరిమితులను ఎందుకు నిర్ణయించలేదు. అనుమతిలేకుండా కోచ్‌లలోకి వస్తున్న వారిపై జరిమానాలు ఎందుకు విధించడంలేదని కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్లు ఉపయోగించాల్సి ఉండగా ఎందుకు అలా చేయలేదని, రైల్వే అధికారులు కూడా చట్టపరిధిలో కోచ్‌కు నిర్దిష్టమైన సంఖ్యలోప్రయాణీకులను అనుమతించాల్సి ఉదిపోయి చేష్టలుడిగిచూస్తుండిపోయారు దేనికని ప్రశ్నించింది. కోచ్‌లో ఉన్న సీట్లకు మించి బెర్త్‌ల సంఖ్యకు మించి టికెట్లు ఎందుకు విక్రయించారని ఆయన ప్రశ్నించారు. రైల్వేలతరపున వాదనలు వినిపించిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టు మార్గదర్శకాలను అంగీకరించారు.

రైల్వే బోర్డు ఈ పరిస్థితులను కట్టడిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. తదుపరి విచారణను మార్చి 26వతేదీ నిర్వహిస్తామని బెంచ్‌ప్రకటించింది. 11 మంది మహిళలు, ఐదుగురు చిన్నారులతో మొత్తం 18 మంది ఈ తొక్కిసలాటలో చనిపో యారు. రెండుగంటల్లోనే మూడువేల టికెట్లు విక్రయించడం వల్లనే తొక్కిసలాటకు ఎక్కువ ఆస్కారం ఏర్పడిందన్నారు.

# సిఇసి, ఇసి నియామకాలపై విచారణ పిటిషన్ వాయిదా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించినచట్టం చెల్లుబాటును సవాల్‌చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదావేసింది. సిఇసి, ఇసిల నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం ఉండేవారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత ఏడాది సిజెఐని తొలగించి ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖమంత్రికి చోటు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లుప్రవేశపెట్టి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. కొత్తచట్టాన్ని సవాల్‌చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సిఇసి, ఇసిల నియామకాలకు వ్యతిరేకంగా దాఖలయిన పిటిషన్లపై ఈనెల 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. పిటిషన్‌పై విచారణలో ఎడిఆర్ తరపున హాజరైన సీనియర్‌న్యాయవాది ప్రశాంత్ భూషణ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్ బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ప్యానెల్‌నుంచి సిజెఐని తొలగించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేయాలని అన్నారు. పిటిషనర్ జయఠాకూర్ తరపున హాజరైన న్యాయవాది వరుణ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం కొత్తచట్టం పరిధిలో నియామకాలుచేపడుతోందని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్‌కుమార్‌ను నియమించిన సంగతి తెలిసిందే. సిఇసి రాజీవ్ కుమార్ మంగళ వారం పదవీ విరమణచేయగా బుధవారం భారత 26వ సిఇసిగా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలుస్వీకరించారు. సిఇసి నియామకంలో కేంద్రంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. చట్టంపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసిన సమయంలో అర్థరాత్రి కొత్త సిఇసిని నియమించడంపై తీవ్ర నిరసన తెలిపింది.

# ఫిలిప్పీన్స్ విమానాన్ని భయపెట్టిన చైనా హెలికాప్టర్!



**బీజింగ్, ఫిబ్రవరి 19:** ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ విమానం సమీపంలోకి చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వచ్చింది. ఒక దశలో రెండూ ఢీకొంటాయని భయడాల్సి న స్థితి నెలకొంది. ఈ ఘటన స్కార్‌బోర్గ్ షోల్ సమీపంలో చోటు చేసుకుంది. వాస్తవానికి ఫిలిప్పీన్స్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో ఉన్న ఈ ప్రదేశం తమదేనని చైనా 2012 నుంచి తమ ఆధీనంలో ఉంచుకొంది. తాజాగా ఫిలిప్పీన్స్ బ్యూరో ఆఫ్ ఫిషరీస్‌కు చెందిన సెస్నా కారవాన్ శ్రేణి సింగిల్ ఇంజిన్ విమానం అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టర్‌ను తీసుకుని ఈ మార్గంలో ప్రయాణమైంది. హఠాత్తుగా వీరిని చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వెంబడించడం మొదలుపెట్టింది. దాదాపు 30 నిమిషాలపాటు ఇది నడిచింది. ఈ క్రమంలో ఫిలిప్పీన్స్ విమానం పైలెట్, చైనా హెలికాప్టర్ పైలట్‌ను ఓ దశలో హెచ్చరించాడు. మీరు మరీ సమీపంలోకి వస్తున్నారు. అది అత్యంత ప్రమాదకరం. మా విమానంలోని ప్రయాణికులు, సిబ్బందికి ప్రాణాంతకం అని పేర్కొన్నారు. ఒక దశలో విమానానికి కేవలం 10 అడుగుల దూరంలోకి హెలికాప్టర్ వచ్చింది. ఈ ఘటనపై అమెరికా రాయబారి మారీ కై కార్ల్‌సన్ స్పందిస్తూ దుందుడుకు చర్యలకు దూరంగా ఉండాలని, విభేదాలకు అంతర్జాతీయ చట్టాలను అనుగుణంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి అని సూచించారు. తమ సముద్ర జలాలకు సమీపంలోకి వచ్చిన విదేశీ విమానలను వేధించడం చైనాకు కొత్తేమీ కాదు. గతవారం ఆస్ట్రేలియాకు చెందిన పి 8 విమానం దక్షిణ చైనా సముద్రంపై నుంచి ప్రయాణించింది. అప్పుడు చైనాకు చెందిన ఫైటర్ జెట్లు దానిని వెంబడించి సుమారు 100 అడుగులు దగ్గరకు వచ్చాయి. అనంతరం నిప్పులు విరజిమ్మాయి. ఒకవేళ పొరపాటున ప్లేయర్లు పి-8 ఇంజిన్‌లోకి వెళితే పెను ప్రమాదం జరిగేది. దాదాపు 13 లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణంలోకి దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. తన ప్రధాన భూభాగం నుంచి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలోని దీవులను చైనా వదలడంలేదు. దీంతో ఫిలిప్పీన్స్, మలేసియా, తైవాన్, బ్రూనై, వియత్నాంతో వివాదాలు జరుగుతున్నాయి.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాను

# దేశంలోకి రప్పించడమే ప్రధాన లక్ష్యం

## యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం!

**ఢాకా, ఫిబ్రవరి 19:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. హసీనా వ్యాఖ్యలపై ఢాకా ప్రభుత్వం స్పందించింది. భారత్‌లో ఆశ్రయం పొందున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధానిని తమ దేశంలోకి రప్పించడమే తమ అత్యంత ప్రధానమైన లక్ష్యమని యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం పేర్కొన్నారు. హసీనాను న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సి ఉందని ఆమెను తమకు అప్పగించాలని భారత్‌ను కోరుతున్నామని అన్నారు. ఇందుకు ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లోని హసీనా అవామీలీగ్ పార్టీని రాజకీయాల్లో కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని దేశ ప్రజలు, రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయని అన్నారు. అయితే ఆమె అధికారంలో ఉన్న సమయంలో జరిగిన హత్యలు, అదృశ్యాలు, ఇతర నేరాలకు పాల్పడినవారు తప్పకుండా శిక్ష అనుభవించి తీరుతారని అన్నారు. హసీనా దేశ ప్రధానిగా ఉన్న సమయంలో అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హతత్య చేసినట్లు దాడులు జరిపినట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొన్న నివేదికలను ఆయన ఉదహరించారు.



పాస్‌పోర్టు కార్యాలయంలోకి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తదితరులు

## పాస్‌పోర్టు కార్యాలయానికి మాజీ సీఎం కెసిఆర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యువల్ చేసుకోడానికి ఆయన వచ్చారు. కార్యాలయ సిబ్బంది వెంట ఉండి ఆయన పాస్‌పోర్టును రెన్యువల్ ప్రక్రియను పూర్తి చేశారు.

## కులగణనలో గతంలో పాల్గొనని వారు ఎన్‌రోల్ చేసుకోవాలి

### బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గతంలో కులగణనలో పాల్గొనని వారు తప్పకుండా తమ వివరాలను ఇవ్వాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి చెందిన మేధావులు, బలహీన వర్గాల నాయకులు, ప్రొఫెసర్లు వివిధ స్థాయిల్లో ఉన్న అందరి విజ్ఞప్తిమేరకు కులగణనలో నమోదు చేసుకోని వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 16 నుంచి 28 వరకు.. ఇప్పటి వరకు కులసర్వేలో పాల్గొనకుండా సమాచారం ఇవ్వని వారు ఎన్‌రోల్ చేసుకోవాలని సూచించారు. మూడు పద్ధతుల్లో కుల సర్వేలో సమాచారం ఇవ్వడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. కులసర్వేకి ఆనాడు విజ్ఞప్తిచేసిన వారు, విమర్శలు చేసిన వారు, ఇప్పుడు మిస్ అయిన వారందరినీ మోటివేట్ చేపించి సర్వేలో భాగస్వామ్యులు అయ్యేవిధంగా చూడాలని తెలంగాణ మేధావులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్, హరీష్‌రావు సర్వేలో పాల్గొని పార్టీపక్షాన, బలహీనవర్గాలపక్షాన సానుకూలంగా ఉన్నామని చెప్తూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. అవేమీ చేయకుండా విమర్శలకే పరిమితమయితే తెలంగాణ బలహీనవర్గాలు చూస్తూ ఊరుకోరని మంత్రి గుర్తు చేశారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఆధునిక బోధనా సామగ్రి!

### డెహ్రాడూన్‌లోని పాఠశాలలను పరిశీలించిన విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా దృష్టి లోపం గల విద్యార్థుల కోసం విద్యా విధానాలు, మౌలిక సదుపాయాలతోపాటు అభ్యాస పద్ధతులను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోనున్నారు. ఇందు కోసం ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానాలను అమలు చేస్తున్నారో తెలుసుకోవడం కోసం విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్యశాఖ అధికారులతో కలిసి డెహ్రాడూన్‌లోని కొన్ని దివ్యాంగ పాఠశాలలను పరిశీలించారు. అక్కడ అధికారులు పరిశీలించిన విధానాలు, ఆధునిక యంత్రాలున ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు గణనీయంగా దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య జేడీ వెంకట నర్సమ్మ, దారుల్షిఫా అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ మందడి వెంకట్ రెడ్డి, మలక్‌పేటలోని బి బ్లాక్ స్కూల్ ఫర్ ది బ్లైండ్‌కి చెందిన సీనియర్ టీచర్ సుపర్ణ ఈ నెల 18, 19 తేదీల్లో డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ విజువల్ డిజేబిలిటీస్ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. తెలంగాణ ప్రతినిధి బృందాన్నిఎన్ఐఈపీవీడీ ఇన్‌చార్జ్ డైరెక్టర్ అమిత్ శర్మ, డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, అధ్యాపక సభ్యులు, విద్యార్థులు స్వాగతించారు. తెలంగాణ రాష్ట్రంలో దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలు మరియు ప్రత్యేక విద్యా సంస్థలను బలోపేతం చేయడంపై విలువైన చర్చలకు దోహద పడినట్టు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో సమ్మిళిత విద్యలో సహాయ సహకారాలు, పురోగతికి మార్గం సుగమం చేస్తుందని అధికారులు ప్రకటించారు.

## కులాలు, మతాలకు అతీతంగా సాగిన శివాజీ పాలన

### ఆదర్శ పాలనను అందించిన మహాయోధుడు, బిజెపి కార్యాలయంలో ఛత్రపతి జయంతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** భారతదేశంలో శివాజీ లాంటి పరిపాలకుడు అరుదు అని, ఆయన పాలన మత, కులాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధికి మార్గదర్శకం అని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు అన్నారు. బుధ వారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బిజెపి శాసనసభ పక్ష ఉప నాయకులు పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామ చంద్రారెడ్డి, కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి అభ్యర్థి అంజిరెడ్డి, కరీంనగర్ నిజామాబాద్ ఆదిలా బాద్ మెదక్ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి మల్కా కొమరయ్య, రాష్ట్రప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్‌రావు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఒక కులానికి, మతానికి చెందిన రాజుగా కాకుండా, యావత్ భారతదేశానికే మంచి పరిపాలనా యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. నేటి రెవెన్యూ వ్యవస్థ, సివిల్ సర్వీసెస్ విధానాలు శివాజీ పరిపాలనా మోడల్ ఆధారంగా రూపుదిద్దుకున్నాయన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పాలన మానవతా విలువలకు అద్దంపడుతుందన్నారు. దేశాభివృద్ధికి ఆయన చూపిన మార్గమే స్ఫూర్తి అన్నారు. ప్రజాసేవలో నిస్వార్థమైన అంకిత భావంతో పాలనను అందించి, రాజధర్మానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. శివాజీ స్ఫూర్తితో సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యత కోసం కృషి చేశారు. అదే మార్గాన్ని అనుసరించి ప్రధాని నరేంద్రమోడీ సమర్థమైన పాలన అందిస్తున్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 19:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పుష్పాంజలి ఘటించారు. సిఎం నివాసంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు కూడా నివాళులు అర్పించారు.

## అంగరంగ వైభవంగా తిరుగుపండగ

### ఊరిలోని సమ్మక్క గుడిలో ప్రత్యేక మొక్కులు

### కిక్కిరిసిన భక్తులతో గద్దెలు

### తల్లులకు పూజారుల మొక్కులు

### వైభవంగా గుడులను అలంకరించిన ఆడబిడ్డలు

**తాడ్వాయి, 19 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** మినీజాతర అనంతరం వారానికి మేడారంలోని సమ్మక్క పూజారులు తిరుగు పండుగను నిర్వహించారు. సమ్మక్క పూజారుల అధ్యక్షులు సిద్దబోయిన జగారావు ఆధ్వర్యంలో పూజారులు, సమ్మక్క పూజారి మునెందర్ ఇంటి నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి డోలివాయిద్యాలతో గుడికి చేరుకున్నారు. గుడిలో పూజారుల కుటుంభాలన్ని పూజలు చేసి మొక్కులు సమర్పించారు . గ్రామంలోని వారంతా కోళ్లను, మేకలను తల్లులకు మొక్కారు. కొక్కెర కృష్ణ, మొనెందర్, సమ్మన్న, సురేందర్, వసంతరావు, బోజారావు, జనార్దన్ ఆడబిడ్డలు గుడిముందట రంగు, రంగుల పసుపు, కుంకుమలు పెట్టి అలంకరించారు.

**అదేవిధంగా కన్నెపెల్లిలో..** కన్నెపెల్లిలోని పూజారులు కాకసారయ్య ఆధ్వర్యంలో సారమ్మ గుడిలో మొక్కులను తీర్చుకున్నారు. అందరిని సల్లంగా సూడాలని దేవతకు మొక్కులు సమర్పించారు. కాక అమృత, కాక కీరణ్, కాక శ్యామ్, తదితరులు, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కిక్కిరిసిన భక్తులు..** మినిజాతరకు భక్తులు అధికంగా వచ్చారు. తిరుగుపండుగకు ఊహించిన విధంగా కాకుండా ఎక్కువగా భక్తులు తరలి వచ్చారు. గద్దెలపై ఊపిరాడని విధంగా భక్తులు వచ్చారు. పోలీసులు సైతంభద్రతా చర్యలను చేపట్టారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. భక్తులతొ రోడ్లన్ని నిండిపోయాయి. పొరుగు రాష్టాలకు చెందిన ప్రముఖులు వాహనాలలో మేడారం వచ్చారు.



# మహిళా శక్తి క్యాంటిన్లకు బ్యాంకు రుణాలు

### రూ.5నుంచి రూ.20లక్షల వరకు వడ్డీలేని రుణాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి,19 ప్రభాతవార్త:** మహిళలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థిక స్వాలంబన దిశగా నడిపే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళలకు కోసం మహిళా శక్తి క్యాంటిన్లు అనే ప్రత్యేక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర సచివాలయంలోనే కాకుండా, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టరేట్‌లలో, కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్‌లలో మహిళా శక్తి క్యాంటిన్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. వీటికి పలు వర్గాల నుంచి కూడా మంచి స్పందన రావడంతో వారిని మరింత ప్రోత్సహించే కార్యక్రమంలో బాగంగా వాటికి వాటికి పలు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు కూడా ఇప్పిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతి జిల్లాలో మహిళాశక్తి క్యాంటిన్లు ఉన్నాయి. హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో కూడా వీటి ఏర్పాటు జరుగుతోంది. మరిన్ని ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు దరఖాస్తుల పరిశీలన కూడా జరుగుతోంది. మహిళా శక్తి క్యాంటీన్ల వల్ల 2 రకాల ప్రయోజనాలు ఉన్నాయి. మహిళా సంఘంలోని సభ్యులు కలిసి ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసుకొని.. రోజువారీ టిఫిన్లు, భోజనాలు అమ్ముకోవచ్చు. పచ్చళ్లు, కర్రీస్ అమ్ముకోవచ్చు. ఈ క్యాంటీన్ల ఏర్పాటుకి పూర్తి ట్రైనింగ్ కూడా ఇస్తారు. అందువల్ల ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నిర్వహించుకోవచ్చు. క్రమంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ.. వడ్డీ లేని రుణాలను చిన్న మెత్తాల్లో నెలవారీ చెల్లించవచ్చు. ఇటీవల ఓ మహిళ.. సిద్ధిపేటలోనే మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించింది. ఆమె రూ.5 లక్షలకు పైగా రుణం తీసుకుని ఆ మొత్తంతో యంత్రాలు, ఫర్నిచర్, టేబుళ్ల వంటివి కొన్నదితర్వాత టిఫిన్లు, భోజనం, స్నాక్స్, పచ్చళ్లు అమ్ముతోంది. ఇప్పుడు ఆమె ఖర్చులు పోగా రోజూ రూ.3వేల దాకా లాభం సంపాదిస్తోంది. అంటే.. నెలకు రూ.90వేల దాకా లాభం వస్తోంది. అందువల్ల ఆమె ఇప్పుడు తన రుణాన్ని క్రమంగా చెల్లించడం తేలికవుతోంది. ఈ క్యాంటీన్లలో ఆహారం అత్యంత నాణ్యమైనదిగా శుచిగా, శుభ్రంగా ఉండటంతో కస్టమర్లు మళ్లీ మళ్లీ వచ్చి తింటున్నారు. ఒక క్యాంటీన్ ఏర్పాటుకి 10 లక్షల నుంచి 20 లక్షల వరకూబ్యాంకుల ద్వారా రుణం ఇప్పిస్తున్నారు. ఈ రుణానికి పూచీకత్తు అవసరం లేదు. వడ్డీ కూడా ఉండదు. ఇటీవల సిద్ధిపేటలో 3 క్యాంటీన్లకు రూ.34 లక్షలుమంజూరయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లపాటూ మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చెయించాలని నిర్ణయించుకుంది. అందువల్ల ఎవరైనా ఈ క్యాంటీన్ పెట్టాలి అనుకుంటే.. ముందుగా మెప్మా అధికారులను సంప్రదిస్తే వారు పూర్తి సమచారాన్ని అందిస్తారు. అంతే కాకుండా క్యాంటీన్‌కి రుణం ఇప్పించడం, కావాల్సిన యంత్రాలు, టేబుళ్లు, సామగ్రి అన్ని ఎలా ఎక్కడ కొనాలో చెప్పడమే కాకుండా క్యాంటీన్ ఎక్కడ పెట్టాలో సూచిస్తారు. వారు చెప్పిన చోటు కాదనుకుంటే, ఎక్కడ పెట్టాలో మహిళలు తమ నిర్ణయం చెప్పవచ్చు. ప్రభుత్వం రద్దీ ప్రాంతాల్లోనే ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుండటంతో వ్యాపారం బాగానే సాగుతోందని నిర్వహకులు చెబుతున్నారు.

# కెసిఆర్ పగటికలలు కంటున్నారు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి,19 ప్రభాత వార్త:** కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని ఆయనఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్‌కి 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుందని ప్రశ్నించారు. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ ,ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకు రాలేదన్నారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారన్న పొంగులేటి పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు.

# కేసీఆర్‌కు ప్రజాస్వామ్యమంటే విలువ లేదు

### అధికారం దరిదాపుల్లో కనబడకపోవడంతోనే ఈ అసహనం: చిట్ చాట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మాట్లాడిన మాటలకు మంత్రి పొన్నం కౌంటర్ ఇచ్చారు. బుధవారం తనను కలిసిన మీడియా వారితో కేసీఆర్ వ్యాఖ్యలపై చిట్‌చాట్ చేశారు. కేసీఆర్ పాస్ పోర్ట్ ఆఫీస్‌కు వచ్చాడు కాబట్టి ఎలాగూ హైదరాబాద్ వచ్చానని పార్టీ ఆఫీసుకెళ్లి మీటింగ్ పెట్టాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేశామన్నారు. పంట బోనస్, రైతు భరోసా పెంపు, 55 వేల ఉద్యోగాలు, డీఎస్సీ పోస్టింగ్‌లు ఇలా చెప్పుకుంటే పోతే అనేకం చేశామన్నారు. కేసీఆర్ వాఖ్యల్లో అసహనం తప్ప మరోకటి లేదని పొన్నం మండిపడ్డారు. అధికారం దరిదాపుల్లో కనబడకపోవడంతోనే కేసీఆర్‌కు ఈ అసహనమని అన్నారు. తెలంగాణ ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తారని అది పక్కా అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వాస్తవం మాట్లాడుతుంటే ..జీర్ణించుకోలేక అసహనంతో కేసీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా, తాము ఇచ్చిన హామీలను సైతం అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా సహాకరిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలసి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తమిళనాడు తరహాలో అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలసి రావాలన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తామని.. అందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ కూడా కలసి రావాల్సిందేనని మంత్రి హితవు పలికారు.

# విఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** విఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఏ జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసిందని.. ఆ జీవోల ప్రకారం 20,555 మంది వీఆర్ఏలో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్‌గా, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్‌గా, పదవ తరగతిలోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్‌గా, రెవెన్యూ శాఖతోపాటు మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసిందని వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. 3,797 మంది విఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని చాడ పేర్కొన్నారు. 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలు చేస్తున్నారని... వయస్సు పైబడి అనారోగ్యం పాలైనా, తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్ఎలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. నూతన ప్రజా ప్రభుత్వంలో వయస్సు పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి దళిత, బలహీన వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల విఆర్ఎల కుటుంబాలను ఆదుకోవాలని చాడ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలి

### చలో విద్యుత్ సౌధకు సంపూర్ణ మద్దతు


### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని వారు నిర్వహించ తలపెట్టిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్పష్టం చేశారు. విద్యుత్తు ఆర్టిజన్స్‌ను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసి ఆధ్వర్యంలో నేడు(ఫిబ్రవరి 20న) చేపట్టనున్న చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లలో సుమారు 20వేల మంది విద్యుత్తు ఆర్టిజన్స్ గత 7 సంవత్సరాలుగా పని చేస్తున్నారని కార్మి కులందరూ గతంలో 15 నుంచి 20 సంవత్స రాలపాటు విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారని గుర్తు చేవారు. ఒకే సంస్థ, ఒకే సర్వీస్ రూల్ పద్ధతి అనుసరించి ఇప్పటికే వారిని కన్వర్షన్ చేయాల్సి ఉన్నదని.. ఈ 20వేల మందికి కన్వర్షన్ ఇవ్వడం వలన ప్రభుత్వంపైనగానీ, యాజమాన్యంపైనగానీ ఎటువంటి ఆర్థిక భారం పడదన్నారు. ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని కోరుతూ గత 5నెలలుగా ముఖ్య మంత్రి, మంత్రులకు, అధికారులకు వినతిపత్రా లతో పాటు పలు రకాల పోరాటాలు చేస్తున్నా రని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో ఛలో విద్యుత్ సౌధకు పిలుపునిచ్చా రని జాన్ వెస్లీ తెలిపారు. వారి సమస్యల తీవ్రతను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని తక్షణమే స్పందించి దీర్ఘకాలంగా విద్యుత్తు విభాగంలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేసేందుకు ట్రాన్స్‌కో యాజమాన్యానికి తగు ఆదేశాలివ్వాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# అర్హులకు నిత్యావసర సరుకుల పంపిణీకి చర్యలు

### రాష్ట్ర పౌర సరఫరాలశాఖ ముఖ్యకార్యదర్శి డి.ఎస్. చౌహాన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులకు నిత్యావసర సరుకులను సజావుగా పంపిణీ జరిగేలా ప్రత్యేక దృష్టికి సారిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి , కమీషనర్ డిఎస్. చౌహాన్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని అజామాబాద్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రపౌర సరఫరాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూత నంగా సర్కిల్ 4, 6ఎంఎల్ఎస్ పాయింట్స్ కింద పునరుద్ధరించిన గోడౌన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఎస్. చౌహాన్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుతమున్న గోడౌన్స్ సామర్థ్యాన్ని 1400మెట్రిక్ టన్నుల నుండి 2100 మెట్రిక్ టన్నులవరకు నిల్వ సామర్థ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. గతంలో ఉన్న గోడౌన్‌ల స్థానంలో పూర్తిగా ఆధునీకరించడం జరిగిందన్నారు. ప్రతినెల హైదరాబాద్‌జిల్లాకు 6.39 లక్షలరేషన్ కార్డులదారులకు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా 23.60 మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం అవుతుందన్నారు. బియ్యంతో పాటు 2,300 మెట్రిక్ టన్నుల గోధుమలు, 27 మెట్రిక్ టన్నుల చక్కెరను ప్రతినెలా పిడిఎస్ కింద లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కార్పొరేషన్ నెలకు 700 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సర ఫరా చేస్తున్నామని తెలిపారు. నెలవారీ కేటా యింపు ప్రకారం సమీపంలోని మిగులు సేకరణ జిల్లాల నుండి నిల్వలను ఎత్తివేయడం ద్వారా బియ్యం అవసరాన్ని తీర్చుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. నిత్యావసర వస్తువులను నిల్వ చేయడానికి హైదరాబాద్ జిల్లాలో కార్పొరేషన్ 9 ఎంఎల్ఎస్ పాయింట్లను నిర్వహిస్తుందాని ఇందులో సర్కిల్ । (ఎల్‌బి నగర్) నాలుగు, ఆరు పాయింట్లు (అజామాబాద్) కార్పొరేషన్ యాజమాన్యంలోని గోడౌన్‌లలో నిర్వహించబడుతున్నాయని, మిగిలిన 6 ఎంఎల్ఎస్ పాయింట్లు అద్దె గోడౌన్‌లలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పౌర సరఫరాలశాఖ డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ప్రియాంక అలా, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ ఎక్స్ ఆఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి. ఫణీంద్ర రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఆధునీకరించిన స్టాక్ పాయింట్లను ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి , కమిషనర్ డి ఎస్. చౌహాన్ , చిత్రంలో డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, అధికారులు డాక్టర్ ప్రియాంక అలా, జి. ఫణీంద్ర రెడ్డి

## ఐదు సంవత్సరాల వరకు ఉప ఎన్నికలు రావు

### కేసీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నాయని, అయితే ఐదు సంవత్సరాల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదన్నారు. అందుకే కెసిఆర్ ఇలాంటి మెసేజ్‌లు ఇస్తున్నాడన్నారు. ఫాంహౌస్ నుండి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నాడని, కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కెసిఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది అంటున్నాడని, ఆయనకు చిత్త శుద్దే లేదన్నారు. చిత్త శుద్ధి ఉంటే అపొజిషన్ లీడర్‌గా అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారన్నారు.

## 15 నెలల తరువాత ప్రజలు గుర్తుకు వచ్చారా?

### టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** 15 నెలల తరువాత మాజీ సిఎం కెసిఆర్‌కు ప్రజలు గుర్తుకు వచ్చారా? అంటూ టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రజల గొంతుకగా మాట్లాడుతారని ఆశించాం కానీ మాట్లాడలేదన్నారు. బిజెపి పార్టీ లోపాయికారి ఒప్పందంతోనే ఎంఎల్సీ ఎన్నికల్లో పోటీచేయలేదన్నారు. ప్రభుత్వం ప్రాతిష్ఠాత్మికగా కులగణన చేస్తే కనీసం కెసిఆర్ స్పందన లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించడంలో పూర్తి విఫలం అయ్యారన్నారు. కెసిఆర్‌ను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. తెలంగాణ రాష్టంను పది ఏళ్లు స్వంత ఆస్తిలాగా వ్యవహరించారని అన్నారు. కెసిఆర్ ప్రజల కోసం సలహాలు సూచనలు ప్రభుత్వం కోరిన స్పందన లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. వచ్చే పది ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు.

## తెలంగాణకు రావాల్సిన వాటా, హక్కులపై మాట్లాడండి

### ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణకి రావాల్సిన వాటా.. హక్కుల్ని కేంద్రం నుంచి తీసుకువచ్చి మాట్లాడాలని, మీ బాధ్యత ఎంత వరకు నెరవేర్చారో చెప్పి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలని ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్ అన్నారు. బుధవారం ఈటెల రాజేందర్ కాషాయ బుక్‌పై బల్మూరి వెంకట్ స్పందించి మాట్లాడారు. ఐఎఎస్, ఐపిఎస్‌లను వారి పని వారు సరిగ్గా చేయండని సిఎం చెప్పారని, అయితే దాన్ని కూడా ఈటెల దానిని కూడా తప్పు పడుతున్నారన్నారు. మీ చిట్టాలు, అక్రమాలు బయట పడతాయనే భయంతో మీరు ఇలా మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీతో హరీష్ రావు, కెటిఆర్‌లతో లోపాయికారి ఒప్పందం చేసుకుంది మీరు అన్నారు. చిత్తశుద్ధి ఉంటే బిజెపి పదేళ్లలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలలో ఎన్ని కోట్లు ఇచ్చారో గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాలన్నారు.

## మాజీ కౌన్సిలర్ భర్తను హతమార్చిన గుర్తు తెలియని దుండగులు..

**భూపాలపల్లి క్రైమ్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. భూపాలపల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త నాగవెల్లి రాజా లింగమూర్తిని బుధవారం రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆయన గతంలో నాకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థపై జిల్లా కోర్టులో కేసులు వేశారు. ఆయనపై గతంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదై జైలు జీవితం కూడా గడిపాడు.

**దోషులను కఠినంగా శిక్షించాలి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు:** ఇది సరైన సంప్రదాయంకాదు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న. దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరుతున్నామన్నారు.

# లిథియం ట్రయాంగిల్‌లో భాగమైన అర్జెంటీనా తోడ్పాటు అవసరం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### భారత్-అర్జెంటీనా మధ్య కీలక ఒప్పందం



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో భారత్, అర్జెంటీనా దేశాల మధ్య బుధవారం ఢిల్లీలో కీలక ఒప్పందం దృశ్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వలో ఎంతో కీలకమైన మినరల్స్ ఖనిజాలపై భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా లిథియం ట్రయాంగిల్‌లో భాగమైన అర్జెంటీనా తోడ్పాటు అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో అర్జెంటీనాతో పరస్పర సహకారంతో పనిచేసేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. లిథియం ఎక్స్ ప్లోరేషన్‌తో పాటు, గనుల రంగంలో పరస్పర సహకారం విషయంలో భారత్, అర్జెంటీనా దేశాల మధ్య బుధవారం ఢిల్లీలో కీలక ఒప్పందం జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, అర్జెంటీనాలోని కెటమార్కా గవర్నర్ రౌల్ అలెజాండ్రో జలీల్‌ల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. కేంద్ర గనుల శాఖకు చెందిన పిఎస్‌యు, మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్, అర్జెంటీనాలోని కెటమార్కా ప్రోవిన్షియల్ ప్రభుత్వం మధ్య ఈ కీలకమైన అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో క్రిటికల్ మినరల్స్ విషయంలో వనరుల అభివృద్ధి, మినరల్స్ ఎక్స్‌ప్లోరేషన్ అంశాల్లో పరస్పర సహకారం అందించుకోవడం మరింత సులభం కానుంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కెటమార్కా గవర్నర్ జలీల్ మధ్య ఇరుదేశాలకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన చర్చ జరిగింది. ఇప్పటికే భారతదేశ ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాబిల్, పలు ప్రయివేట్ సంస్థలు అర్జెంటీనాలో లిథియం ఎక్స్‌ప్లోరేషన్ ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న 45 ఏళ్లలో మైనింగ్ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుందని కిషన్ రెడ్డి తెలియజేశారు. అనంతరం కెటమార్కా గవర్నర్ మాట్లాడుతూ తమ దేశంలో గనుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని భారత కంపెనీలను ఆహ్వానించారు. ఇందుకోసం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. పెట్టుబడులకు అవకాశాలు, దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు, క్రిటికల్ మినరల్స్ విషయంలో జాయింట్ వెంచర్లతోపాటు తదితర అంశాలపై ఇరు పక్షాలు లోతుగా చర్చించాయి. ఇరుదేశాలకు లాభం చేకూరేలా పాలసీ విధివిధానాలు, నియంత్రణ తీరు, సుస్థిరమైన మైనింగ్ వంటి అంశాలు కూడా చర్చించారు. తాజా ఒప్పందంతో క్రిటికల్ మినరల్స్ రంగంలో భారత్, అర్జెంటీనా మధ్య సత్సంబంధాలను మరింత మెరుగుపరుచుకు నేందుకు బాటలు పడనున్నాయి. ఈ ఒప్పందంతో లిథియం అన్వేషణలో పురోగతి, వనరుల లభ్యతతో పాటు లాటిన్ అమెరికాలోని మైనింగ్ రంగంలో భారత్ కంపెనీలకు సరికొత్త అవకా శాలకు దారులు తెరుచుకున్నాయి.



# ఎల్ఐసి స్మార్ట్ పెన్షన్ ప్లాన్ విడుదల చేసిన జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్

**హైద్రాబాద్, ఫిబ్రవరి,19 ప్రభాతవార్త :** ఎల్ఐసి వినియోగదారులు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి మరింత చేరువయ్యేందుకు ఎల్ఐసి స్మార్ట్ ప్లాన్ ( 879)జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ బుధవారం హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ పెన్షన్ ప్లాన్ (ప్లాన్ నంబర్: 879), వినియోగదారులు తమత అవసరాలను సులభంగా తీర్చుకోవచ్చని తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి ఎల్ఐసి తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో అభివృద్ధి, విస్తరణపై నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. సురక్షితమైన పదవీ విరమణ, పెన్షన్ ప్లాన్‌ల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ పెన్షన్ ప్లాన్ ప్రత్యేకంగా గృహ మార్కెట్ కోసం రూపొందించినట్లు తెలిపారు. ఈ పెన్షన్ ప్లాన్‌లో స్వయంగా కాని, లేదా జీవిత భాగస్వామి కోసం, తోబుట్టువులు, తల్లిదండ్రుల వంశపారంపర్యంగా ఉన్న ఇద్దరు వారసులు/అత్తమామల కోసం యాన్యుటీ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు.75 ఏళ్లు నిండినప్పుడు లేదా ఆ తర్వాత ఎప్పుడైనా కొనుగోలు ధరలో కొంత శాతాన్ని తిరిగి పొందే అవకాశం కూడా ఉందన్నారు.18 ఏళ్లు , అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ వ్యక్తి కూడా ఈ పాలసీని కనీసం ఒక లక్ష రూపాయల ప్రీమియంతో తీసుకోవచ్చుని, ఈ ప్రీమియంకు గరిష్ట పరిమితి లేదన్నారు.. ఈ ఉత్పత్తి యజమాని స్పాన్సర్ చేసిన గ్రూప్ సూపర్‌యాన్యుయేషన్ పథకాల కింద గ్రూప్ కస్టమర్లకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పదవీ విరమణ కోసం పొదుపు చేసేందుకు సులభమైన,సురక్షితమైన పద్ధతిని అందించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి గోపకుమార్, ఆర్ఎల్ఎన్ స్వామి, జిబివి రామయ్య, కె. అరుణ్, వి. చంద్రశేఖరరావు, ప్రసాదరావు, కెవి సత్యవాణి మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దగట్టుకు ఇక పెద్దపీట

**రూ. 60 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు**

**ఘాట్ రోడ్డు , గెస్ట్ హౌస్ నిర్మిస్తాం**

**వచ్చేజాతరనాటికి అన్నిహంగులు: మంత్రి కోమటి రెడ్డి**



పెద్దగట్టు జాతరలో డోలు వాయిస్తున్న మంత్రికోమటి రెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):** సూర్యాపేట జిల్లాలోని దురాజ్పల్లిలో ఉన్న శ్రీ లింగమంతుల స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వము కట్టుబడి ఉందని రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర కావడంతో ప్రభుత్వము ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్దగట్టు జాతరను సందర్శించిన అనంతరం మాట్లాడారు. 60 కోట్ల రూపాయలతో దురాజ్పల్లి పెద్దగట్టు జాతరకు ఘాట్ రోడ్డు, గెస్ట్ హౌస్ లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మేడారం జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతర పెద్దగట్టు అని పేర్కొన్నారు. తెలం గాణలో మంచిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లిని మంత్రి కోమటిరెడ్డి వేడుకున్నారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఇకముందు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి వచ్చే జాతర నాటికి సకల హంగులు కల్పిస్తామన్నారు. మహి మాన్విత జాతర పెద్దగట్టు అని పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వము ఏర్పడిందన్నారు. పేదవారికి ఇల్లు కట్టించే శక్తిని ప్రసాదించాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణ దోపిడీకి గురైందని ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారని కోమటిరెడ్డి గుర్తు చేశారు. ఎస్ ఎల్ బి సి బ్రాహ్మణ వెల్లంల శ్రీరామ్ సాగర్ కాలువలు తీయలేదని సూర్యాపేటకు వాటర్ ఇవ్వలేదని గంధ మల్ల ప్రాజెక్టు పూర్తి చేయక ఆలేరు ఎండబెట్టారని టీఆర్ఎస్ పై ఆయన ధ్వజమెత్తారు. పదేళ్ల కాలంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుటుంబము అధికారంలో ఉన్నప్పుడు ఆస్ట్రేలియా అమెరికా లండన్ లో కాకుండా దురాజ్పల్లిలో ఎందుకు బోనమెత్తలేదని ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక దురాజ్పల్లి గుర్తుకొచ్చిందా అని అన్నారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కష్టాన్ని గుర్తించి ఆనాటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి తుంగతుర్తి సూర్యాపేటకు నీళ్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు లేకుండా కేవలం పాత ప్రాజెక్టులతోనే రికార్డ్ స్థాయిలో కోటి 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వానాకాలంలో పండించినట్లు తెలిపారు. 70 శాతం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. భారత రాష్ట్ర సమితి అభివృద్ధి చేస్తే 11 సీట్లలో డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఎందుకు ఏర్పడుతుందన్నారు. రెండు పార్లమెంట్ స్థానాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ మెజార్టీ సాధించామన్నారు. లక్ష రుణమాఫీని చేసి చూపించమన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రగతి భవన్లో విందు భోజనం ఏర్పాటు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ముచ్చు మరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు తెలంగాణ నీళ్లను కానుకగా ఇచ్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి 88 వేల క్యూసెక్కుల నీళ్లను తీసుకుపోయేందుకు జగన్తో కలిసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. శ్రీశైలం నాగార్జునసాగర్ ను కూడా ఎండబెట్టింది కేసీఆర్ అని అన్నారు. నల్లగొండలో బంగారు కొండను చేసే టన్నెల్ బోరింగ్ మిషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను అమెరికాకు పంపించిన విషయాన్ని కోమటిరెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ ది దొంగ దీక్ష అని తాను నల్లగొండ సెంటర్లో నిరాహార దీక్ష చేస్తే చనిపోతానని గత ప్రభుత్వము భయపడి తనను అరెస్టు చేసిందని కోమటిరెడ్డి అన్నారు. కెసిఆర్ ఎలక్షన్ బై ఎలక్షన్ కలెక్షన్ చేసిందు తప్ప నిజాయితీగా ఏనాడు తెలంగాణ కోసం పోట్లాడలేదన్నారు. సోనియా గాంధీ త్యాగ ఫలితంగా కాంగ్రెస్ నాయకుల పోరాటంతో తెలంగాణ వచ్చిందన్నారు. కెసిఆర్ కు నిజాయితీ ఉంటే ఎవరిది నిజమైన దీక్ష బహిరంగంగా చెప్పాలన్నారు. చేప పిల్లలు మేక పిల్లలు ఇచ్చి సంక్షేమమని ప్రజల్ని నమ్మించి కెసిఆర్ మాత్రం ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు దోచుకున్నాడని కోమటిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వము నిరుద్యోగులను మోసం చేయగా కాంగ్రెస్ ప్రభుత్వము నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలన మెచ్చుకొని దావోస్లో 1,72,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఇక కేటీఆర్ హరీష్ రావు లను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తాను ఉద్యమం చేస్తున్నప్పుడు కేటీఆర్ అమెరికాలో ఉన్నాడన్నారు. కాంగ్రెస్ అందర్నీ కలుపుకుపోయే సెక్యులర్ పార్టీ అని కులాలు, మతాల పేరుతో విడగొట్టే పార్టీ కాదన్నారు. బీసీ అధ్యక్షుని తొలగించిన బిజెపి బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దురాజ్పల్లి జాతరకు సెలవు ప్రకటించామని రంజాన్ కూడా ఇస్తామన్నారు. రానున్న 20 సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. లింగమంతుల స్వామి ఆశీర్వాదము రాష్ట్ర ప్రజలపై ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నాయకులు సర్వోత్తమ్ రెడ్డి వేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కొనుగోలు చేయాలి

## ఆందోళనలో రైతులు: కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అంతర్జాతీయ విపణిలో చోటుచేసుకొన్న పరిణామాల నేపథ్యంలో మిర్చి ధరలు తగ్గడంతో రాష్ట్రంలో మిర్చి రైతుల ఆందోళనలో ఉన్నారని వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మిర్చి రైతుల శ్రేయస్సు కోసం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి వివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను నాఫెడ్ ద్వారా మార్కెట్ ధరలకు ఎండు మిర్చిని కొనుగోలు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆధార్ ప్రామాణికత సమస్య వలన పత్తి సేకరణ నిలిచిపోయిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుని, నిలిచిపోయిన పత్తి కొనుగోళ్ల ప్రక్రియను, వెంటనే పునరుద్ధరించాలని కేంద్ర జౌళిశాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. కాగా రాష్ట్రంలో పసుపు రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులు తమ దృష్టికి వచ్చాయని వీటిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్లో ప్రత్యక్ష కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వెంటనే కొనుగోళ్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పసుపు రైతులు అందరు గరిష్ట మద్దతు ధర పొందేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.

**చేనేత బలోపేతానికి చర్యలు**

చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి నాగేశ్వరావు తెలిపారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడు ఇందుకు అనుగుణంగా శిక్షణలు ఏర్పాటుచేయడంతో పాటు, తయారైన చేనేత వస్త్రాలకు వాల్యుఎడిషన్ చేపట్టి మార్కెట్‌లో డిమాండ్ పెరిగే విధంగా చూడాలన్నారు. మార్కెటింగ్ కోసం ఈ కామర్స్ సంస్థలతో ఒప్పందాలకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో చేపడుతున్న మార్కెటింగ్ పద్ధతులను కూడా పరిశీలించాలన్నారు.

# పీక్‌కు కరెంటు వినియోగం: రికార్డు స్థాయిలో 16058 మెగావాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఇంకా వేసవి తీవ్రత పెరగకుండానే తెలంగాణలో కరెంటు వినియోగం పీక్ స్టేజికి చేరింది. రోజు రోజులకూ రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర విద్యుత్తు డిమాండ్ బుధవారం ఉదయం రికార్డు స్థాయిలో నమోదైంది. ఇందులో భాంగా బుధవారం ఉదయం 07:55 గంటలకు 16058 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండు నమోదైంది. గత ఏడాది ఇదే నెల 10వ తేదీన నమోదయిన 15998 మెగావాట్ల డిమాండ్‌ను అధిగమించడం జరిగింది. గత ఏడాది మార్చి 8వ తేదీన నమోదయిన అత్యధిక విద్యుత్ డిమాండు 15623 మెగావాట్లు కాగా, దీన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీనే తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లు అధిగమించాయి. అనూహ్యంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండు నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనికి సంబంధించి డిప్యూటీ సీఎం మంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ సంస్థల సీఎండీలతో సరఫరా పరిస్థితిని సమీక్షి ంచారు. భారీ స్థాయిలో నమోదవుతున్న విద్యుత్ డిమాండును దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది వేసవి కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా విద్యుత్ సంస్థలు దీటుగా ఎదుర్కోవాలని సూచించారు. డిమాండు ఎంతగా పెరిగినా దానికి తగ్గట్టు విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో ఈ ఏడాది వేసవి ఎండల తీవ్రత ముందుగానే పెరిగిపోవడం, భూగర్భ జలాల వినియోగం పెరుగుతుండట, జల వనరుల్లో నీటి నిల్వలు వేగంగా తరిగిపోతున్న నేపథ్యంతో పాటు, ప్రస్తుత యాసంగి వ్యవసాయ సీజన్‌కు సంబంధించి విద్యుత్తు డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోతుంది.

**మరింత పెరగనున్న డిమాండ్: ఎస్పీడీసీఎల్ సిఎండి ఫరూఖీ:** గత ఏడాది విద్యుత్తు వినియోగ రికార్డులన్ని ఈ మాసంలో అధిగమించిన తీరు చూస్తే మునుముందు విద్యుత్తు వినియోగ డిమాండ్ మరిన్ని కొత్త రికార్డులు సృష్టిస్తుందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.

ఈ సీజన్లో తాము ఆశించినట్లుగానే డిమాండ్, వినియోగాలు నమోదవుతున్నాయని, యాసంగి సీజన్ మరియు ఎండా కాలం ప్రభావం వలన రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ అదనపు డిమాండ్ లు తట్టుకునేందుకు గాను, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు, పవర్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాయి పెంపు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, ఫీడర్ల విభజన వంటి పనులు చేయడం జరిగిందని వెల్లడించారు.

# దాజీనగర్ ప్రభుత్వ పాఠశాల పరిస్థితిపై సిఎం రేవంత్‌రెడ్డి ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి19:** బడి షెడ్డులో సగం..గుడిలో సగం అంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పందించారు. అదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టిసావర్గాం పంచాయతీ దుబ్బగూడలో దాజీనగర్ ప్రభుత్వ పాఠశాల పరిస్థితిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. కనీస వసతులు లేని చోట తరగతి గదుల నిర్వహణపై ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వెంటనే స్థానికంగా అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనంలో పాఠశాల నిర్వాహణ ఏర్పాటు చేయాలని విద్యాశాఖా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పూర్తి నివేదిక తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత దుబ్బగూడ పాఠశాలకు సంబంధించి శాశ్వత ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంలో ఎపి టాప్

## రాష్ట్రంలో 27,105 ఆలయాలున్నాయి.. సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత: ఐటి సిఎక్స్ ముగింపు సదస్సులో మంత్రి లోకేష్



బుధవారం తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్‌ఫో 2025 ముగింపుసదస్సులో మంత్రి లోకేష్

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశంలో హిందూ సంస్కృతిలో ఆలయాలు, పండుగలు,పూజలు కీలకమైన భాగమని, ఇది మనజీవన విధానమని రాష్ట్రమంత్రి నారాలోకేశ్ తెలిపారు. దీన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత సాంకేతికత, కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని భక్తి తత్త్వం తెలియజేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా వారి ప్రయోగం విజయవంతం కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో, తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందురోజు పూజలు చేస్తారని ఆయన గుర్తుచేశారు. నమ్మకం మాత్రమేగాక ఇదొక విజయమన్నారు. అందుకే ప్రజల్లో భక్తిభావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలని సూచించారు. తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్ ఫో(ఐటిసిఎక్స్)2025 ముగింపుసదస్సు బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా రాష్ట్రమంత్రి నారాలోకేశ్ హాజరై ఆధ్యాత్మికత, భక్తిభావం, ఆలయాల ప్రాశస్త్యం గురించి చక్కగా వివరించారు. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఆలయాల పాలనావ్యవస్థను ఆధునీకరించడంలో రాష్ట్రప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సానుకూల నాయకత్వం, పరివర్తనాత్మక మార్పును తీసుకురాగలదనడానికి ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నిదర్శనమన్నారు. వేంకటేశ్వర నిత్యఅన్నదాన పథకాన్ని తిరుమలలో 1985లో ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఈ పథ కాన్ని రామారావు కోటి కార్పస్ ఫండ్‌తో ప్రతిరోజూ 2వేలమంది యాత్రికులకు అన్నదానంతో ప్రారంభించారన్నారు. 2001లో చంద్రబాబు ప్రాణదానం ట్రస్ట్ ఏర్పాటుచేసి, ఔట్‌ఫేషెంట్, ఇన్‌ఫేషెంట్ చికిత్సలు, శస్త్రచికిత్సలు, మందులు, భోజనం వంటి సదు పాయాలను ఈ ట్రస్ట్ అందిస్తోందన్నారు. ప్రస్తుతం 440 కోట్లతో ఈ ట్రస్ట్ విస్తృతమైన సేవలందింస్తోందన్నారు.

**ఆధ్యాత్మిక పర్యాటకరంగంలో అగ్రగామి:**

గ్లోబల్ ఆలయాల నిర్వహణ వ్యవస్థ,విధాన రూపకర్తలు, నిపుణులను ఒకేచోట చేర్చడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. మొన్న ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద జరిగిన పవిత్ర మహాకుంభమేళాకు హాజరైనందుకు నేను ఎంతో ఆనందించానన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికంగానేగాక ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా అందిపుచ్చుకోవ డంలో ముందున్నాయనడానికి ఐటిసిఎక్స్ నిదర్శనమన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం, టెంపుల్ టూరిజంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఏటా 36-40 మిలియన్ల మంది యాత్రికులు సందర్శిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 27,105 ఆలయాలు నిలయంగా ఉందన్నారు.

# ప్రజారోగ్య వైద్యులకు ప్రమోషన్స్‌ను ఇవ్వాలి, జిఓ 142ను సవరించాలి

## మంత్రి దామోద రాజనరసింహాకు ప్రభుత్వ వైద్యుల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిది హైదరాబాద్, ఫిబ్రవరి19:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందించే సేవల బలోపేతంపై చర్చించారు. ప్రభుత్వ వైద్యుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యుల సంఘం ప్రతినిధులు జీవో ఎంఎస్ నెంబర్ 142 లోని లోపాలను వెంటనే సరిదిద్దాలని వైద్యుల సంఘం నేతలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ప్రతి జిల్లాకు డిఎంహెచ్ఓ పోస్టులను మంజూరు చేయాలని ఈ సమావేశంలో కోరారు. 33 జిల్లాలలో 66 సివిల్ సర్జన్ జనరల్ లైవ్ పోస్టులు (33 డిఎంహెచ్ఓ : 33 అడిషనల్ డిఎంహెచ్ఓ) మంజూరు చేయాలని మంత్రికి వివరించారు. ప్రజారోగ్య వైద్యులకు ప్రమోషన్స్ ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం పోస్టుల సంఖ్యను పెంచాలన్నారు. క్యాడర్ స్ట్రెంత్ ద్వారా సివిల్ సర్జన్ ప్రమోషన్స్ వర్టికల్ సీనియార్టీ ప్రకారం (జనరల్ లైన్) ఇవ్వాలని కోరారు. డెంటల్ డాక్టర్స్ ను ప్రజారోగ్య విభాగంలో కొనసాగించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ గ్రేడ్ సర్వీసెస్‌గా మార్చాలని మంత్రిని కోరారు.

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు చేసిన పలు విజ్ఞప్తులపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ డాక్టర్ల సమస్యల పరిష్కారంపై నివేదిక సమర్పించాలని మంత్రి ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినాను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రజా ఆరోగ్య ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, డైరెక్టర్ హెల్త్ డాక్టర్ రవీందర్, టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ వాణిలతో పాటు తెలంగాణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎపిలో బతకలేని రైతు

## కర్షకుల కష్టాలను పట్టించుకోని ఎపి సిఎం చంద్రబాబు

### గుంటూరు మిర్చియార్డులో రైతుల కష్టాలను పరిశీలించిన మాజీ సిఎం జగన్

### 'కోడ్' ఉల్లంఘించారని జగన్ సహా పలువురిపై కేసులు నమోదు

**గుంటూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ప్రతినిధి, :** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గుంటూరులోని మిర్చి యార్డులో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్న రైతులతో మాట్లాడేందుకు అదే విధంగా వారి సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం గుంటూరు మిర్చి యార్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి శ్రేణులు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ వారికి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. జగన్ మిర్చి యార్డ్ లోకి వెళ్లి అక్కడి రైతులకు కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన మిర్చి పంటకు కనీసం రూ.10 నుంచి రూ.11 వేల గిట్టుబాటు ధర కూడా రావడం లేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.21 నుంచి రూ.27వేల వరకు గిట్టుబాటు ధర కల్పించామని గుర్తుచేశారు. గిట్టుబాటు ధర లభించక మిర్చి రైతులు విలవిల్లాడిపోతున్నారని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని విధాల విఫలమైందన్నారు.

బుధ వారం గుంటూరు మిర్చి యా ర్డులో రైతులతో మాట్లా డుతున్న మాజీ సిఎం జగన్



# ‘సంతాన ప్రాప్తిరస్తు’ నుంచి క్యారెక్టర్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై



మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్‌తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి అభినవ్ గోమటం నటించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సుబ్బు క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా మాట్రిమోని ప్రొఫైల్స్ ఉన్న ఫ్రస్టేటెడ్ అన్ మారీడ్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు పాత్రలో అభినవ్ గోమటం ప్రేక్షకుల్ని నవ్వించబోతు న్నారు. సుబ్బు ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో కామెడీ పండించిందో థియేటర్స్‌లో చూడాల్సిందే. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్: డైరెక్టర్: సంజీవ్ రెడ్డి, ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మహి రెడ్డి పండుగుల, డైలాగ్స్: కల్యాణ్ రాఘవ్ కొరియోగ్రాఫర్: లక్ష్మణ్ కాళహస్తి, కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ, పబ్లిసిటీ డిజైన్: మాయాబజార్ డిజిటల్: హౌస్ ఫుల్ డిజిటల్ పీఆర్ ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).

# ‘మజాకా’ ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా ‘మజాకా’కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఈ సినిమా చేయడానికి మిమ్మని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

ప్రసన్న ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్ టైనింగ్‌గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషేంట్‌గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్‌కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను. **సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే?**

సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ గారికి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ, చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్‌లో అలాంటి సీన్ చూడాలేదు అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్‌లో అందరూ ఎనర్జిటిక్ గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్‌లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. **త్రినాథ్ రావు సినిమాలు ఎంటర్టైనింగ్‌గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?** ఫుల్ ఎంటర్ టైనింగ్‌గా వుండబోతోంది. లాట్స్ అఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్‌గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్‌తో తన రిలేషన్ షిప్?.. ఇలా చాలా ఇంట్రస్టింగ్‌గా వుంటుంది. నా క్యారెక్టర్ ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తా. ఆడియన్స్ కి నచ్చుతుందనే నమ్మకం వుంది. **అన్షుతో యాక్ట్‌చేయడం ఎలా అనిపించింది?**

తను చాలా పాజిటివ్ పర్సన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కం బ్యాక్ గురించి నేనూ ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. **సాంగ్స్ షూటింగ్స్ ఎలా జరిగాయి?** సాంగ్స్‌ని చాలా ఎంజాయ్ చేశాను. సాంగ్స్ అద్భుతంగా వచ్చాయి. పాటలన్నీటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. రావులమ్మ పాట రాబోతోంది. ఆ పాట కూడా చాలా బావొచ్చింది. **డైరెక్టర్ త్రినాథ్ రావుగురించి?** ఆయన చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు. అందరినీ అదే ఎనర్జీతో ఉంచుతారు. టీం అంతా చాలా పాజిటివ్‌గా వుంటారు. ప్రతిరోజు ఒక పండగలా వుంటుంది.




# ‘దీక్ష’ రిలీజ్‌కు రెడీ

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష, ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంషూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతి వృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నాము. చాలా అందమైన



లొకేషన్స్‌లో, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగావచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రంఅవుతుంది. లవ్ యాక్షన్‌తో పాటు మైథలాజికల్‌ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. హీరో[శ్రీహరిని గుర్తుచేసేలా కిరణ్ నటన ఉంటుంది. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదర గొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు.

# నా సరదా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు: ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్




ఇటీవల "డ్రాగన్" సినిమా ఈవెంట్‌లో తాను తెలుగు హీరోయిన్స్ గురించి సరదాగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. తాను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేశానని, 12, 13 మంది తెలుగు హీరోయిన్స్‌తో పనిచేశానని ఆయన అన్నారు. ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో తానూ ఒకరని, హీరోయిన్స్‌తో పాటు చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్ కేఎన్ తెలిపారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ, డ్రాగన్ సినిమా ఈవెంట్‌లో తెలుగు అమ్మాయిల గురించి నేను జోక్ చేస్తూ మాట్లాడిన మాటలను స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. తెలుగు అమ్మాయిలతో నేను పనిచేయను, తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వొద్దు, తెలుగు అమ్మాయిలతో ఇబ్బందులు అని నేను అన్నట్లు హెడ్డింగ్స్ పెట్టి కొన్ని వెబ్ సైట్స్, యూట్యూబ్ ఛానెల్స్ తప్పుగా ప్రచారం చేస్తున్నాయి. నేను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను (రష్మి, ఆనంది ఈ రోజుల్లో, మానస రొమాన్స్, ప్రియాంక జవాల్కర్ టాక్సీవాలా, హారిక (సంతోష్ శోభన్ అప్ కమింగ్ మూవీ), ఐశ్వర్య (అప్ కమింగ్ మూవీ), కుషిత(3 రోజెస్) హీరోయిన్స్‌గా పరిచయం చేశాను, ఇషా రెబ్బా, ప్రియా వడ్లమాని, ఇనయా వంటి 12, 13 మంది తెలుగు హీరోయిన్స్‌తో పని చేశాను. నేను వర్క్ చేసిన వారిలో 80 పర్సెంట్ తెలుగు అమ్మాయిలే. ఇటీవల కాలంలో ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో నేనూ ఒకరిని. హీరోయిన్స్‌గానే కాదు డైరెక్షన్, రైటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్ట్ డైరెక్టర్..ఇలా చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. త్వరలోనే ఆ టార్గెట్ రీచ్ అవుతాను. నేను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను. నేను ఇప్పుడు చేస్తున్న మూడు సినిమాల్లో తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్‌గా నటిస్తు న్నారు. అలాగే ఆర్ట్ డైరెక్టర్, ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్, రైటర్‌గా కూడా తెలుగు అమ్మాయిలనే తీసుకున్నాం. నేను నిర్మించేచిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను అన్నారు.

# ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ మూవీ సెన్సార్ పూర్తి

పీపుల్స్ స్టార్‌సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకాహ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్, సాంగ్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్‌ల కొలాబరేషన్‌లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్,అన్షు కీలక పాత్రల్లో నటించారు. తాజాగా మజాకా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్ వుంది, హెల్తీ కామెడీ, ఎంటర్టైన్మెంట్ చాలా బావుందని సెన్సార్ సభ్యులు మూవీటీమ్‌కి వారి రెస్పాన్స్‌ని తెలియజేశారు. మేకర్స్ ఈసినిమా నుంచి పగిలి సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈపాటని మాస్‌డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్‌చేశారు. మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పవర్ ఫుల్ వోకల్స్ పాడిన ఈ సాంగ్‌కు కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ అందించిన లిరిక్స్ మాస్‌ని మరింత ఎలివేట్ చేశాయి. ఈ సాంగ్‌లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్‌డ్యాన్స్ మూమెంట్స్ అదిరిపోయాయి. సందీప్ కిషన్, రీతువర్మ కెమిస్ట్రీ అద్భుతంగా వుంది.



మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్‌లో చిత్రీకరించిన ఈసాంగ్‌లో విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ గ్రేస్ ఫుల్‌గా వుంది. ఈ పాట థియేటర్స్‌లో మాస్‌ని మెస్మరైజ్ చేయడంఖాయం. ఇప్పటికే రిలీజైన మజాకాటీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించి సినిమాపై అంచనాలని పెంచింది. ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మాచార్ట్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. త్రినాధరావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈచిత్రానికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృధ్వీ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు.




# ‘బాపు’ ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగంసుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీడ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, చందూ మొండేటి, బుచ్చిబాబు సాన, హీరో సత్యదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేదుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు మూవీ టీంకి థాంక్‌యూ. బాపు ట్రైలర్ చూశాను. ట్రైలర్ చివర్లో ఓడోర్ దగ్గర ఫ్యామిలీ అంతా చూస్తూ వుంటుంది. అసలు ఏం చూస్తున్నారనే క్యూరియాసిటీ కలిగింది. ట్రైలర్ చాలా బాగా కట్ చేశారు. ఇది చాలా మంచి సినిమా అవుతుందనే నమ్మకం వుంది. సినిమా టాక్ బావుంటే మన తెలుగు ఆడియన్స్ సెకండ్ డే నుంచి హౌస్ ఫుల్ చేస్తారు. ఈ సినిమాకి అన్నీ గుడ్ వైబ్స్ వున్నాయి. మ్యూజిక్, స్టార్‌కాస్ట్ అంతా ఇంప్రెసివ్‌గా వుంది. మణి స్క్రీన్ మీద ఇంటెన్స్‌గా ఉంటాడు. బ్రహ్మాజీ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకి ఎంత నాలెడ్జ్ వుంది అసలు (నవ్వుతూ). టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఫిబ్రవరి 21న థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా హిట్ అవుతుందని చెప్పడానికి రెండు, మూడు రీజన్స్ వున్నాయి. ముప్పై యేళ్ళుగా ఎవరికీ కనిపించకుండా దాచుకున్న బ్రహ్మాజీ అన్న తెల్ల జుట్టు ఈ సినిమాలో కనిపించింది (నవ్వుతూ). కచ్చితంగా ఈ సినిమా ఆడుతుంది. అంత నేచురల్‌గా చేశారు. బ్రహ్మాజీ అన్న తన భుజంపై వేసుకొని ప్రమోట్ చేశారు. ట్రైలర్‌లో రా ఎమోషన్ కనిపిస్తోంది. టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, చిన్న సినిమా పెద్ద సినిమా అని వుండదు. మంచి సినిమా ఏదైనా పెద్ద సినిమానే. బాపు ట్రైలర్ చూస్తే చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఫిబ్రవరి 21 కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, బాపు సినిమా ట్రైలర్ చూశాను. చాలా బావుంది. ట్రైలర్ డైరెక్టర్ హీరోలా కనిపించారు. దయ చాలా బాగా తీశారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్ యూ అన్నారు. యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, మా ముఖ్య అతిథులందరికీ థాంక్ యూ. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ గారు నాకు డబ్బులు ఇవ్వలేదు. ఆడియన్స్ టికెట్స్ కొని కలెక్షన్స్ వస్తే అందులో నుంచి ఇస్తానని చెప్పారు. ప్లీజ్ అందరూ థియేటర్స్‌కి వెళ్లి మా రెమ్యునరేషన్ వచ్చేలా చేయండి(నవ్వుతూ). ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. ఈ సినిమా క్రెడిట్ మా డైరెక్టర్‌కి దక్కుతుంది. మా టీం అందరికీ థాంక్ యూ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధ్రువన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు అద్భుతమైన కథ. ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వడానికి నన్ను ఎంచుకున్న డైరెక్టర్ దయకి థాంక్ యూ. లిరిక్ రైటర్స్‌కి థాంక్ యూ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాని చూసి ఆడియన్స్ గొప్ప అనుభూతిని పొందుతారు అన్నారు.



మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ, బాపు సినిమాకి పనిచేసిన అందరికీ థాంక్ యూ. ధ్రువన్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. బాపు సినిమా పెద్ద హిట్ కావాలని, అందరికీ మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత భాను ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కిస్మత్ తర్వాత ఇది నా రెండో సినిమా. దయ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇంత అద్భుతమైన సినీ ప్రముఖులతో ఈ వేదిక పంచుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఇదొక గౌరవంగా భావిస్తున్నాను. నాగ్ అశ్విన్ మహానటి చూసి మెస్మరైజ్ అయ్యాను. బ్రహ్మాజీ థాంక్ యూ. అందరికీ పేరు పేరునా ధన్య వాదాలు అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాగ్ అశ్విన్‌కి, చందుకి, బుచ్చి బాబుకి సత్య దేవ్‌కి థాంక్ యూ. మా నిర్మాతలకు థాంక్ యూ. నా కథని నమ్మి నిర్మించారు. మా టీం అందరికీ పేరు పేరున థాంక్ యూ అన్నారు.

# ‘దిల్ రూబా’ ‘హే జింగిలి..’ సాంగ్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా"చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖమ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణసంస్థ అయినటు వంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా"సినిమా మార్చి14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హైదరాబాద్ రామా నాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్ లో "దిల్ రూబా" సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ, మా "దిల్ రూబా" సినిమా సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమాను అందరికీ నచ్చేలా చేసిన మా టీమ్‌కు థ్యాంక్స్. నేను ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్ కాబట్టి సారెగమా వాళ్ల మాతో టైఅప్ అయ్యారు. మాది పాన్ ఇండియా రిలీజ్ మూవీ కాకపోయినా పాన్ ఇండియా ప్రొడక్షన్‌తో కలిసి సినిమా చేశాం. మార్చి 14న మీ ముందుకు రిలీజ్‌కు వస్తున్నాం అన్నారు. డైరెక్టర్ విశ్వ కరుణ్ మాట్లాడుతూ, హే జింగిలి పాటను మీరంతా ఎంజాయ్ చేశారని నమ్ముతున్నాం. ఈ పాటలో కిరణ్, రుక్సర్ పెయిర్ చాలా బాగుంది. ఫస్ట్ టైమ్ లవ్‌లో పడిన అబ్బాయి కింగ్ లా ఫీలవుతాడు. ఆ లవ్ ఫెయిలై సెకండ్ టైమ్ లవ్‌లో పడినప్పుడు అతనిలో ఒక భయం మొదలవుతుంది. ఇలాంటి ఒక ఎక్స్ ప్రెషన్ చెప్పగానే భాస్కరభట్ల సూపర్బ్ లిరిక్స్ ఇచ్చారు. సామ్ సీఎస్ సూపర్ హిట్ ట్యూన్ ఇచ్చారు. గంటలో ఈ పాట రెడీ అయ్యింది. దిల్ రూబాలో హే జింగిలి సాంగ్‌కు మంచి పేరొస్తుంది. మీరంతా మా మూవీకి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ, "దిల్ రూబా" మూవీ ప్యూర్ లవ్ ఎమోషన్, ఫీలింగ్‌తో ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా ఫుల్ లవ్ అండ్ ఎమోషన్ చూపించాను. మా మూవీ రిలీజ్ కొంచెం ఆలస్యమైంది. రంగుల పండుగ హోలీ సందర్భంగా ఈ కలర్ ఫుల్ లవ్ స్టోరీతో మార్చి 14న రిలీజ్‌కు వస్తున్నాం. ఈ మూవీలో నా క్యారెక్టర్‌కు ప్రాధాన్యత ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా మంచి ఎమోషన్ చూపించే అవకాశం దక్కింది. నాకు, కిరణ్‌కు మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకుంటాయి. మీరంతా థియేటర్‌లో మూవీ చూసి ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నా. మీతో కలిసి మా టీమ్ అంతా మూవీ చూడాలనుకుంటున్నాను. నాతో వస్తావా అని హే జింగిలి పాటలో ఒక లైన్ ఉంది. అలా మీరంతా మార్చి 14న థియేటర్స్‌లోకి "దిల్ రూబా" చూసేందుకు మాతో వస్తారా. మా టీమ్ అంతా వెయిట్ చేస్తున్నాం అన్నారు.



# సాహసానికి గిన్నిస్ రికార్డు



ఫొటోషూట్ అంటే పెద్ద పెద్ద లైట్ల మధ్య చిరునవ్వుతో వయ్యారంగా మోడల్స్ అడుగులు గుర్తొస్తుంది. కానీ ప్రముఖ మోడల్ పియారా ఆంటోస్కీ సముద్రంలోపల చేసిన మోట్ చూస్తే గగుర్పాటుకు గరవడం కాయం ఇది గిన్నిస్ కార్డులోనూ నమోదైంది ఫ్లోరిడాలోని అట్లాంటిక్ సముద్రంలో 161.38 అడుగులు (సుమారు 50 మీటర్లు) లోతు ప్రాంతమది. 1857లో స్వాప్ యార్డు లాగుతున్న డ్రేడ్జర్ మునిగిన ప్రాంతం కూడా అదే అక్కడికెళ్లాలంటే ఓ సాహసమే ఇంత లోతులో ఊపిరి తీసుకోవడమూ కష్టమే. అటువంటి చోట ఆ నీటి అడుగున శ్వేతవర్ణం గౌనులో సియారా ఫోటోషూట్ కు ఫోజు లిచ్చింది. ఈ షూట్ ప్రపంచరికార్డు సృష్టించింది. సవాళ్లతో కూడిన సాహసమే ఈ రికార్డు. దీనికోసం ఎంతో శిక్షణ తీసుకున్న నెలల తరబడి సాధన చేసి సముద్రపులోతుల్లో డ్రైవ్‌కు కావాల్సిన నైపుణ్యాలను పెంచుకున్నా పావుగంటలో దీన్ని ముగించాలనే నియమం పెట్టుకున్నాం. అయితే లోతైన డైవ్‌కు సాంకేతిక అంశాలు చాలా ముడిపడి ఉంటాయి. మా భద్రత కోసం ఆక్సిజన్ ట్యాంకులు, పైకి వచ్చే ప్రతిసారి ఒత్తిడికి లోనుకాకుండా ఉండడానికి ఆక్సిజన్, నైట్రోజన్, హీలియంల మిశ్రమాన్ని నింపిన ప్రత్యేక ట్యాంకులు వినియోగించబడతాయి. షూట్



సమయం తక్కువే అయినా దీనికి సిద్ధం కావడానికి పడిన కష్టం చాలా ఎక్కువ నీటి అడుగున కావడంతో చూపు నిలకడ ఉండదు. అలాగే రెండునిమిషాల్లో ట్యాంకు నుంచి గాలి పీల్చుకున్న ప్రతిసారీ డీలాపడుతున్నాం. వీటన్నింటికన్నా టైగన్ పార్క్‌లతో ఇబ్బంది ఎదురవుతోంది. చివరలో హైనింగ్‌కాటుకు అవసరమైన చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు 'సామాన్యుల జీవితంలో ఎదురయ్యే సంఘటనలతో వీడియోలు తీస్తా, చివర్లో హాస్యం తెప్పించే ట్విస్ట్' పెడతా పాపులర్ పాటలు, బయట ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకుంటూ పార్ట్స్ చేస్తా. మీకంటూ ఒక ప్రత్యేకత ఉంటే ఒరిజినల్ కంటెంట్ సృష్టించండి. ట్రెండ్స్ ఫాలో అవుతూ, నిరంతరం వీడియోటు అప్లోడ్ చేస్తే విజయం సాధించవచ్చు అంటూ తన అనుభవాల్ని చెబుతుంది. ప్రియాల్. వీటన్నింటినీ అధిగమించి చివరకు హైనింగ్ గిన్నిస్ రికార్డులో తన షూట్‌ను చేర్చగలిగాడు. నా స్నేహితుడు పారాగ్లైడర్ కావడంతో త్వరలో పైనుంచి వేలాడుతూ ఫొటోషూట్‌లో పాల్గొనాలనుకుంటున్నా అంటోంది సాహసాల మోడల్.

# యుఎస్‌లో భారత్ తొలి మహిళా సిఇఓ

అపారమైన మేధస్సు. విదేశాల్లోని ప్రవాస భారతీయులను అందలమెక్కిస్తున్నాయి. తమ ప్రతిభ, పనితో అక్కడి సంస్థల్లో ఉన్నత పదవులు దక్కించుకుంటున్నారు. ఇతర నారీమణులు. తాజాగా ఈ జాబితాలో చేరిపోయారు గుంజన్ కేడియా, అమెరికాలోనే అతి పెద్ద బ్యాంకుల్లో ఒకటైన "Baacorp" బ్యాంకు సీఈవోగా తాజాగా నియమితురాలయ్యారామె. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా గుర్తింపు తెచ్చు కున్నారు గుంజన్. ప్రస్తుతం ఈ బ్యాంకు అధ్యక్షురాలుగా కొనసాగుతున్న ఆమె.. ఏప్రిల్‌లో కొత్త సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో ఆమెకున్న మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవమే నేడు ఆమెకు ఈ అత్యున్నత పదవి కట్టబెట్టింది. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఈ సంస్థను సమర్థంగా నడిపించడమే తన ధ్యేయమంటోన్న ఈ మహిళా ఆర్థికవేత్త గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం..!

**నాయకురాలిగా నడిపించి..!** "Bancorp" బ్యాంకు.. అమెరికాలోనే ఏడో అతి పెద్ద బ్యాంకుగా పేరుగాంచింది. 2016లో వైస్ చైర్మన్ గా ఈ సంస్థలో చేరిన గుంజన్.. తన ప్రతిభ, పనితనంతో ఒక్కో మెట్టు ఎక్కుతూ మేలో అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. ఏడాది కూడా గడవకముందే ఈ సంస్థ సీఈవోగా నియమితురాలవడం.. ఆమె నాయకత్వ పటిమకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గతంలో PWC, Mckinsey& Company' Statge Street" వంటి బహుళజాతి సంస్థల్లో ఉన్నత హోదాల్లో విధులు నిర్వర్తించిన గుంజన్.. ఈ ఏడాది ఏప్రిల్ "Bancory" బ్యాంకు సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్ర లిఖించనున్నారు. 'బాన్‌కార్ప్ చరిత్రలోనే ఇది సువర్ణాధ్యాయం.ఇన్నాళ్లూ గుంజన్ వివిధ హోదాల్లో పనిచేస్తున్న సంస్థను ముందుకు నడిపించిన, ఆమె దూరదృష్టి, ముందుచూపుతో చేసే ఆలోచనలు, అదీ మించి మూడు దశాబ్దాలకు పైగా ఆమెకున్న అనుభవం.. ఇవన్నీ బ్యాంకు అభ్యున్నతికి బాటలు వేస్తాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం సీఈవోగా ఉన్న అండీ ఏప్రిల్ 15న పదవీ విరమణ చేయనున్నారు. ఆపై ఆయన స్థానంలో గుంజన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఆమె సాధించిన విజయాల్ని కొనసాగిస్తూనే.. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకల్పిస్తూ.. సంస్థను లాభాల బాట పట్టిస్తారని మేము విశ్వసిస్తున్నాం. అంటూ కాబోయే కొత్త సిఈఓ బాధ్యతల్ని గుర్తుచేశారు బ్యాంకు ఉన్నతాధికారులు. మరింత సమర్థంగా! ప్రస్తుతం టామీకార్న్ బ్యాంకు అధ్యక్షుడిగానే కాదు ఈ సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల'లో ఉన్నారు. గుంజన్ హోదా అధ్యక్షుడిగానాలైనప్పట్నుంచి రుణాలివ్వడు, వాటి నుంచి ఆదాయం రాబట్టడు కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారామె. ఇక ఈ కొత్త హోదాలో తన బాధ్యత



మరింత పెరిగిందంటున్నారామె 'నాపై నమ్మకముంచి ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను నడిపించే బాధ్యతల్ని అప్పగించినందుకు గర్వపడుతున్న సంస్థ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న ఆండీని ఆదర్శంగా తీసుకొని సంస్థను లాభాల బాట పట్టించేందుకు, బ్యాంకు సేవల్ని మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తా.' అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. గుంజన్. అవి కలలో నైనా అనుకోలేదు!. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ గుంజన్ ఢిల్లీ. ఇక్కడే ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆమె. 'ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేశారు. అమెరికాలోని 'Camegie Mellone Unny"కి చెందిన టెప్పర్ స్కూల్ ఆఫ్ బిజి నుంచి ఫైనాన్స్ ఎంబీఏ చేసిన ఆమె.. ఆపై అక్కడే స్థిరపడ్డారు.


**అది కలలోనైనా అనుకోలేదు.** ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ గుంజనే ఢిల్లీ. అక్కడే విద్యా ప్రాథమికభ్యాసం పూర్తిచేసినమె ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 'ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రా ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేశారు.


అమెరికాలోని'కి చెందిన అప్పర్ స్కూల్ ఆఫ్ నుంచి ఫైనాన్స్ ఆపై ఆమె అక్కడే స్థిరపడ్డారు. అసలు అమెరికా వెళ్తారని, అక్కడే ఉద్యోగం చేస్తానని, స్థిర నివాసం ఏర్పరచుకుంటానని కలలో కూడా అనుకోలేదు. నేను ఇంజనీరింగ్ చదివేటప్పుడు మా నాన్నకు ప్రపంచ బ్యాంకులో ఉద్యోగంతోపాటు నేనూ అమెరికా వెళ్లి టెప్పర్ స్కూల్లో ఎంబీఏ సీటు సంపాదించడమే కాదు.. విషయాలు నాకు నేర్పింది. ఆధునిక నైపుణ్యాలు అలవర్చుకున్నా నెట్వర్కింగ్ పరిధిని పెంచుకున్నా ఇవన్నీ లిసేలా చేశాయి. అంటూ ఆర్థిక నిపుణులు.

**ఉద్యోగ వేట.. ... తప్పలేదు** ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరిన వాళ్లను చూసి.. వీళ్లకు ఎలాంటి కష్టాలు తెలియవని అనుకుంటారు చాలామంది. ఉద్యోగమూ సునాయాసంగా వస్తుందని భావిస్తున్నారు. కానీ తాను ర్యాంక్ అయినా.. తనకూ పలు ఉద్యోగ తిరస్కరణలు తప్పలేదంటున్నారు గుంజన్. ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పుచ్చుకున్నా, ర్యాంకు సాధించిన ఉద్యోగం కోసం ఎన్నో పాట్లు పడ్డాను. చదువు పూర్తికాగానే చేతిలో ఎంబీఏ సర్టిఫికెట్ ఉంది కదా.. జాబ్ కొట్టడం తేలికే అనుకున్నా. కానీ గ్రీన్ కార్డు లేకపోవడంతో కొన్ని ఉద్యోగ అవకాశాలు చేజారాయి. అయినా పట్టువదలలేదు. వరుసగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే దాన్ని. నా పేరు పిలుస్తారేమోనని ఆఫీసు రిసెప్షన్‌లో గంటల తరబడి ఎదురుచూసిన ఎన్నో రోజులూ! చివరకు నా కష్టం ఫలించి.. 'ఉద్యోగం సంపాదించా' అంటూ ప్రతిభతో పాటు పట్టుదల, అంకితభావం ఉన్నప్పుడే విజయం సాధించగలమని చెప్పకనే చెబుతున్నారు గుంజన్. మూడు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో అపార నైపుణ్యాలు సొంతం చేసుకున్న గుంజన్.. అమెరికా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఈ ఎంపికనే పలు అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్నారామె. అలాగే 'బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ జాబితా'లో అత్యంత శక్తిమంతమైన మహిళా అమెరికన్ బ్యాంకర్‌గా ఏడుసార్లు చోటుదక్కించుకున్న గుంజన్.. బ్యారన్ పత్రిక విడుదల చేసిన యూఎస్ ఫైనాన్స్ జాబితాలో వంద మంది అత్యంత ప్రభావశీలురైన మహిళల్లో ఒకరిగా స్థానం సంపాదించారు

# వేడుకలకు అందమైన ఫోన్







పెళ్లిళ్ల సీజన్... పట్టుచీర, నగలు అన్నీ సిద్ధం చేసుకుంటాం. మరి ఫోను మాటేంటి? దాన్నేం రెడీ తీసిపారేయకండి. వేడుకనుబట్టి వాటిని తీర్చిదిద్దుకోవచ్చు. తగ్గట్టుగా ఫోన్ కేసులు దొరుకుతున్నాయి. అలా వచ్చినవే ఈ వింటేజ్ ఫోన్ కేసులు, బంగారం, వెండి పూతల్లో ముత్యాలు, కుందన్లను జోడించుకుని అచ్చం నగలే అద్దినట్టు లేవూ? అన్నట్టు ఇవి మన ఇబ్బందిని తొలగిస్తాయి. అదెలాగంటే... వేడుకల్లో బాగా ముస్తాలు అవుతాం కదా నాలుగు ఫొటోలూ క్లిక్ మనిపిస్తాం. వేడుక ఇంట్లో అయితే ఏవో ఒక పనులు తప్పనిసరి. బంధువులదైనా, స్నేహితులదైనా పలకరింపులు ఎలాగూ ఉంటాయి.. వీటన్నింటి మధ్య ఇబ్బందిగా అనిపించేదేంటి... ఫోనే కదూ సంప్రదాయ దుస్తుల్లో ఉంటాం కాబట్టి, జేబు ఉండదు. చేతిలో పట్టుకుని ఉండలేం, ఎవరికో ఒకరిక ఇవ్వలేము. అందుకే గాజుల చేతికి తొడుక్కునేలా, తాళాల గుత్తిలా నడుముకు దోపుకొనేలా... అంతెందుకు, నగల మెడలో ధరించేలానూ ఈ ఫోన్‌కేసులు వస్తున్నాయి. అంటే హంగులతో మెరవడమే కాదు... వేడుకనూ ఎంజాయ్ చేస్తాయన్నమాట. భలేగున్నాయి కదూ! మరి మీరేది ఎంచుకుంటున్నారు?





# వంకాయ దమ్ బిర్యానీ




బిర్యానీ పేరు చెబితే అందరికీ నోట్లో నీళ్లూరుతాయి. ఇక దం బిర్యానీ అయితే చెప్పాల్సిన పనే లేదు. అది హోటల్ స్టయిల్లో కుదరాలంటే ఇలా చేసి చూడండి.

**కావలసినవి:** బాస్మతి బియ్యం 2 కప్పులు, పెరుగు అరకప్పు, ఉల్లిపాయలు 2, నూనె, నెయ్యి 2 చెంచాల చొప్పున, పసుపు అర చెంచా, ఉప్పు రుచికి తగినంత, నిమ్మరసం, కారం 2 స్పూన్ల చొప్పున, గరంమసాల, జీలకర్ర పొడి, షాజీరా చెంచా చొప్పున, పచ్చిమిర్చి 4, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి తరుగు అరకప్పు చొప్పున, యాలకులు 4, లవంగాలు 6, బిర్యానీ ఆకులు 2, దాల్చినచెక్క రెండం గుళాల ముక్క పుదీనా చారెడు, కొత్తిమీర తరుగు పావుకప్పు

**తయారీ:** బియ్యాన్ని అరగంట నానబెట్టాలి. ఉల్లి, మిర్చిలను తరగలి. వంకాయలు కడిగి, పూర్తిగాతెగకుండా నాలుగు చీలికలు చేసి నీళ్లలో వేయాలి. కాడలు కత్తిరించకండి. అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో నూనె వేసి.. సన్న సెగ మీద వంకాయలను వేయించండి. వాటిని పళ్లెంలోకి తీసి.. ఉల్లి తరుగు, అది వేగాక.. పచ్చిమిర్చి, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, గరం మసాలా, పసుపు జోడించండి. రెండు నిమిషాల తర్వాత నిమ్మరసం, పెరుగు, పుదీనా, కొత్తిమీర తరుగు, వేయించిన వంకాయలు జతచేసి మగ్గనివ్వండి ఈలోగా నానబెట్టిన బియ్యంలో ఉప్పు, నెయ్యి, బిర్యానీ ఆకులు, షాజీరా, లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క వేసి ఉడికించాలి. 70 శాతం ఉడికాక స్టవ్ ఆఫ్ చేయండి. మిగిలిన నీటిని వంపేసి, వంకాయ మసాలాలో చేర్చండి. సన్న సెగ మీద ఉంచి ఆవిరి బయటకు పోకుండా మూత మీద బరువు ఉంచి ఉడికించండి. దించిన తర్వాత మూత తీయకుండా పావుగంట సేపు అలా వదిలేయండి. అంతే.. వారెవా అనిపించే ఖివంకాయ దమ్ బిర్యానీ' వేడివేడిగా తినండి.

# ‘ఎక్సర్‌సైజ్ స్నాక్’ చేద్దామా?



పేరు విని వ్యాయామం చేసే సమయంలో పూర్తయ్యాక ఈమధ్య బాగా బరువు పెరిగా... ఎలాగైనా తగ్గించాలి, రేపట్నుంచి అరగంట వ్యాయామం తప్పక చేస్తా...అనుకోవడానికే చాలానే అనుకుంటాం. ఉద యాన్నే అలారం మొగగానే పడుకుంటాం. ఇంకొండరైతే ఆవేశంగా వ్యాయామానికి కావాల్సిన దుస్తులు, పరిసరాలూ కొంటారు. ఓ రెండు మూడురోజులు చేసేస్తారు కూడా ఆ తరవాత పని ఉంది. నొప్పులు... ఇలా కారణాలు వెతుక్కుంటూ నెమ్మదిగా పక్కన పెట్టుకుంటారు. చీర కట్టినప్పుడు పొట్ట కనిపించినా, స్నేహితుల్లో ఇంట్లోవాళ్లు కాస్త లావయ్యావని అన్నా... 'అరెరే వ్యాయామం కొనసాగించలేకపోయామే' అని గిల్టీగా ఫీలవుతాం. అరగంటపాలో, గంటపాటో ఏకదాటిగా సమయం కేటాయించాలంటేనే ఇబ్బంది. దాన్ని విభజించుకోవడమే ఈ ఎక్సర్‌సైజ్ స్నాక్స్ అంటే భోజనానికి భోజనానికి మధ్య కలిగే చిరు ఆకలిని పోగొట్టుకోవడానికి నాట్స్, పండ్లు, చిప్స్ తీసుకుంటాం కదా! ఇది అలాగే పనిమధ్యలో కాస్త మగతగా అనిపించినా, అదేపనిగా కుర్చీలో కూర్చున్నా, ఫోన్ మాట్లాడుతున్నా... ఇలా ఎప్పుడు ఖాళీ దొరికినా వ్యాయామం చేయడమన్నమాట. నడక, జాగింగ్, జంపింగ్ జాక్స్ ప్లాంక్... 30 సెకన్ల నుంచి 5 నిమిషాల వరకు ఇలా ఏదైనా చేయొచ్చు. అరె బాగుందే... అదుతూ పాడుతూ చేయొచ్చు అనుకుంటున్నారేమో! ఏది చేసినా గుండె వేగం పెరిగేంత తీవ్రత ఉండాలి మరి అప్పుడే ఫలితం ఉంటుంది. ఇంకేం ఆన్‌లైన్‌లో ఆహారం వేడెక్కెలోపు జంపింగ్ జాక్స్ పని మధ్యలో పక్కకు వెళ్లి వేగంగా నడక, టీవీ చూస్తూ. పుషప్స్.. ఇలా నచ్చింది చేయండి.

# సాయి స్పీడ్ పోస్ట్





ఆధ్యాత్మికం

తల్లిదండ్రులలో ఒకరు సాయి భక్తులయితే చాలు, వారి సంతానం కూడా సాయి భక్తి పరులవుతారు. గంగాధర్ విష్ణు క్షీరసాగర్ తల్లి దండ్రులు సాయి భక్తులు. వారు షిరిడీ వెళ్ళి సాయిని దర్శిస్తుండే వారు. వారు తమ పొలాన్ని సాయకిబాబా భక్తుడైన బాలాజి నేవాస్కర్‌కు కౌలుకు ఇచ్చాడు.కొంత కాలం బాగానే గడచింది. గంగాధర్ తండ్రి మరణించాడు. నేవాస్కర్ ఆ పొలానికి తానే హక్కుదారునని ప్రకటించున్నాడు. అయితే ఈ సమస్యను సాయిబాబా మందు పరిష్కరించుకుందాం అని నేవాస్కర్ చెప్పటంతో అందరూ సాయి సన్నిధికి చేరారు. వారు ద్వారకామాయి మెట్లు ఎక్కుతుండగానే సాయి నేవాస్కర్‌తో 'ఎందుకు నా బిడ్డలను ఆవస్త పెడతావు? ఆ పొలాన్ని వారికి స్వాధీనం చేయి అని సలహా ఇచ్చారు. ఇక అందరూ వెళ్ళిపోతారు సాయి మాటలు విని. కానీ నేవాస్కర్ మాత్రం పొలాన్ని గంగాధర్‌కు స్వాధీనం చేయలేదు. కోర్టు ద్వారా వారు ఆ పొలాన్ని స్వాధీనం చేసుకోవలసి వచ్చింది. సాయిబాబా మహా సమాధి చెందారు. గంగాధర విష్ణు క్షీరసాగర్ సోనా వాడీకి బదలీ అయ్యాడు. సోనా వాడి షిరిడీ-నాసిక్ మార్గంలో ఉన్నది. అప్పటి నుండి గంగాధరుడు షిరిడీ వెళ్ళి సాయి మందిరంలో క్లీర్తనలు చేసేవాడు. ఆ రోజు జూన్ 27, 1935. ఆ రాత్రి గంగాధర్‌కు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో సాయి దర్శనమి చ్చాడు. సాయి ఇంకా నిద్ర పోతున్నావా? ఈ రోజు నీ పొలం నీ స్వంతం చేస్తూ కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. షిరిడీలో జాతర జరుగుతుంది. రాత్రి భోజనం చేయి అని గంగాధరునికి చెప్పి అదృశ్యమయ్యాడు. గంగాధరుని ఆస్తి కోర్టు కేసులో ఉన్న మాట వాస్తవమే. ఆ రోజే గంగాధరుని సోదరుని వద్ద నుంచి నుండి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలో అహమ్మద్ నగర్ జిల్లా కోర్టు గంగాధర సోదరులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు ఇచ్చిన తేది జూన్ 27, 1935 అని ఆ ఉత్తరంలో ఉన్నది. అయితే కోర్టు ఉత్తర్వు ఇచ్చిన దినం, సాయి స్వప్నంలో ఆ విషయం తెల్పిన దినం ఒక్కటే! ఎక్కడ ఏది జరిగినా అదివెంటనే సాయికి తెలిసి పోతుంది. అది సాయి స్పీడ్ పోస్ట్!

- యం.పి.సాయినాథ్

# పెళ్లికి ప్రతిబంధకం కాదు..

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి మానసిక సమస్యతో బాధ పడుతోంది. ఐదేళ్లుగా మందులు వాడుతున్నప్పటికి ప్రయోజనం కనిపించ లేదు. దీనివల్ల 30 యేళ్ళ వయస్సు వచ్చినప్ప టికి పెళ్ళి చేయలేకపోతున్నాము. బిటెక్ చదివినప్ప టికి ఉద్యోగం చేయలేక పోతున్నది. గత ఏడేళ్ళ నుంచి ఆమెకు నిరంతరం భక్తి గీతాలు వినిపిస్తుంటాయి. రెండేళ్ళ పాటు అప్పుడప్పుడు వినిపించేవి. ఆమెకు దైవ భక్తి ఎక్కువ కాబట్టి అలా వినిపిస్తున్నాయని సరిపెట్టుకున్నాము. అయితే సమస్య తీవ్రం కావడంతో మొదట చెవి, ముక్కు గొంతు డాక్టరుకు చూపించాము. ఆయన శారీరకంగా ఎలాంటి లోపం లేదని పరీక్షల అనంతరం ధృవీకరించారు. కాబట్టి మానసిక వైద్యుడు (సైకియాట్రిస్టు)ను సంప్రదించమని సలహా ఇచ్చారు. దీనితో సైకియాట్రిస్టునుకలసి చికిత్స ప్రారంభించాము. మా అమ్మాయి భ్రమలు, భ్రాంతులకు గురవుతున్నదని చెప్పి మందులు ఇస్తున్నారు. అయినా సమస్య పూర్తిగా నయం కాలేదు.యోగ ధ్యానం చేసిన సమయంలో కొంత తగ్గినపుడు ఎక్కువ అవుతున్నది. డాక్టరును అడిగితే ఇంకా కొన్నాళ్ళు మందులు వాడాల్సి ఉంటుందని అంటు న్నారు తప్ప ఎప్పటికి తగ్గు తుందో చెప్పలేకపోతున్నారు. ఈ దశలో మా అమ్మాయికి పూర్తిగా నయం కావడానికి ఎలాంటి చర్యలు తీసు కోవాలో తెలుపగలరు. అలాగే పెళ్లి చేస్తే పరవాలేదా, సంసార జీవితానికి ఇబ్బంది ఉండదా తెలుపండి. – ఒకసోదరి,కర్నూలు



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి సైకియాట్రిస్టు చెప్పినట్టు భ్రమలు, భ్రాంతులకు గురవుతున్న. మానసిక రుగ్మతల్లో ఇదొక తీవ్రమైన రుగ్మతగా భావించకతప్పదు.సహజంగా స్కిజోఫ్రెనియా రుగ్మత ఉన్నవారిలో ఈ లక్షణాలు ఉంటాయి. ఈ రుగ్మతకు దీర్ఘకాలిక చికిత్స అవసరం. ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స అందిస్తే త్వరగా నయం అయ్యే అవకాశం ఉంది. అయితే మీరు మెదట్లో కొంత నిర్లక్ష్యం వహించడం వల్ల రుగ్మత తీవ్రమైనది.కాబట్టి దీనికి దీర్ఘకాలం మందులు వాడక తప్పదు. కాబట్టి మానసికంగా సంసిద్ధం కావడం మంచిది. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ లాంటి కొన్ని శారీరక రుగ్మతలకు జీవిత కాలం మందులు వాడు తుంటారు. అలాగే ఒక్కో సారికొన్ని మానసిక రుగ్మతలకు జీవితకాలం మందులు వాడవలసి ఉంటుంది. కాబట్టి తరచు సైకియాట్రిస్టును కలసి ఆయన సలహా మేరకు మందులు వాడండి. ఇక వివాహ జీవితానికి సంసారానికి ఈ సమస్య పెద్ద ప్రతిబంధకం కాదు. అయితే వచ్చే భర్త సర్దు కోకపోతే సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి ముందే విషయం పూర్తిగా తెలిపి పెళ్లి చేస్తే మంచిది. కాగా యోగ, వ్యాయామాలు, ధ్యానం సమతుల ఆహారం తగిన నిద్ర ఒత్తిళ్ళ నిర్వహణ వల్ల కొంత మంచి ఫలితం ఉంటుంది.





## హాకీ ప్రొ లీగ్‌లో.. భారత్‌కు నిరాశ

### పురుషుల, మహిళల జట్లు ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల, మహిళల జట్లకు నిరాశ ఎదురైంది. భువనేశ్వర్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 1-4 గోల్స్ తేడాతో ప్రపంచ మాజీ చాంపియన్ జర్మనీ జట్టు చేతిలో భారత మహిళల జట్టు 3-4 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టు చేతిలో ఓడిపోయాయి. జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తరఫున గుర్జంత్ సింగ్ (13వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. జర్మనీ తరఫున ఫ్లోరియాన్ స్పెర్లింగ్ (7వ నిమిషంలో), థీస్ ప్రింజ్ (14వ నిమిషంలో), మైకెల్ స్టుతోఫ్ (48వ నిమిషంలో), రాఫెల్ హార్ట్‌కోఫ్ (55వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు తరఫున బల్జీత్ కౌర్ (19వ నిమిషంలో), సాక్షి రాణా (38వ నిమిషంలో), రుతుజా (45వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. స్పెయిన్ జట్టుకు సోఫియా (21వ నిమిషంలో), లూసియా (52వ నిమిషంలో) ఒక్కో గోల్ చేయగా, ఎస్తెల్ (25వ, 49వ నిమిషాల్లో) రెండు గోల్స్ అందించింది.

## వన్డే ర్యాంకింగ్స్‌లో గిల్ నం.1

### టాప్ 10లో నలుగురు టీమిండియా ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. గత ర్యాంకింగ్స్‌లో 2వ స్థానంలో ఉండిన గిల్ ఓ స్థానం మెరుగుపర్చుకుని టాప్ ర్యాంక్‌కు చేరాడు. దీంతో ఇప్పటి వరకు ఆస్థానంలో ఉన్న పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్‌ను వెనక్కు నెట్టాడు. ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో బాబర్ 773 రేటింగ్ పాయింట్లతో 2వ స్థానంలో ఉన్నాడు. సచిన్, విరాట్, ధోని తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరిన 4వ భారత బ్యాటర్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 796 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఐసీసీ బుధవారం విడుదల చేసిన ఈ వారం ర్యాంకింగ్స్‌లో గిల్‌తో కలుపుకుని భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్10లో ఉన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 3వ స్థానంలో, విరాట్ కోహ్లి 6లో, శ్రేయస్ అయ్యర్ 9వ స్థానంలో నిలిచారు. గతంతో పోలిస్తే శ్రేయస్ ఓ ర్యాంక్ మెరుగుపర్చుకుని 9వ స్థానానికి చేరాడు. ఇక సౌతాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 4లో, న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ 5, ఐర్లాండ్ ఆటగాడు హ్యారీటెక్టార్ 7, లంక కెప్టెన్ అసలంక 8, షాయ్ హోప్ 10వ స్థానంలో ఉన్నారు. బౌలర్ల విభాగానికొస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను కిందకు దించి లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరాడు. భారత్ నుంచి టాప్10లో కుల్దీప్‌తో పాటు, సిరాజ్ (10వ ర్యాంక్) మాత్రమే ఉన్నాడు. ఆల్‌రౌండర్లలో ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ మొహమ్మద్ నబీ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా 2వ స్థానంలో నిలిచాడు. భారత్ నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే టాప్ 10లో ఉన్నాడు. జడ్డూ 217 రేటింగ్ పాయింట్లతో పదోస్థానంలో నిలిచాడు. జట్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే టీమిండియా టాప్ ర్యాంక్లో కొనసాగుతుంది. 2వ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు భారత్ అంతరంగ ఎత్తులో ఉంది. ఇరుజట్లకు మధ్య దాదాపు 800రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది.



## అత్యుత్తమ ఎకానమీ బౌలర్లు

### ఛాంపియన్స్ ట్రోఫీలో.. భారత్ నుండి ఒకే ఒక్కడు

**న్యూఢిల్లీ:** మినీ వరల్డ్ కప్‌గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ల్లో అదరగొట్టిన బౌలర్లు ఉన్నారు. ప్రధానంగా అత్యుత్తమ ఎకానమీ ఉన్న బౌలర్ల జాబితాలో టీమిండియా నుండి ఒకే ఒక్కడు ఉన్నాడు. ఇప్పటిదాకా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యల్ప ఎకానమీ ఉన్న 5గురు బౌలర్ల గుర్చి తెలుసుకుంటే ఆ లిస్టులో టీమిండియా తోపు ప్లేయర్ కూడా ఉన్నాడు. మరి అలాంటి పొదుపు బౌలింగ్ వేసిన టాప్ 5 బౌలర్లలో అరవింద డి సిల్వా ఒకడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్ చరిత్రలో అత్యుత్తమ ఎకానమీ రేటుతో బౌలింగ్ చేసిన బౌలర్ శ్రీలంక గ్రేట్ అరవింద్ గుర్తింపు తెచ్చుకున్నాడు. డిసిల్వా 7 మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి, రెండు మెయిడెన్ ఓవర్లు వేశాడు. అతను 60 బంతుల్లో 16 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. ఎకానమీ రేటు 1.60గా ఉంది, ఐదే టోర్నీల్లో అత్యల్పం. పొదుపుగా బౌలింగ్ వేసిన బౌలర్ల లిస్టులో వెస్టిండీస్ ఆటగాడు వేవెల్ హిండ్స్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ దశలో, అతడు 11 మ్యాచ్‌ల్లో 20 ఓవర్లు బౌలింగ్ చేశాడు. వేవెల్ మూడు మెయిడెన్ ఓవర్లు వేసి 51 పరుగులు ఐదు వికెట్లు పడగొట్టాడు. హిండ్స్ ఎకానమీ రేటు 2.55. అలాగే ఆస్ట్రేలియా లెజెండ్, దివంగత బౌలర్ షేన్ వార్న్ తన స్పిన్‌తో ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌లను కూడా పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్‌గా పరిగణించబడే వార్న్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో 3 మ్యాచ్‌లు గానూ 20.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతని ఎకానమీ రేటు 2.95. ఇందులో వార్న్ నాలుగు మెయిడెన్ ఓవర్లు బౌలింగ్ చేసి 122 బంతుల్లో 60 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఇక దక్షిణాఫ్రికా తరఫున 44 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జస్టిన్ ఒంటాంగ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. జస్టిన్ ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 10 ఓవర్లలో, జస్టిన్ ఒక మెయిడెన్ ఓవర్ వేసి మొత్తం 30 పరుగులు ఇచ్చాడు. ఎకానమీ రేటు 3గా ఉంది. కాగా ఈ జాబితాలో ఉన్న ఏకైక భారతీయ ఆటగాడు రమేష్ పొవార్. జస్టిన్ లాగే, అతడు కూడా ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 8 ఓవర్లు బౌలింగ్ చేసిన రమేష్ 24 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. పొవార్ ఎకానమీ రేటు కూడా 3గా ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ చరిత్రలో ఐదవ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు.

## ముంబయి ఇండియన్స్ బోణీ

### గుజరాత్ జెయింట్స్‌పై గెలుపు



**ఢిల్లీ:** మహిళ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీకొట్టింది. వడోదరలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 5 వికెట్ల తో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ (31 బంతుల్లో 32, 4 ఫోర్లు) బంతికో పరుగు చొప్పున సాధించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. హీలీ మథ్యూస్ మూడు వికెట్లతో రాణించింది. ఈ లక్ష్య ఛేదనలో 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లకు 122 పరుగులు చేసి ముంబై పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ ఫిఫ్టీ (39 బంతుల్లో 57, 11 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో ప్రియా మిశ్రా, కశ్వీ గౌతమ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. హీలీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టోర్నీలో గుజరాత్ కిది రెండో పరాజయం కావడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభం దక్కలేదు. 14 పరుగులకే ఓపెనర్లు బేత్ మూనీ, లారా వోల్వార్ట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో హర్లీన్ ఓపికగా ఆడింది. ఆమెతోపాటు కశ్వీ గౌతమ్ (20) కాస్త వేగంగా ఆడటంతో గుజరాత్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. చివర్లో తనూజ కన్వర్, సయాలి సాత్ఘరే తలో 13 పరుగులు జోడించి జట్టుక గౌరవ ప్రదమైన స్కోరును అందించారు. బౌలర్లలో బ్రంట్ , అమెలియా కెర్ కు రెండేసి వికెట్లు, షబ్నిం ఇస్మాయిల్, అమన్జోత్ కౌర్ కు ఒక వికెట్ లభించింది. గుజరాత్ బౌలర్లను ఆటాడుకున్న బ్రంట్ తన ఇన్నింగ్స్ లో ఏకంగా 11 ఫోర్లు బాదడం విశేషం. దీంతో 33 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. ఒక్క ఓవర్ తేడాతో ఆఖర్లో వీరిద్దరూ వెనుదిరిగినా, సజనా, కమలిని జట్టును విజయతీరాలకు చేర్చారు.

## వన్డేలో సరికొత్త చరిత్ర: స్పిన్నర్లతోనే ఓవర్లు

### భారత్ రికార్డు బద్దలు కొట్టిన అమెరికా



**న్యూఢిల్లీ:** వన్డే క్రికెట్లో సరికొత్త రికార్డు నమోదైంది. ఓ మ్యాచ్ మొత్తంలో (రెండు ఇన్నింగ్స్‌ల్లో) ఒక్క ఫాస్ట్ బౌలర్ కూడా బౌలింగ్ చేయలేదు. అన్ని ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేశారు. యూఎస్ఏ, ఒమన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన సందర్భం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ చేసిన ఒమన్ అమెరికా బ్యాటింగ్ చేసిన 35.3 ఓవర్లు స్పిన్నర్లతోనే బౌలింగ్ చేయించింది. అనంతరం అమెరికా సైతం ఒమన్ బ్యాటింగ్ చేసిన 25.3 ఓవర్లను స్పిన్నర్లతోనే వేయించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 61 ఓవర్లు జరగ్గా, అన్నింటినీ స్పిన్నర్లే వేశారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్లో మరో రికార్డు వరల్డ్ రికార్డు కూడా నమోదైంది. వన్డేల్లో అతి తక్కువ స్కోర్ను (122) డిఫెండ్ చేసుకున్న జట్టుగా అమెరికా సరికొత్త చరిత్ర సృష్టిం చింది. గతంలో ఈ రికార్డు భారత జట్టు పేరిట ఉండేది. 1985లో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 125 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. 40 ఏళ్ల తర్వాత యూఎస్ఏ ఇప్పుడు భారత్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. ఇకఈ మ్యాచ్‌లో ఒమన్‌పైఅమెరికా 57పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 35.3 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. యూఎస్ఏ ఇన్నింగ్స్‌లో మిలింద్ కుమార్ (47 నాటౌట్) టాప్ స్కోరర్గా నిలువగా, ఆండ్రియస్ గౌస్ (14), హర్మీత్ సింగ్ (10), ఆరోన్ జోన్స్ (16), సంజయ్ కృష్ణమూర్తి(16) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం 123 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్ అమెరికా స్పిన్నర్ల దెబ్బకు 25.3 ఓవర్లలో 65 పరుగులకే చాప చుట్టేసింది. అమెరికా లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ నోష్తుశ్ కెంజిగేఐదు వికెట్లు తీసి ఒమన్ పతనాన్ని శాశించాడు.

## 'ఎక్స్' ప్రీమియం ప్లస్ ధర డబుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని సామాజిక మాధ్యమం 'ఎక్స్' తన ప్రీమియం ప్లస్ ధరల్ని భారత్‌లో పెంచింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరల్ని ఏకంగా రెట్టింపు చేసింది. గత మూడు నెలల్లో ఈ ప్లాన్ ధరల్ని పెంచడం ఇది రెండో సారి. గ్రోక్ 3 ఎఐ మోడల్‌ను విడుదల చేసిన తర్వాత ప్లాన్ ధరల్ని పెంచడం విశేషం. మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ ఎక్స్ఎఐ, గ్రోక్ 3 సేవల్ని తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఎఐ మోడల్ సామర్థ్యాలు వినియోగించాలంటే ఎక్స్‌లో ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుందని కంపెనీ లాంచింగ్ సమయంలో తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్లాన్ ధరల్ని పెంచింది. ఇప్పటి వరకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ధర భారత్‌లో నెలకు రూ.1,750 ఉండేది. తాజాగా దీన్నిరూ.3,470కి పెంచింది. ఇక యేడాది ప్లాన్ ధర రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ధరల్ని దాదాపు రెట్టింపు చేసింది. తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఎక్స్ 2023 అక్టోబర్‌లోనే తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. తొలుత ప్లాన్ ధర రూ.1300గా ఉండేది. ఆ తర్వాత గతేడాది డిసెంబరులో దాని ధరను రూ.1750కి పెంచింది. తాజాగా ఈ ధరను రూ.3,470కు చేర్చింది. ఇతర ప్లాన్ల ధరలను మాత్రం అలాగే ఉంచింది. ఎక్స్‌లో బేసిక్, ప్రీమియం, ప్రీమియం ప్లస్ పేరిట మూడు రకాల ప్లాన్లు అందిస్తోంది. బేసిక్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా ఉంది. ఇక ప్రీమియం ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్-ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం ప్రీమియం ప్లాన్లలో లభిస్తుంది.



## వాణిజ్యం

## ఎల్ఐసి పెట్టుబడుల్లో రూ.84వేల కోట్లు హాంఫట్

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా తమ విలువను కోల్పోయాయి. గరిష్టాల నుంచి 10 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) తరలిపోవడం, వాణిజ్య యుద్ధభయాలు వంటివి ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో దలాల్ స్ట్రీట్‌లో పెట్టుబడులు పెట్టిన వారి పోర్ట్‌ఫోలియోల్లో నిధులు కరిగిపోతున్నాయి. ప్రముఖ ఇన్వెస్టర్లుగా పేరొందిన టాప్-10 వ్యక్తుల పోర్ట్‌ఫోలియోలు రూ.81వేల కోట్ల విలువను కోల్పోయి, ఎల్ఐసి కూడా పెద్ద మొత్తంలో నష్టపోయింది. ఒకటిన్నర నెలలో ఏకంగా రూ.84వేలకోట్లు కోల్పోయింది. జీవిత బీమా సంస్థ అయిన ఎల్ఐసి లిస్టెడ్ కంపెనీల్లోనూ పెట్టుబడులు పెడుతుంటుంది. స్టాక్ మార్కెట్లో ఇటీవల కరెక్షన్ కారణంగా ఎల్ఐసి పెట్టుబడుల విలువ జనవరి 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.84వేల కోట్లు పడిపోయింది. గతేడాది డిసెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసి హోల్డింగ్స్ విలువ రూ.14.72 లక్షల కోట్లుగా ఉంది. 2025 ఫిబ్రవరి 18 నాటికి ఆ విలువ రూ.13.87 లక్షట కోట్లకు చేరింది. అంటే మొత్తం స్టాక్ విలువ రూ.84,247 కోట్లు మేర హారించుకుపోయింది. 2024 డిసెంబరు నాటికి ఎల్ఐసి 330 కంపెనీల్లో ఒక శాతానికిపైగా వాటా కలిగి ఉంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో మొత్తం మార్కెట్ విలువలో ఈ కంపెనీలే దాదాపు 66శాతం వాటా కలిగిఉన్నాయి. స్టాక్ మార్కెట్ నష్టాల నేపథ్యంలో ఆయా కంపెనీల షేర్ల విలువ క్రమంగా తగ్గుతోంది. ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన వాటిలో ఐటిసి రూ.11,863 కోట్లు, ఎల్అండ్‌టి రూ.6,713 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.5,647 కోట్లు వంటి ప్రధాన కంపెనీల్లో అధిక పెట్టుబడులున్నాయి. వీటితో పాటు టిసిఎస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల్లోనూ ఎల్ఐసి పెట్టుబడులు పెట్టింది.



## ఏప్రిల్ నుంచే భారత్‌లో టెస్లా కార్ల సేల్స్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అమెరికా దిగ్గజ 'ఇవి' కంపెనీ టెస్లా, భారత్‌లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన విషయం విదితమే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక ఈ యేడాది ఏప్రిల్ నుంచి భారత మార్కెట్లో టెస్లా 'ఇవి' విక్రయాలు ప్రారంభం కానున్నట్లు తాజాగా కొన్ని కథనాలు వెలువడ్డాయి. వీటి ప్రారంభ ధర రూ.21 లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి కంపెనీ రిటైల్ కార్యకలాపాలను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెల్లడించాయి. జర్మనీలోని బెర్లిన్ ప్లాంట్ నుంచి 'ఇవి) కార్లను దిగుమతి చేసుకుని భారత్ మార్కెట్లో విక్రయించేందుకు టెస్లా సన్నాహాలు ప్రారంభించినట్లు తెలిసింది. షోరూంల ఏర్పాటు కోసం ముంబైలోని బికెసి బిజినెస్ డిస్ట్రిక్ట్, న్యూఢిల్లీలోని ఏరోసిటీ ప్రాంతాలకు ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తొలుత 25వేల డాలర్ల వరకు విలువ చేసే ఎలక్ట్రిక్ వాహనాలను టెస్లా విక్రయించనున్నట్లు కూడా తెలిసింది. ప్రస్తుతానికి భారత్‌లో 'ఇవి'ల తయారీపై టెస్లా ఇంకా ఎలాంటి స్పష్టతనివ్వలేదు. అయితే భారత ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల నుంచి విడిభాగాలను కొనుగోళ్లను మరింత పెంచుకోవాలని కంపెనీ ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపింది.





## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ట్రేడింగ్ మొదలుపెట్టిన సూచీలు, ఒడుదుడులకు లోనయ్యాయి. రోజంతా లాభనష్టాల మధ్య చలించిన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం 75,787.27 పాయింట్ల వద్ద నష్టంతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో 75,581 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 28 పాయింట్లు తగ్గి 75,939పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12 పాయింట్లు నష్టపోయి 22,932 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, హిందుస్థాన్ యూని లీవర్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.30 డాలర్ల వద్ద ట్రేడయింది.





## వడ్డీరేట్లను సవరించిన డిసిబి బ్యాంకు

**ముంబై, ఫిబ్రవరి 19:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన డీసీబీ బ్యాంక్ కొన్ని కాలపరిమితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 65 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. సవరించిన రేట్లు అమల్లోకివచ్చాయి. ఫిబ్రవరి ఎంపీసీ సమావేశం 2025లో ఆర్‌బీఐ తన రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50శాతం నుండి 6.25 శాతానికి తగ్గించాలని నిర్ణయించాక ఎఫ్‌డీ రేట్లలో సవరణ వచ్చింది. ఐదేళ్ల తర్వాత బెంచ్‌మార్క్ లెండింగ్ రేటులో మొదటి సారి కోత విధించారు. రెపో రేటు తగ్గుదల బ్యాంకుల నిధుల ఖర్చును తగ్గిస్తుంది. కాబట్టి రుణాలు, డిపాజిట్ రేట్లు ప్రభావితమవుతాయి. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో డీసీబీ బ్యాంకు తాజా వడ్డీరేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. డీసీబీ బ్యాంక్ ప్రస్తుతం 7రోజుల నుండి 10 సంవత్సరాల వరకు టెన్యూర్‌కు అనుగుణంగా రూ. 3కోట్ల కంటే తక్కువ ఎఫ్‌డీలపై సాధారణ పౌరులకు 3.75 శాతం నుంచి 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 19 నుండి 20 నెలల వ్యవధి కలిగిన ఎఫ్‌డీలకు అత్యధిక వడ్డీ రేటు 8.05 శాతం అందిస్తుంది. రూ.3కోట్ల లోపు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తుంది. 19నుంచి 20 నెలల టెన్యూర్ డిపాజిట్లకు అయితే 8.55 శాతం వడ్డీను అందిస్తుంది. అలాగే సాధారణ పౌరులకు 26 నెలల కంటే ఎక్కువ కానీ 37 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేటును 55 బేసిస్ పాయింట్లు తగ్గించారు. అంటే 8.05 శాతం నుంచి 7.50 శాతానికి తగ్గించారు. 37 నుంచి 38 నెలల మధ్య కాలపరిమితితో వచ్చే ఎఫ్‌డీల వడ్డీరేటును 8.05శాతం నుంచి 7.85శాతానికి తగ్గించారు. అదనంగా డీసీబీబ్యాంక్ 38నెలల కంటే ఎక్కువ కానీ 61 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీరేటును 65 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంటే 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గాయి.





## 5% ప్రీమియంతో హెక్సావేర్ టెక్నాలజీస్ లిస్టింగ్

**ముంబై, ఫిబ్రవరి 19:** ఐటి సేవల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.708తో పోలిస్తే ఎన్ఎస్ఇలో 5శాతం ప్రీమియంతో రూ.745.50 వద్ద లిస్టయ్యాయి. ఇన్వెస్టర్లకు స్వల్ప లాభాల్ని తెచ్చిపెట్టాయి. ఇక బిఎస్ఇలో రూ.731 వద్ద ప్రారంభమయ్యాయి. ముంబై కేంద్రంగా సేవలందిస్తున్న హెక్సావేర్ టెక్నాలజీస్ రూ.8,750 కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకి వచ్చింది. ఈ ఐపిఒను పూర్తి ఆఫర్ ఫర్ సేల్‌లో నిర్వహించింది. ధరల శ్రేణిని రూ.674-708గా నిర్ణయించింది. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తంగా 2.66 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 9.09 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 0.20శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 0.11 రెట్లు మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒ ఇదే కావడం విశేషం. రెండు దశాబ్దాల క్రితం టిసిఎస్ రూ.4,700 కోట్లు పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించింది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.